RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :167మంగళవారం , అక్టోబర్ 07, 2025, పేజీలు -20 వెల :5/-




## సీజేఐ గవాయ్‌పై దాడికి యత్నం

**–చీకటి రోజుగా అభివర్ణించిన రేవంత్..**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సీజేఐ గవాయ్‌పై జరిగిన దాడి యత్నాన్ని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఖండించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా రేవంత్ ట్వీట్ చేశారు. దేశ న్యాయవ్యవస్థలోని అత్యున్నత అధికారిపై దాడి చేసి బెదిరించడానికి జరిగిన దుర్మార్గపు ప్రయత్నాన్ని తాను మాటల్లో ఖండించలేనని చెప్పారు. - మిగతా2లో

## ఎలి లిల్లీ సంస్థకు సీఎం అభినందనలు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** సీఎం రేవంత్ రెడ్డితో ఎలి లిల్లీ సంస్థ ప్రతినిధులు సోమవారం ఐసీసీసీలో భేటీ అయ్యారు. హైదరాబాద్‌లో 9 వేల కోట్లతో మ్యానుఫ్యాక్చరింగ్ ప్లాంట్, క్వాలిటీ సెంటర్ ఏర్పాటు చేయడానికి ఎలి లిల్లీ ముందుకు వచ్చింది. ఈ క్రమంలో ఎలి లిల్లీ సంస్థను ముఖ్యమంత్రి అభినందించారు. తెలంగాణపైన నమ్మకం వచ్చినందుకు -2లో

# బీసీ రిజర్వేషన్లు.. సుప్రీం సంచలన తీర్పు




**-తెలంగాణ ప్రభుత్వానికి బిగ్ రిలీఫ్ -బీసీ రిజర్వేషన్ల పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** బీసీల రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు లో తెలంగాణ ప్రభుత్వానికి బిగ్ రిలీఫ్ లభించింది. బీసీ రిజర్వేషన్ల పిటిషన్‌ను కొట్టివేసింది సుప్రీంకోర్టు. బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌ని విచారించడానికి నిరాకరించింది సుప్రీంకోర్టు. తెలంగాణ హైకోర్టు లో ఇదే అంశంపై రెండు పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాదులు తెలిపారు. ఆర్టికల్ 32 కింద పిటిషన్ ఎందుకు ఫైల్ చేశారని పిటిషనర్ న్యాయవాదిని జస్టిస్ విక్రంనాథ్ నేతృత్వంలోని ధర్మాసనం ప్రశ్నించింది. - మిగతా2లో




## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక షెడ్యూల్ విడుదల..

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు త్వరలో తెరపడనుంది. ఈ మేరకు జూబ్లీహిల్స్ ఎన్నికల షెడ్యూల్‌ను ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. నవంబర్ 11న పోలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపింది. అనంతరం నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేయనున్నట్లు పేర్కొంది. ఈనెల 13న జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నోటిఫికేషన్ విడుదల కానుంది. నామినేషన్ల స్వీకరణకు ఈనెల 21 వరకు గడువు విధించింది. అలాగే స్వీకరించిన నామినేషన్లను 22వ తేదీన పరిశీలన చేయనున్నారు. నామినేషన్లు ఉపసంహరణకు ఈనెల 24 వరకూ అవకాశం కల్పించింది ఎన్నికల కమిషన్. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది.

## రెండు ఇళ్లలో భారీ చోరీ

**పోలీసుల పనితీరుపై ఆరోపణలు**



**తెలంగాణపత్రికప్రతినిధి:** నగరంలోని చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగలు రెచ్చిపోయారు. గత రాత్రి రెండు ఇళ్లల్లోకి చొరబడ్డ దుండగులు భారీ దొంగతనానికి పాల్పడ్డారు. ఈ క్రమంలో చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వరుస దొంగతనాలు కలకలం సృష్టిస్తున్నాయి. ఇటీవల ఖజానా జ్యువెలర్స్‌తో పాటు పలు దేవాలయాల్లో చోరీ - మిగతా2లో



## భూముల కేటాయింపులపై లెక్కలు తేల్చాలి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ భూసేకరణపై అధికారులతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ మేరకు రెవెన్యూ భూముల కేటాయింపులపై లెక్కలు తేల్చాలని అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ భూసేకరణ వేగవంతం చేయాలని సూచించారు. గత 30-40 సంవత్సరాలుగా రెవెన్యూ శాఖ తరపున వివిధ ప్రభుత్వ శాఖలకు కేటాయించిన - మిగతా2లో

## కాంగ్రెస్-బీఆర్ఎస్ మధ్య కార్డుల వార్




**తెలంగాణపత్రికప్రతినిధి:** కాంగ్రెస్- బీఆర్ఎస్ మధ్య కార్డుల వార్ నడుస్తోంది. బీఆర్ఎస్ పార్టీ బాకీ కార్డు కౌంటర్‌గా కాంగ్రెస్ 'ధోఖా కార్డు' విడుదల చేసింది. హనుమకొండ కాంగ్రెస్ కార్యాలయంలో బీఆర్ఎస్ కా ధోఖా కార్డును కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎంపీ, నేతలు సోమవారం విడుదల చేశారు. బీఆర్ఎస్ గతంలో హామీలు ఇచ్చి అమలు చేయని పనులతో ధోఖా కార్డును కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎంపీ కడియం కావ్య, నేతలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ... కేటీఆర్‌కు సవాల్ విసిరారు. బీఆర్ఎస్ అవినీతిపై ఎక్కడైనా చర్చకు సిద్ధమని.. కేటీఆర్ సిద్ధమా అని ఛాలెంజ్ చేశారు.'మీ ఇంటి బిడ్డ కవిత వేసిన ప్రశ్నలకు ఇప్పటికీ సమాధానం లేదు -2లో

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో 100 శాతం బీసీకే సీటు..




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో 100 శాతం బీసీకే సీటు వస్తుందనే నమ్మకం తనకు ఉందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశాభావం వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయి లో కాంగ్రెస్ నాయకులు ఇప్పటికే పర్యటన చేస్తున్నట్లు పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ అభ్యర్థిని త్వరలో ప్రకటిస్తామని స్పష్టం చేశారు. తెలంగాణలో కంటోన్మెంట్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గణేష్ గెలిచారని గుర్తు చేశారు. జూబ్లీహిల్స్ ప్రజలు విజ్ఞతతో ఓటు వేస్తారన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తప్పకుండా గెలుస్తుందని పొన్నం ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ అభివృద్ధికి పదేళ్లుగా దూరమై - మిగతా2లో

## బీజేపీ ఎంపీలకు హరీష్ సవాల్



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ బీజేపీ ఎంపీలకు మాజీ మంత్రి హరీష్ రావు సవాల్ విసిరారు. బీజేపీ అంటే తెలంగాణను మోసం చేసిన పార్టీ అని విమర్శించారు. బీజేపీది సబ్ కా సాత్ సబ్ కా వికాస్ కాదు పూరా బక్వాస్ అంటూ వ్యాఖ్యలు చేశారు. వడ్లకో నీతి.. గోధుమలకో నీతా అని తెలంగాణ బీజేపీ ఎంపీలకు అడిగే దమ్ముందా అని ప్రశ్నించారు. ప్రాంతీయ పార్టీ బలంగా ఉంటే కేంద్రం మెడలు వంచి పనులు చేసుకోవచ్చని.. ఏపీలో టీడీపీ ఇప్పుడు అదే చేస్తుందన్నారు. సీఎం రేవంత్ కేరళ, కర్ణాటక, ఢిల్లీ తిరగడానికి సరిపోతుందని మాజీ మంత్రి ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ఆర్ఆర్ టాక్స్ నడుస్తోందని వ్యాఖ్యలు చేశారు. పోలీసులు బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడితే పింక్ బుక్‌లో - మిగతా2లో




## ఈసారి ఎన్నికలు ఈ ముగ్గురికి యాసిడ్ టెస్ట్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** బిహార్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను ఎన్నికల కమిషన్ సోమవారంనాడు ప్రకటించడంతో ఒక్కసారిగా అన్ని ప్రధాన పార్టీల్లోనూ వేడి రాజుకుంది. ఈ ఎన్నికలు ముగ్గురు ముఖ్య నేతలకు అగ్నిపరీక్షగా నిలువనున్నాయి. వీరు సాధించే విజయం కానీ, అపజయం కానీ ప్రధానంగా ఆ పార్టీ భవిష్యత్తుపై పడే అవకాశాలు ఉండొచ్చు. బీహార్ రాజకీయ చరిత్రలో కొత్త అధ్యాయం ప్రారంభంకానూ వచ్చు.ఆ ప్రముఖుల విశేషాల్లోకి వెళ్తే- మిగతా2లో

## కాంగ్రెస్ నేతలపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు

**ఎంపీ రఘునందన్ రావు**



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఎన్నికల కమిషన్‌కు ఎంపీ రఘునందన్ రావు ఫిర్యాదు చేశారు. ఓటర్ కార్డులను కాంగ్రెస్ నేతలు పంపిణీ చేయడంపై ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రఘునందన్ మీడియా తో మాట్లాడారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ నేతలు ఓటర్ ఐడీ కార్డులు పంచిపెట్టే దుకాణం పెట్టుకున్నారని ఆరోపించారు. ఎన్నికల కమిషన్ చేతుల్లోకి రావాల్సిన ఓటర్ కార్డులు.. కాంగ్రెస్ నేతల చేతుల్లోకి ఎలా వెళ్లాయని ఆయన సూటిగా ప్రశ్నించారు. బహిరంగంగా ఓటర్ కార్డులను పంచుతుంటే ఎన్నికల కమిషన్, కమిషనర్లు ఎందుకు మాట్లాడటం లేదని ఎంపీ నిలదీశారు. -2లో

## నెలరోజులకే ఫ్రాన్స్ ప్రధాని రాజీనామా



**తెలంగాణపత్రికప్రతినిధి:** ఫ్రాన్స్ నూతన ప్రధాని సెబాస్టియన్ లెకోర్న్ సోమవారం తన పదవికి రాజీనామా చేశారు. కేబినెట్‌ను ప్రకటించిన ఒక రోజు తర్వాత ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రధానిగా బాధ్యతలు చేపట్టి నెలరోజులు కూడా కాకముందే ఆయన రాజీనామా చేయడం గమనార్హం. - మిగతా2లో



## వరదలతో అతలాకుతలం..

**తెలంగాణపత్రికప్రతినిధి:** భారీ వర్షాలు, వరదలతో నేపాల్ అతలాకుతలమైంది. వరదలు, కొండచరియలు విరిగిపడిన ఘటనల్లో ఇప్పటివరకు 51 మంది ప్రాణాలు కోల్పోయారు. పలువురు గల్లంతయ్యారు. సహాయక సిబ్బంది ఇప్పటివరకు 114 మందిని సురక్షితంగా రక్షించారు. - మిగతా2లో

## ఎవరెస్టుపై చిక్కుకున్న 1000 మంది పర్వతారోహకులు



**తెలంగాణపత్రికప్రతినిధి:** ఎవరెస్టుపై మంచు తుపాను సంభవించడంతో 1000 మంది పర్వతారోహకులు చిక్కుకుపోయారు. పర్వతం తూర్పువైపు క్యాంప్‌సైట్ల వద్ద చిక్కుకున్న వారిని కాపాడేందుకు అధికారులు - మిగతా2లో



## 251 ఉక్రెయిన్ డ్రోన్‌లను ధ్వంసం చేశాం: రష్యా

-వివరాలు2లో

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్
GENERAL NEWS

## సీజేఐ గవాయ్‌పై దాడికి యత్నం..

-మొదటిపేజీ తరువాయి: ఇది మన దేశ చరిత్రలో చీకటి రోజు అని ముఖ్యమంత్రి అభివర్ణించారు. ఇటువంటి పిరికి దాడులకు తాను భయపడబోనని ధైర్యంగా ప్రకటించిన ధైర్యవంతుడైన ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్.గవాయ్ కి దేశ పౌరులతో కలిసి తాను సంఘీభావం ప్రకటిస్తున్నట్లు రాసుకొచ్చారు..సుప్రీంకోర్టులో ఓ కేసు విచారణ సమయంలో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్‌పై దాడి చేసేందుకు ఓ లాయర్ యత్నించాడు. కేసు విచారణలో భాగంగా వాదనలు జరుగుతుండగా ఓ న్యాయవాది సీజేఐపైకి బూటు విసిరేందుకు యత్నించాడు. గమనించిన భద్రతా సిబ్బంది వెంటనే అతడిని అడ్డుకున్నారు. దీనిపై స్పందించిన జస్టిస్ గవాయ్.. ఇలాంటి ఘటనలు తనను ప్రభావితం చేయలేవని, తాను చలించడం లేదని, ఎవరూ ఆందోళనకు గురికావొద్దని వ్యాఖ్యానించారు. అనంతరం కోర్టులో ఉన్న లాయర్లను తమ వాదనలు కొనసాగించమని జస్టిస్ గవాయ్ కోరారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో 100 శాతం బీసీకే సీటు..

-మొదటిపేజీ తరువాయి: బీఆర్ఎస్ పార్టీ నాయకులు సానుభూతి పేరిట మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కుటుంబాన్ని రోడ్డు మీద పడేసి రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు.కాగా, తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతానికి మించి రిజర్వేషన్లు అమలు చేయబోతున్నారని సుప్రీంకోర్టులో వంగ గోపాల్ రెడ్డి పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. దీనిపై సుప్రీంకోర్టులో ఇవాళ (సోమవారం) విచారణ జరిగింది. తెలంగాణ ప్రభుత్వం తరపున న్యాయవాదులు సింఘ్వీ, దవే వాదనలు వినిపించారు. విచారణ అనంతరం గోపాల్ దాఖలు చేసిన పిటిషన్‌ను ధర్మాసనం కొట్టివేసింది. వాదనలు జరగనున్న నేపథ్యంలో తెలంగాణ మంత్రులు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, వాకాటి (శ్రీహరి ఆదివారం) రాత్రే ఢిల్లీ చేరుకున్నారు.

## కాంగ్రెస్-బీఆర్ఎస్ మధ్య కార్డుల వార్

-మొదటిపేజీ తరువాయి: మాకు ఓటేసి గెలిపించిన ప్రజలకు మేము జీవితకాలం బాకీ ఉన్నాం. బీఆర్ఎస్ హయాంలో అంతా అవినీతే జరిగింది. అభివృద్ధి ముసుగులో అవినీతికి పాల్పడ్డారు. బీఆర్ఎస్ నేతలను చూసి స్టువార్టుపురం దొంగలు సిగ్గుపడుతున్నారు. బీఆర్ఎస్ పాపాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకే ధోఖా బాజ్ కార్డు విడుదల చేస్తున్నాం. కాంగ్రెస్ క్యాడర్ అంతా ఈ కార్డును డౌన్ లోడ్ చేసుకుని ప్రజల్లోకి తీసుకెళ్లాలి. గ్రూప్-1 అభ్యర్థులు 3 కోట్ల రూపాయలు ఇచ్చారని తప్పుడు ప్రచారం చేసిన దద్దమ్మలు బీఆర్ఎస్ నేతలు. మేం చెప్పిన మాటల్లో వాస్తవం లేకుంటే మాకు శిక్ష వేయండి' అంటూ నాయిని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు.

## కాంగ్రెస్ నేతలపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు..

-మొదటిపేజీ తరువాయి: జూబ్లీహిల్స్‌లో ఓటర్ కార్డులను పంచుతున్న నవీన్ యాదవ్ ఎమ్మెల్యేగా పోటీకి ఎలా అర్హుడు అవుతాడని రఘునందన్ మండిపడ్డారు. 'నవీన్ యాదవ్‌కు ఓటర్ ఐడీ కార్డులు ఎవరిచ్చారు, కమిషనర్ ఇచ్చారా..? ఎన్నికల కమిషన్ ఇచ్చిందా..?' అని కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ విషయంపై తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. చేస్తామంటే గగ్గోలు పెడుతున్న మేధావులు ఇలాంటి వాటి మీదా స్పందించాలని తెలిపారు. చేస్తామంటే ఓట్ల చోరీ అంటున్నారని, ఇది ఐడీ కార్డుల చోరీనా..? అని ఎద్దేవా చేశారు. ఈ నేపథ్యంలో ఓటర్ ఐడీ కార్డులపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడం జరిగిందని స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్‌లో ఓటర్ ఐడీ కార్డుల పంపిణీపై వెంటనే ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని రఘునందన్ రావు డిమాండ్ చేశారు.

## నెలరోజులకే ఫ్రాన్స్ ప్రధాని రాజీనామా

-మొదటిపేజీ తరువాయి: అధ్యక్షుడు ఇమాన్యుయేల్ మాక్రాన్ ఆయన రాజీనామాను ఆమోదించారని ఫ్రాన్స్ అధ్యక్ష కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. సెబాస్టియన్ లెకోర్న్ కేబినెట్ ఎంపికపై రాజకీయ వర్గాల్లో తీవ్ర విమర్శలు వ్యక్త మయ్యాయి. ముఖ్యంగా మాజీ ఆర్థిక మంత్రి బ్రూనో లెమైర్‌ను రక్షణ మంత్రిగా తిరిగి తీసుకోవాలనే ఆయన నిర్ణయంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇతర కీలక పదవుల్లో పెద్దగా మార్పులు ప్రకటించలేదు. బ్రూనో రిటైల్ అంతర్గత మంత్రిగా, పోలీసింగ్ మరియు అంతర్గత భద్రత బాధ్యతలను చేపట్టారు. జీన్ నోయెల్ బారోట్ విదేశాంగ మంత్రిగా కొనసాగుతుండగా, జెరాల్డ్ డార్మానిన్ న్యాయమంత్రిత్వ శాఖను నిర్వహిస్తున్నారు.

## ఎవరెస్టుపై చిక్కుకున్న 1000 మంది పర్వతారోహకులు

-మొదటిపేజీ తరువాయి: ఎవరెస్టుపై మంచు తుపాను సంభవించడంతో 1000 మంది పర్వతారోహకులు చిక్కుకుపోయారు. పర్వతం తూర్పువైపు క్యాంప్‌సైట్ల వద్ద చిక్కుకున్న వారిని కాపాడేందుకు అధికారులు సహాయక చర్యలు ప్రారంభించారు. ఇప్పటివరకు 350 మందిని కాపాడినట్లు సమాచారం. చైనాలో సెలవు దినాలు కావడంతో ఎక్కువ మంది పర్వతారోహకులు వచ్చినట్లు తెలుస్తోంది. ఇక్కడి వాతావరణం కఠినంగా, చాలా చల్లగా ఉంటుందని.. హైపోథెర్మియా బారిన పడే అవకాశముందని ఓ ట్రెక్కింగ్ టీమ్ సభ్యుడు తెలిపారు. తుపాను అకస్మాత్తుగా సంభవించిందని మరొకరు పేర్కొన్నారు.

## 251 ఉక్రెయిన్ డ్రోన్‌లను ధ్వంసం చేశాం

-మొదటిపేజీ తరువాయి: సుమారు 251 ఉక్రెయిన్ డ్రోన్‌లను కూల్చివేసినట్లు రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ సోమవారం తెలిపింది. ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్యలు చేపట్టిన తర్వాత కీవ్ చేపట్టిన అతిపెద్ద ప్రతీకార దాడుల్లో ఇది ఒకటి. ఆదివారం రాత్రి సమయంలో వైమానిక రక్షణ హెచ్చరిక వ్యవస్థలు 251 ఉక్రెయిన్ ఫిక్స్‌డ్-వింగ్ మానవరహిత డ్రోన్‌లను అడ్డగించి, ధ్వంసం చేశాయని రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. క్రిమియాపై 40 డ్రోన్‌లను, అలాగే నల్ల సముద్రంపై 62 డ్రోన్‌లను రష్యన్ దళాలు కూల్చివేశాయని పేర్కొంది. కుర్స్క్ మరియు బెల్గోరోడ్ ప్రాంతాలపై, అలాగే ఇతర ప్రాంతాలపై డజన్ల కొద్దీ డ్రోన్‌లను కూల్చివేసినట్లు వెల్లడించింది.

## ఆయుధ విరమణపై మల్లోజుల కీలక ప్రకటన

తెలంగాణపత్రికప్రతినిధి: సాయుధ పోరాట విరమణపై మావోయిస్టు పొలిట్ బ్యూరో సభ్యుడు మల్లోజుల స్పష్టమైన ప్రకటన చేశారు. ఈ మేరకు పార్టీ క్యాడర్‌కు లేఖ రాశారు. ఇందులో పార్టీ అధికార ప్రతినిధి జగన్‌కు కౌంటర్ ఇచ్చారు మల్లోజుల. పార్టీలో అంతర్గతంగా చర్చించిన తర్వాతే ఆయుధాలు వీడాలని పేర్కొన్నారు. పార్టీ ప్రధాన కార్యదర్శి బతికున్నప్పుడే తీసుకున్న నిర్ణయం అంటూ లేఖలో వెల్లడించారు. పార్టీ చేసిన కొన్ని తప్పుల వల్ల తీవ్ర నష్టాన్ని చవిచూడాల్సి వచ్చిందన్నారు. ఉద్యమం ఓటమి పాలు కాకుండా కాపాడలేకపోయామంటూ క్షమాపణలు చెప్పారు.పార్టీ క్యాడర్‌ను కాపాడుకొని అనవసర త్యాగాలకు ఫుల్ స్టాప్ పెట్టాలని మల్లోజుల పిలుపునిచ్చారు. మావోయిస్టు పార్టీ ఇప్పటి వరకు కొనసాగించిన పంథా పూర్తిగా తప్పిదమే అని అంగీకరించారు. తప్పుల నుంచి గుణ పాఠాలు నేర్చుకోవడం అంటే టీకా లాంటిదని సూచించారు. వర్తమాన ఫాసిస్టు పరిస్థితులలో మావోల లక్ష్యాన్ని నెరవేర్చలేమన్నారు. సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుంటారని క్యాడర్‌కు పొలిట్ బ్యూరో సభ్యుడు మల్లోజుల పిలుపునిచ్చారు.

# బీసీ రిజర్వేషన్లు.. సుప్రీం సంచలన తీర్పు

-మొదటిపేజీ తరువాయి: రాష్ట్ర ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాదులు సిద్దార్థదవే, అభిషేక్ సింఘ్వీ, ఎడీఎన్ రావు హాజరయ్యారు. ఈ పిటిషన్‌ని డిస్మిస్ చేసింది సుప్రీంకోర్టు. హైకోర్టులో పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నందున... విచారణకు స్వీకరించలేమని ధర్మాసనం స్పష్టం చేసింది. ఆర్టికల్ 32 కింద దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఎలా జోక్యం చేసుకుంటుందని ప్రశ్నించింది ధర్మాసనం. హైకోర్టు స్టే ఇవ్వలేదని... అందుకే సుప్రీంకోర్టుకు వచ్చామని పిటిషనర్ తరపు న్యాయవాది తెలిపారు. స్టే ఇవ్వకపోతే... సుప్రీంకోర్టుకు వచ్చేస్తారా అని ప్రశ్నించి... పిటిషన్‌ని డిస్మిస్ చేసింది జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం.అయితే, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు, జీవో నెంబర్- 9ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో వంగ గోపాల్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై న్యాయస్థానంలో సోమవారం విచారణ జరిగింది. ఈ విచారణకు స్వయంగా తెలంగాణ మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి హాజరయ్యారు.

# ఎలి లిల్లీ సంస్థకు సీఎం అభినందనలు

-మొదటిపేజీ తరువాయి: హైదరాబాద్ గ్లోబల్ సిటీ అని.. పరిశ్రమలు పెట్టే వారికి తెలంగాణ ప్రభుత్వం అన్ని రకాలుగా మద్దతు ఇస్తోందని అన్నారు. 1965లో ఇందిరా గాంధీ హైదరాబాద్‌కు ఐడీపీఎల్ తీసుకురావడంతో ఫార్మా హబ్‌గా మారిందన్నారు. హైదరాబాద్‌లో అనేక దిగ్గజ ఫార్మా కంపెనీలు ఉన్నాయన్నారు. 40 శాతం బల్క్ డ్రగ్స్ హైదరాబాద్‌లో ఉత్పత్తి అవుతున్నాయని.. కోవిడ్ వ్యాక్సిన్‌లు హైదరాబాద్‌లోనే ఉత్పత్తి అయ్యాయని తెలిపారు. ఫార్మా పాలసీని తమ ప్రభుత్వం మరింత ముందుకు తీసుకెళ్తుందని పేర్కొన్నారు. జినోమ్ వ్యాలీలో ఏటీసీ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. జినోమ్ వ్యాలీకి కావాల్సిన టెక్నికల్ సపోర్ట్ అందిస్తామన్నారు. ఆనంద్ మహీంద్రా నేతృత్వంలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఫార్మ్‌కు సంబంధించిన అనేక మంది ప్రముఖులు స్కిల్ యూనివర్సిటీ బోర్డు మెంబర్స్‌గా ఉన్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు, ఎలి లిల్లీ సంస్థ ప్రెసిడెంట్ ప్యాట్రిక్ జాన్సన్, లిల్లీ ఇండియా ప్రెసిడెంట్ విన్సెలో టుకర్, ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి సంజయ్ కుమార్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి హాజరయ్యారు.

# భూముల కేటాయింపులపై లెక్కలు తేల్చాలి..

-మొదటిపేజీ తరువాయి:భూముల వివరాలు, వినియోగం, ప్రస్తుత పరిస్థితిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని కోరారు. రాష్ట్ర విభజన తర్వాత పలు ప్రాజెక్టుల్లో మార్పులు, రద్దులు జరిగిన నేపథ్యంలో వాటి లెక్కలు చూపాలని ఆయన పేర్కొన్నారు. అటవీ శాఖకు రెవెన్యూ శాఖ ఇచ్చిన భూమి, అలాగే అటవీ శాఖ రెవెన్యూ శాఖకు ఇచ్చిన భూములపై వివరాలను రెండు శాఖలు కలిసి నివేదిక ఇవ్వాలని మంత్రి పొంగులేటి ఆదేశించారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ కోసం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 1138 ఎకరాల అటవీ భూమి కేటాయింపును వేగవంతం చేయాలని తెలిపారు. కేశవపురం త్రాగునీటి పథకం కోసం గతంలో కేటాయించిన 1030 ఎకరాల భూమి ప్రాజెక్ట్ రద్దు చేశారని గుర్తు చేశారు. ఆ భూమిని సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కు బదిలీ చేసే సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ కార్యదర్శి, అటవీ పర్యావరణ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, పీసీసీఎఫ్, మెట్రో వాటర్ వర్క్స్ ఎండీ తదితరులు పాల్గొన్నారు.

# రెండు ఇళ్లలో భారీ చోరీ.. పోలీసుల పనితీరుపై ఆరోపణలు

-మొదటిపేజీ తరువాయి: నగరంలోని చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగలు రెచ్చిపోయారు. గత రాత్రి రెండు ఇళ్లల్లోకి చొరబడ్డ దుండగులు భారీ దొంగతనానికి పాల్పడ్డారు. ఈ క్రమంలో చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వరుస దొంగతనాలు కలకలం సృష్టిస్తున్నాయి. ఇటీవల ఖజానా జ్యువెలర్స్‌తో పాటు పలు దేవాలయాల్లో చోరీ ఘటనలు మరువక ముందే.. తాజాగా రెండు తాళం వేసిన ఇళ్లల్లో చోరీ చేశారు దుండగులు. ఓల్డ్ ఎంఐజీలోని సీతారామ్మూర్తి అనే రిటైర్డ్ బీహెచ్ఎల్ ఉద్యోగి ఇంట్లోకి చొరబడ్డ దుండగులు.. 18 తులాల బంగారం, 60 తులాల వెండి, కొంత నగదును అపహరించారు.యజమాని రామ్మూర్తి కుటుంబం గత నెల 29 సత్యసాయి బాబా ట్రస్ట్ దర్శనానికి వెళ్లింది. తిరిగి ఆదివారం ఇంటికి తిరిగి వచ్చి చూసే సరికి దొంగతనం జరిగినట్లు గుర్తించారు. దీంతో బాధితులు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. అలాగే.. మియాపూర్ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న విజయ్ కుమార్‌కు చెందిన రైల్వే విహార్‌లోని ఇంటిలోనూ గత శనివారం రాత్రి దొంగతనం జరిగింది. ఇంట్లోని 5 తులాల బంగారం, 40 వేల రూపాయల నగదు ఎత్తుకెళ్లినట్లు హెడ్ కానిస్టేబుల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. గత కొంత కాలంగా చందానగర్ పోలీసుల నిర్లక్ష్యం కారణంగా దొంగతనాలు జరుగుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. దొంగతనాల నివారణకు చందానగర్ పోలీసులు ఏ మాత్రం చర్యలు తీసుకోని పరిస్థితి. ఇప్పటికే చందానగర్ పోలీసుల పనితీరుపై అనేక ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో తాజాగా మరోసారి భారీ స్థాయిలో దొంగతనాలు జరగడం పోలీసులకు పెను సవాల్‌గా మారింది.

## బీజేపీ ఎంపీలకు హరీష్ సవాల్

-మొదటిపేజీతరువాయి: బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక ఆ పోలీసుల పని పడతామని హెచ్చరించారు. కేసీఆర్ వచ్చాకే మార్కెట్ కమిటీల్లో బీసీలకు అవకాశం ఇచ్చామని గుర్తుచేశారు. రేవంత్ చీఫ్ మినిస్టర్ కాదు కటింగ్ మాస్టర్ అంటూ వ్యాఖ్యలు చేశారు. జేబులో కత్తెర పెట్టుకొని కేసీఆర్ చేసిన పనులకు రిబ్బన్ కట్ చేస్తున్నారంటూ ఫైర్ అయ్యారు. రిబ్బన్ కత్తిరించడం లేదంటే కేసీఆర్ ఇచ్చిన పథకాలు కట్ చేయడం ఇదే రేవంత్ పని అని అన్నారు. కాళేశ్వరం కూలిందని చెబుతున్న సీఎం రేవంత్ మల్లన్నసాగర్ నుంచి హైదరాబాద్‌కు నీళ్లు ఎలా తీసుకువెళ్తున్నారని నిలదీశారు. కేసీఆర్ చెమట ఓడ్చి కట్టిన ప్రాజెక్టు కాళేశ్వరం అని చెప్పుకొచ్చారు. మల్లన్నసాగర్ ప్రాజెక్టు సీఎం రేవంత్ నాన్న కట్టారని నీళ్లు తీసుకువెళుతున్నారా అంటూ మండిపడ్డారు. తలకిందులుగా తపస్సు చేసినా ఇక సీఎం రేవంత్ మాటలను ప్రజలు నమ్మరన్నారు. సంగారెడ్డి జిల్లాలో లక్షా 20 ఎకరాల సాగు కోసం సంగమేశ్వర బసవేశ్వర ప్రాజెక్టు తెచ్చారు కేసీఆర్ అని తెలిపారు. త్వరలో సంగమేశ్వర బసవేశ్వర ప్రాజెక్టు కోసం పెద్ద ఎత్తున పోరాటం చేస్తామన్నారు. కాంగ్రెస్ పోవాలి కేసీఆర్ రావాలని జనాలు కోరుకుంటున్నారని మాజీ మంత్రి వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ ప్రామిసరి నోట్, బాండ్ పేపర్‌లకు విలువ లేకుండా చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చారని.. రేవంత్ రెడ్డి వచ్చాక కొత్త పింఛన్లు ఇవ్వలేదు కానీ 2 లక్షల పింఛన్లు తీసేశారని ఆరోపించారు. రెండు నెలల పింఛన్ ఎగ్గొట్టారన్నారు. కాంగ్రెస్ బాకీ కార్డులను ప్రతీ గ్రామంలో పంచాలని నేతలు పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు ఓటు అడగటానికి వస్తే హామీలపై నిలదీయాలన్నారు. కల్యాణ లక్ష్మి పథకంలో 8 లక్షల తులాల బంగారం కాంగ్రెస్ పార్టీ బాకీ పడిందని తెలిపారు. నిరుద్యోగ యువతకు 2 లక్షల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి 20 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదన్నారు. రేవంత్ ఎన్నికల ముందు రజినీకాంత్.. తర్వాత గజిని కాంత్‌లా అయ్యారంటూ సెటైర్ విసిరారు. ఫ్యూచర్ సిటీలో రోడ్లు, మూసీ సుందరీకరణ కోసం నిధులు ఉంటాయని.. ప్రజలకు ఇచ్చే పథకాల కోసం మాత్రం నిధులు ఉండవని ఆయన అన్నారు.కేసీఆర్ 33 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేస్తే రేవంత్ 19 వేల కోట్ల రూపాయలే రుణమాఫీ చేశారన్నారు. రైతులకు యూరియా సరఫరా చేయలేని దద్దమ్మ, చేతగాని ప్రభుత్వం ఈ కాంగ్రెస్ ప్రభుత్వమని మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని జిల్లాల్లో బీఆర్ఎస్ గెలవడం పక్కా అంటూ మాజీ మంత్రి హరీష్ రావు ధీమా వ్యక్తం చేశారు.

# ఈసారి ఎన్నికలు ఈ ముగ్గురికి యాసిడ్ టెస్ట్

-మొదటిపేజీతరువాయి: జనతాదళ్ (యునైటెడ్) చీఫ్ అయిన 74 ఏళ్ల నితీష్ కుమార్ గత రెండు దశాబ్దాలుగా ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు. రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేసి 'సుశాసన్ బాబు'గా ఆయన పేరు తెచ్చుకున్నారు. అయితే ఇటీవల కాలంలో పాలనాపరమైన చర్యల కంటే తరచు పొత్తులు మారుస్తుండటమే పనిగా పెట్టుకున్నారనే ప్రచారాన్ని ఆయన ఎదుర్కోవలసి వచ్చింది. ఆయన ఆరోగ్య పరిస్థితిని ఉటంకిస్తూ... మళ్లీ జేడీయూ-బీజేపీ కూటమి గెలిస్తే అత్యున్నత పదవిని (ముఖ్యమంత్రి) ఆయన నిర్వహించగలరా అనే ప్రశ్నలతో సోషల్ మీడియాలో వీడియోలు వైరల్ అయ్యాయి. అయితే బీజేపీ మాత్రం ఇంతవరకూ నితీష్‌కు ప్రత్యామ్నాయం ఎవరనేది బయటపెట్టకుండానే నితీష్ సారథ్యంలోనే ఎన్నికలు వెళ్తామని చెబుతూ వస్తోంది. ఈ నేపథ్యంలో నితీష్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారా? రికార్డు స్థాయిలో 10వ సారి ప్రమాణస్వీకారం చేస్తారా? రాబోయే ఫలితాలతో బిహార్‌లో నితీష్ కుమార్ శకానికి తెరపడుతుందా? అనే ప్రశ్నలు ఆసక్తి కలిగించనున్నాయి.తేజస్వి యాదవ్: ఆర్జేడీ వ్యవస్థాపకుడు లాలూ ప్రసాద్ తనయుడైన 35 ఏళ్ల తేజస్వి యాదవ్ ఈ ఎన్నికల్లో గటి సవాలును ఎదుర్కోనున్నారు. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో ఆర్జేడీ 144 స్థానాల్లో పోటీ చేసి 75 స్థానాలు గెలుచుకుంది. అయితే ఆ పార్టీ భాగస్వామి అయిన కాంగ్రెస్ సరైన ఫలితాలు రాబట్టలేకపోవడంతో ప్రభుత్వ ఏర్పాటు దూరంగానే ఆర్జేడీ నిలిచిపోయింది. గత ఎన్నికల నుంచి ఈసారి ఎన్నికల వరకూ చూస్తే లాలూ ఆరోగ్య పరిస్థితి రీత్యా ఆర్జేడీని ఒంటిచేత్తో తేజస్వి ముందుకు తీసుకువెళ్తున్నారు. గత ఏడాది లోక్‌సభ ఎన్నికల్లో ఆర్జేడీ అంతగా ఆకట్టుకోకపోయినా రాష్ట్ర ఎన్నికల్లో గట్టి ఫలితాలు రాబట్టేందుకు పట్టుదలగా ఉన్నారు. రాహుల్ 'ఓటర్ అధికార్ యాత్ర'లో తేజస్వి పాల్గొనడంతో పాటు, సొంతంగా 'బిహార్ అధికార్ యాత్ర' చేపట్టి ఓటర్లకు చేరువయ్యేందుకు గట్టి కసరత్తు సాగిస్తున్నారు. అటు నితీష్ ప్రభుత్వం, అటు బీజేపీపై ఆయన తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతూ మార్పు కోసం యువతకు పట్టం కట్టాలని పిలుపునిస్తున్నారు.ప్రశాంత్ కిషోర్ ప్రముఖ ఎన్నికల వ్యూహకర్తగా పేరున్న ప్రశాంత్ కిషోర్ బిహార్‌లో సమూల మార్పులు తెస్తామంటూ 'జన్ సురాజ్' పార్టీతో తొలిసారి అసెంబ్లీ ఎన్నికల బరిలోకి దిగుతున్నారు. 2022లో రాష్ట్రవ్యాప్తంగా యాత్ర నిర్వహించి ప్రజలకు చేరువయ్యే ప్రయత్నం చేశారు. ప్రజల నుంచి తమ పార్టీకి కనిపిస్తున్న స్పందన ఎన్నికల ఫలితాలపై గట్టి ప్రభావం చూపనున్నట్టు ఆయన చెబుతున్నారు. అయితే ఆయన వాదనను ప్రధాన స్రవంతిలోని పార్టీల నేతలు కొట్టివేస్తున్నారు. పీకే కు ఫ్లాప్ షో తప్పదని చెబుతున్నారు. సోషల్ మీడియా దన్నుతో దూసుకువెళ్తున్న ప్రశాంత్ కిషోర్. తన అంచనాలకు తగ్గట్టు ఏ మేరకు ఫలితాలు సాధిస్తారనేది ఎన్నికల ఫలితాలు వెలువడేంత వరకూ వేచిచూడాల్సిందే.

# వరదలతో అతలాకుతలం..

-మొదటిపేజీతరువాయి: భారీ వర్షాలు, వరదలతో నేపాల్ అతలాకుతలమైంది. వరదలు, కొండచరియలు విరిగిపడిన ఘటనల్లో ఇప్పటివరకు 51 మంది ప్రాణాలు కోల్పోయారు. పలువురు గల్లంతయ్యారు. సహాయక సిబ్బంది ఇప్పటివరకు 114 మందిని సురక్షితంగా రక్షించారు. రుతుపవనాల ప్రభావంతో శుక్రవారం నుంచి దేశంలోని ఏడు ప్రావిన్స్‌లలో వర్షాలు ఎడతెరిపి లేకుండా కురుస్తున్నాయని అధికారులు తెలిపారు. ప్రకృతి ప్రకోపానికి కోషి ప్రావిన్స్‌లోని ఇలమ్ జిల్లా తీవ్రంగా ప్రభావితమైంది. రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో కొండచరియలు విరిగిపడి 37 మంది మృతి చెందారు. మరో ఏడుగురు గల్లంతయ్యారు. ఇలమ్‌లో కొండచరియలు విరిగి ఓ నివాసంపై పడటంతో ఆ ఇల్లు పూర్తిగా కుప్పకూలి, అందులో నిద్రిస్తున్న ఆరుగురు కుటుంబ సభ్యులు మరణించారని అధికారులు వెల్లడించారు. ఇక ఖోటంగ్, రౌటహట్ జిల్లాల్లో పిడుగుపాటుతో ఐదుగురు మృతి చెందారు. వరదలతో అనేక గ్రామాలు పూర్తిగా నీట మునిగిపోయాయి. రహదారులు తెగిపోయాయి. వందలాది మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు యత్నాలు కొనసాగుతున్నాయి. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని నేపాల్ ప్రభుత్వం సోమవారం నాడు జాతీయ సెలవు దినంగా ప్రకటించింది.

# సిరిసిల్లలో మంత్రి సీతక్క పర్యటన



సిరిసిల్ల ప్రతినిధి, అక్టోబర్ 06, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో సోమవారం మంత్రి సీతక్క రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే కేకే మహేందర్ రెడ్డి పర్యటించారు. ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా నేత కార్మికులు నేసిన చీరలను నేరుగా పరిశీలించారు. పవర్ లూమ్స్ నీ సందర్శించిన మంత్రి, అక్కడ పనిచేస్తున్న నేత కార్మికులతో మాట్లాడారు. చీరల తయారీ విధానం, వస్త్ర నాణ్యత, డిజైన్లు వంటి అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై, అవసరాలను తెలుసుకున్నారు.కార్మికుల కృషిని ప్రశంసించిన మంత్రి సీతక్క, నేత పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలుగా తోడ్పడుతుందన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకాన్ని మరింత బలోపేతం చేయడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# గంగాధరలో ట్రాఫిక్ తనిఖీలు

- పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తే కఠిన చర్యలు : ఎస్సై వంశీ కృష్ణ

గంగాధర అక్టోబర్ 06 (తెలంగాణ పత్రిక) :

గంగాధర పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం ఎస్సై వంశీ కృష్ణ ట్రాఫిక్ తనిఖీలు నిర్వహించారు. మండల పరిధిలో ప్రధాన రహదారులు, చౌరస్తాల వద్ద పాసెంజర్ వాహనాలు, ఆటో రిక్షాలు, ఇతర ప్రయాణ వాహనాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో అనేక వాహనాల్లో ప్రయాణికులను పరిమితికి మించి ఎక్కించినట్లు గుర్తించి, వాటిపై చలాన్లు విధించారని ఎస్సై తెలిపారు. ట్రాఫిక్ నియమాలు పాటించని వాహనదారులపై కూడా తగిన చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.

**డ్రైవర్లకు ఎస్సై వంశీ కృష్ణ సూచనలు**



ప్రయాణికుల రద్దీ నియంత్రణకు, పాసెంజర్ వాహనాల్లో పరిమితికి మించని ప్రయాణికులను మాత్రమే ఎక్కించాలి. వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీ, ఇన్సూరెన్స్, పియూసీ వంటి అవసరమైన పత్రాలను తప్పనిసరిగా చేసుకోవాలి. వాహనాలు సురక్షిత ఫిట్‌నెస్ కలిగి ఉండాలి. లోపాలు ఉన్న వాహనాలను రోడ్డుపై నడపరాదు. సీటు బెల్టులు, హెల్మెట్లు తప్పనిసరిగా వినియోగించాలి. ఆటోలు, క్యాబ్ వాహనాలు మీటర్ ప్రకారం ఛార్జీలు వసూలు చేయాలి. విద్యార్థులు, వృద్ధులు ప్రయాణించే వాహనాల్లో అధిక రద్దీ ఉండకూడదు.

**ప్రజల భద్రతే లక్ష్యం**

ఈ తనిఖీల ప్రధాన ఉద్దేశం ప్రజల భద్రతను కాపాడడం, రహదారి రద్దీని నియంత్రించడం, ట్రాఫిక్ నిబంధనలను కఠినంగా అమలు చేయడమేనని ఎస్సై వంశీ కృష్ణ స్పష్టం చేశారు. వాహనదారులందరూ నిబంధనలు గౌరవించాలని, నియమాలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## అశ్వారావుపేట నియోజకవర్గానికి గుర్తింపు తీసుకురావాలి

-స్టేట్ స్పోర్ట్స్ మీట్ కి ఎంపికైన యువకుడిని అభినందనందించిన ఎమ్మెల్యే



దమ్మపేట అక్టోబర్ 6 తెలంగాణ పత్రిక

అశ్వారావుపేట మండలం కావడిగుండ్ల గ్రామానికి చెందిన యస్. సోమరాజు గ్రామ మండల స్థాయి క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి స్టేట్ స్పోర్ట్స్ మీట్‌కు ఎంపికయ్యారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సోమరాజు ని గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో అభినందించి రాష్ట్ర స్థాయిలో రానించి అశ్వారావుపేట నియోజకవర్గానికి గుర్తింపు తీసుకురావాలని సూచించి హైదరాబాద్ వెళ్ళడానికి తగు ప్రోత్సాహం అందించారు.

# తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలను పరిరక్షించుకోవాలి : జనంపల్లి

కూకట్‌పల్లి అక్టోబర్ 6 (తెలంగాణ పత్రిక)

తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలను పరిరక్షించుకోవాలని వివేకానందనగర్ 122 డివిజన్ పరిధిలోని రామకృష్ణ స్ట్రీట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి అన్నారు. ఫ్రాన్స్ లోని లియోనా నగరంలో తెలుగు సంఘం కమిటీ కుర్రోళ్ళు ఆధ్వర్యంలో మధుసూదన్ రావు మిత్రబృందం ఏర్పాటు చేసిన దసరా, బతకమ్మ ఉత్సవాలకు అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పురంధర్ రెడ్డి



మాట్లాడుతూ, ఫ్రాన్స్ వంటి ఆధ్యాత్మియ దేశాల్లో తెలుగు పండగలను ఆనందోత్సాహాల మధ్య అందరూ కలిసి సంప్రదాయంగా జరుపుకోవడం శు భ పరిణామమన్నారు. వేడుకలను కనుల పండుగగా కలిసికట్టుగా జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ఎల్లప్పుడూ నిర్వహించాలని, విదేశాలలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి మన దేశం పేరు ప్రఖ్యాతులు చెందాలని ఆశిస్తూ అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. మధుసూదన్ రావు మిత్రబృందం వారు బతుకమ్మ పాటలు, ఆటలు, డాన్సులతో సందడి చేశారు. కమిటీ సభ్యులు, మహిళలు, పిల్లలు అందరూ ఆటపాటలతో కోలాహలం నెలకొంది. అనంతరం తెలుగు సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా భోజనాలు ఏర్పాటు చేశారు.

## నూతన బస్టాండ్ ప్రారంభం పై నిర్లక్ష్యం దేనికి

- వేల్పుల రాజు
- ఎమ్మెల్యే స్పందించి ప్రారంభించ క పోతే దీపావళి పండుగ సందర్భంగా వేల మంది విద్యార్థుల తో కలిసి ఏబీవీపీ ఆద్వర్యం లో ప్రారంభిస్తాం.
- ఎన్నికల కోడ్ నెపం తో అభివృద్ధినీ ఆపడం సరి కాదు.
- బస్టాండ్ కోసం లక్షలు తెస్తున్నాం అని నోటి మాటలతో నే పబ్బం గడుపుతున ప్రజా ప్రతినిధులు

చిట్యాల,తెలంగాణ ప్రతిక :



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆద్వర్యం లో సమావేశంలో పాల్గొన్న ఏబీవీపీ ప్రాంత హాస్టల్స్ కన్వీనర్ వేల్పుల రాజు కుమార్ మాట్లాడుతూ మండల కేంద్రం లో బస్టాండ్ నిర్మించి సుమారుగా 10 సంవత్సరాలు అవుతున్న ప్రారంభానికి నోచుకోవడం లేదు అని ,బస్టాండ్ అందుబాటులో ఉంటే మారుమూల విద్యార్థులకు,వ్యాపారస్తులకు, లాభం జరుగుతూ అని చిట్యాల అభివృద్ధి జరుగుతుంది అన్నారు.వెంటనే ఎన్నికల కోడ్ నీ కారణం చూపకుండా బస్టాండ్ నీ ప్రారంభించాలి అన్నారు ఈకార్యక్రమం లో నగర కార్యదర్శి ముష్కే అజయ్, శేషివర్ధన్,సాయిచరణ్,కార్తీక్ , తడుతరులు పాల్గొనారు.

# పీఓలు, ఏపీఓలకు శిక్షణా కార్యక్రమం

గంగాధర అక్టోబర్ 06 (తెలంగాణ పత్రిక) :

గంగాధర మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం పీఓలు, ఏపీఓలు కు టి.ఓ.టి. అమరేందర్ రెడ్డి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ, మండల స్థాయిలో పంచాయతీ అభివృద్ధి కార్యక్రమాల అమలులో పీఓలు, ఏపీఓలు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. గ్రామీణాభివృద్ధిలో సమన్వయం, పారదర్శకత అత్యంత కీలకమని చెప్పారు. ప్రభుత్వ మార్గదర్శకాలు, పథకాల అమలు విధానం, డేటా అప్‌డేట్ ప్రక్రియ, నిబంధనలపై ఈ



శిక్షణలో సవివరంగా అవగాహన కల్పించారని వెల్లడించారు. కార్యక్రమానికి మండల అభివృద్ధి అధికారి దమ్మని రాము, మండల పంచాయతీ అధికారి గౌరీ రమేష్, సూపరింటెండెంట్ జీవన్ రెడ్డి ముఖ్య



అతిథులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ, శిక్షణ ద్వారా పీఓలు, ఏపీఓల పనితీరులో నైపుణ్యం పెంపొందుతోందని అభిప్రాయపడ్డారు.

## ఎర్రోళ్ల రాఘవేందర్ కు అదృష్టం వరించేనా

-కడ్తాల్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా అవకాశం...

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)



కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలోని రంగారెడ్డి జిల్లా కర్తాల్ మేజర్ గ్రామపంచాయతీ బీసీలకు రిజర్వ్డ్ అయింది. ఈ క్రమంలో గత సర్పంచి ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన ఎర్రోళ్ల రాఘవేందర్ కు ఈసారైనా అదృష్టం వరిస్తుందని అనే కోణంలో కర్తల గ్రామపంచాయతీ ఓటర్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో జనరల్ లో పోటీ చేసిన ఎర్రోళ్ల రాఘవేందర్ మూడో స్థానానికి పరిమితమైన బీసీ నినాదంతో పలు సేవా కార్యక్రమాలు చేస్తూ కడ్తాల గ్రామపంచాయతీ వరకు అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల మధ్య ఉంటూ ప్రజాభిమానాన్ని సంపాదించి సంపాదించారు. పార్టీలతో సంబంధం లేకుండా ఎర్రోళ్ల రాఘవేందర్ ఒక సామాజిక కార్యకర్తగా పనిచేస్తూ కర్తల మండల గ్రామ పంచాయతీ ప్రజలను మెప్పు పొందుతున్నాడు మరి ఈసారైనా కర్తల గ్రామపంచాయతీ ఓటర్లు కర్తల బీసీ రావడం అందులో ఎరువుల రాఘవేందర్ సర్పంచిగా పోటీ చేస్తే గెలుపొందే అవకాశం ఉందని ఓటర్లు భావిస్తున్నారు.

# ఎలక్షన్ పల్లె పోరులో,పట్టం ఎవరికో ?

-అందరి చూపు 8 పైనే

సిరిసిల్ల ప్రతినిధి, అక్టోబర్ 06, తెలంగాణ పత్రిక

పల్లె పోరులో మెజార్టీ పట్టం ప్రధాన పార్టీల్లో ఎవరికి దక్కుతుందోననే చర్చ రాజకీయ వర్గాల్లో అప్పుడే మొదలైనది. రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో పల్లెల్లో రాజకీయ నాయకులు పోటీకి సన్నద్ధమవుతున్నారు. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ, బిఆర్ఎస్ మధ్యనే పోటీ కొనసాగే అవకాశాలు ఎక్కువ. అక్కడక్కడ ఇండిపెండెంట్ అభ్యర్థులు కూడా రంగంలో ఉండే అవకాశాలు తప్పనిసరి. అత్యధిక స్థానాల్లో ఏ పార్టీ అభ్యర్థులు విజయం సాధిస్తారో ఆ పార్టీకి రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు బలమవుతుంది.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. స్థానిక ఎన్నికల్లో ఆ పార్టీ సాధ్యమైనంత మేరకు ఎక్కువగా అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన పరిస్థితి ఉంది. సీఎం రేవంత్ రెడ్డి పరిపాలనలో కొంత మోదం, మరికొంత ఖేదం ఉంది. పార్టీ కి ఎమ్మెల్యేలు, ఎంపీలు లేని ప్రాంతాల్లో



కష్టపడక తప్పదు. స్థానిక ఎన్నికల్లో ఎంత ఎక్కువ మెజార్టీ అభ్యర్థులు విజయం సాధిస్తే పార్టీ అంత రాబోయే ఎన్నికల నాటికి అంత బలోపేతమవుతుంది. ఎంత అధికారం ఉన్నప్పటికీ నీడలా కాషాయం, గులాబీ నేతలు వెంటపడుతూనే ఉంటారు. ఈ రెండు ప్రధాన పార్టీలను తట్టుకొని బయట పడటం అంత సులభం కాదనే అభిప్రాయాలు రాజకీయ వర్గాల్లో వ్యక్తం కావడం విశేషం.కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉంది. ఆ పార్టీకి ఎనిమిది మంది ఎమ్మెల్యేలు, ఎనిమిది మంది ఎంపీలు, ముగ్గురు ఎమ్మెల్సీలు ఉన్నారు. కొత్తగా వచ్చిన రాష్ట్ర అధినేత రామచంద్ర రావు కు ఈ ఎన్నికలు ఆయన పనితీరుకు తార్కాణం కాబోతున్నాయి. ఎంత బలం ఉన్నప్పటికీ అయన పనితీరును ఢిల్లీ పెద్దల వద్ద చూపించుకోవాల్సిన అవసరం ఉంది. అటు కాంగ్రెస్, మరోవైపు బిఆర్ఎస్ తాకిడిని తట్టుకొని ఏ మేరకు నిలబడుతారో వేచిచూడాల్సిందే.అధికారం కోల్పోయి బిఆర్ఎస్ నేతలు కొట్టుమిట్టాడుతున్నారు. అధినేత ఫామ్ హౌస్ గడప దాటడం లేదు. మరో వైపు ఇంటిపోరు. అభ్యర్థుల తరపున ప్రచార భాద్యతలు ఎత్తుకోవాల్సింది కేటీఆర్, హరీష్ రావు. ఈ ఇద్దరి పైననే అభ్యర్థుల గెలుపు, ఓటమిలు ఆధారపడి ఉన్నవి. ఎంపీలు లేరు. అత్తెసరు ఎమ్మెల్యేల బలంతో పార్టీ పల్లె పోరులో ఏ మేరకు నెట్టుకు వస్తుందో వేచి చూడాల్సిందే.

## ప్రభుత్వ పాఠశాలలో వాటర్ ప్యూరిఫైర్ మిషన్ ప్రారంభించిన ఎమ్మెల్యే




జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 6

జగిత్యాల పట్టణం ధరూర్ క్యాంపులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రోటరీ క్లబ్ జగిత్యాల వారి ఆధ్వర్యంలో వాటర్ ప్యూరిఫైర్ మిషన్ ను అందజేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్.రోటరీ క్లబ్ గవర్నర్ రామ్ ప్రసాద్.రోటరీ క్లబ్ సభ్యులు చారి,మంచాల కృష్ణ,సిరిసిల్ల శ్రీనివాస్ ,టివి సూర్యం,రాజు,అడువాల లక్ష్మణ్,పిఆర్టియు జిల్లా అధ్యక్షులు అమర్నాథ్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు,నాయకులు సురేందర్ రావు,రామ్మోహన్ రావు కొత్త ప్రతాప్ ,నక్కల రవీందర్ రెడ్డి మల్లారెడ్డి రాజేశ్వర్ రెడ్డి,మహేష్, ఆంజనేయులు,హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ జాగృతిలో చేరికలు

- సమస్యలు లేని సామజిక తెలంగాణ సాధన నే కవిత లక్ష్యం
- 42 శాతం బిసి రిజర్వేషన్ తోనే స్థానిక సంస్థలకు ఎన్నికలు జరపాలి

కరీంనగర్ టౌన్,అక్టోబర్6(తెలంగాణ పత్రిక)

కరీంనగర్ జిల్లా కేంద్రంలో తెలంగాణ జాగృతిలో బిసి కుల సంఘాల నాయకులు శ్రీరాముల రమేష్, గర్షకుర్తి విద్యాసాగర్, కోత్వాల అంజనేయులు తదితరులు ఈరోజు జాగృతి చేరినారు వారికి జిల్లా జాగృతి అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ కండువ కప్పి జాగృతి లోకి అహ్వానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ కవిత నాయకత్వంలో



తెలంగాణ జాగృతిని కరీంనగర్ జిల్లాలో బలోపేతం చేయడం జరుగుతుందని మన సంస్కృతి, సంప్రదాయాలు, మన అస్తిత్వాన్ని కాపాడటం కోసం నిరంతరం జాగృతి కృషి చేస్తుందని వారు అన్నారు. తెలంగాణ ప్రజలకు సేవా చేయటమే లక్ష్యంగా కవిత జాగృతిని స్థాపించిందని ఇప్పుడు జాగృతిని మరియు అనుబంధ సంఘాలను బలోపేతం చెయ్యాటమే లక్ష్యంగా పని చేస్తాం అన్నారు. 42 శాతం రిజర్వేషన్ తోనే ఎన్నికలు జరపాలి కోర్టు బిల్ ను కొట్టివేస్తే మా దగ్గర ప్లాన్ బి సిద్ధంగా ఉంది అని కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ బిసిలకు రిజర్వేషన్ విషయంలో మోసం చేస్తే ప్రజలు కూడ కాంగ్రెస్ పార్టీని కతంచేసే చేసే ప్లాన్ తోనే ఉన్నారు.తెలంగాణ ప్రజలు కవితక్క నాయకత్వాన్ని కోరుకుంటున్నారని కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ఇప్పుడు అన్ని రంగాలలో వెనుకబడి పోయింది. సమస్యలు లేని సామాజిక తెలంగాణను సాధించాటమే కవిత లక్ష్యం అని గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.

## తెలంగాణ పత్రిక సీ.ఈ. ఓ ని కలిసిన పత్రిక ప్రముఖ విలేకరులు .

సిరిసిల్ల ప్రతినిధి, అక్టోబర్ 06, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల కేంద్రంలోని సోమవారం తెలంగాణ పత్రిక సీఈఓ వెంకన్న మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం కండువా ప్రసాదంతో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ పత్రిక సీఈఓ మాట్లాడుతూ పత్రిక ని అన్ని విధాలుగా ముందుకు తీసుకెళ్లాలని కోరుతూ పత్రిక కూడా అందరికీ అన్ని విధాలుగా సహాయ సహకారాలు మరియు అండదండలు కూడా పత్రిక అందిస్తుందని విలేకరులందరికీ తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాపర్ శ్రీనాథ్ రావు, వేములవాడ టౌన్ రిపోర్టర్ సంజీవ్, ఆర్సి ఇంచార్జ్ రమేష్ రెడ్డి ఉన్నారు.

## విధులు బహిష్కరించిన న్యాయవాదులు



**లక్షెట్టిపేట,అక్టోబర్ 06, తెలంగాణ పత్రిక:**
పట్టణంలోని కోర్టు ఆవరణలో సోమవారం న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. గోదావరిఖని కోర్టు న్యాయవాది గుల్ల రమేష్ పై జరిగిన దాడికి సంఘీభావంగా విధులు బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమిరెడ్డి సత్తన్న మాట్లాడుతూ... దినదినం న్యాయవాదులపై పెరుగుతున్న దాడులను ఖండిస్తూ న్యాయవాదుల రక్షణ చట్టం కొరకు డిమాండ్ చేస్తున్నట్లు న్యాయవాదులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు నలినీకాంత్, జాయింట్ సెక్రెటరీ సత్యగౌడ్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు రెడ్డి మల్ల ప్రకాశం, సదాశివ సీనియర్ న్యాయవాదులు కారుకూరి సురేందర్, అక్కల శ్రీధర్, గోవిందరావు, జి కిరణ్ కుమార్, జి పద్మ, నగరు రవీందర్, షఫీక్, తాజుద్దీన్, ఆనంద్ బాబు, గణేష్, రుమాన్ షఫీక్, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## కర్షకుల, పేదల జీవితం లో వెలుగులు నింపిన యోధుడు గడ్డం వెంకటస్వామి



**వాంకిడి, అక్టోబర్ 6 (తెలంగాణ పత్రిక):-**
వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో భారతీయ బౌద్ధ మహాసభ, అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో దివంగత మాజీ కేంద్రమంత్రి గడ్డం వెంకటస్వామి 96వ జయంతి శనివారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు మహుల్కర్ అశోక్ మాట్లాడుతూ.. వెంకటస్వామి పేదలు, కర్షకుల కోసం జీవితాంతం పాటుపడ్డ యోధుడని అన్నారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా, ఏడుసార్లు ఎంపీగా, కేంద్రమంత్రిగా సేవలందించారన్నారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమం, తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర వహించారని పేర్కొన్నారు. వెంకటస్వామి స్థానిక అంబేద్కర్ యువజన సంఘం నేతలైన దుర్గం లక్ష్మణ్, దుర్గం దుర్గాజీ నారాయణలతో కలిసి పని చేశారని, ఈ ప్రాంతంతో ఆయనకు గాఢమైన అనుబంధం ఉందని యువజన సంఘం అధ్యక్షుడు దుర్గం దుర్గాజీ, ప్రధాన కార్యదర్శి ఉప్రే విజయ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వర్ ఉప్రే, శ్యాం రావు, లహుజి దుర్గె, సమత సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షుడు సందీప్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ ను సన్మానించిన బిజెపి నాయకులు



**పెద్దపల్లి,నియోజకవర్గం అక్టోబర్ 06 (తెలంగాణ పత్రిక)**
సుల్తానాబాద్ మున్సిపాలిటీ భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులు గజభీంకర్ పవన్ ఆధ్వర్యములో మున్సిపాలిటీ కమిషనర్ రమేష్ కు శుభాకాంక్షలు తెలియజేసి అనంతరం శాలువాతో ఘనంగా బిజెపి నాయకులు సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మన హిందూ పండుగలు అయిన వినాయక చవితి, బతుకమ్మ, దసరా పండుగలను ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని విధాలుగా వసతులు కల్పించి పండుగలను విజయవంతంగా ఘనంగా నిర్వహించిన మున్సిపాల్ కమిషనర్ రమేష్ కు సిబ్బందికి బిజెపి నాయకులు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈకార్యక్రమములో సుల్తానాబాద్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు సీనియర్ నాయకులు,మాజీ మండల అధ్యక్షులు కొమ్ము తిరుపతి యాదవ్,జిల్లా కోశాధికారి కామని రాజేంద్రప్రసాద్,పట్టణ ఉపాధ్యక్షులు ఎనగందుల సతీష్, పట్టణ కార్యదర్శి వేముల శ్రీనివాస్,జిల్లా కిసాన్ మోర్చా నాయకులు పనుగట్ల శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 11 న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 6( తెలంగాణ పత్రిక )**
తెలంగాణలో జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక షెడ్యూల్ విడుదలైంది. నవంబర్ 11న ఉప ఎన్నిక పోలింగ్ నిర్వహించనున్నట్లు ఈసీ వెల్లడించింది. నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. జూబ్లీహిల్స్ పరిధిలో 3,92,669 మంది ఓటర్లు ఉన్నారు. నామినేషన్ల ప్రారంభం: అక్టోబర్ 13బీ నామినేషన్లకు తుది గడువు: అక్టోబర్ 21బీ నామినేషన్ల పరిశీలన అక్టోబర్ 22బీ నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు: అక్టోబర్ 24 అని షెడ్యూల్‌లో పేర్కొన్నారు.

## ఉప్పల్-నారాపల్లి ఎలివేటెడ్ కారిడార్ పనులు సత్వరమే పూర్తిచేయాలి

**-భారత కమ్యూనిస్ట్ పార్టీ (మార్కిస్ట్) CPIM ఆధ్వర్యంలో ఉప్పల్ రింగ్ రోడ్డు వద్ద నిరాహార దీక్ష**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 6( తెలంగాణ పత్రిక)**
ఉప్పల్ నుండి నారపల్లి వరకు ఎలివేటెడ్ కారిడార్ పనులను సత్వరమే భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐఎం ఆధ్వర్యంలో ఉప్పల్ రింగ్ రోడ్ లో దీక్ష నిర్వహించారు ఈ దీక్షలో సీపీఐఎం పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి సీనియర్ నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి







మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్ దొంతిరి హరి శంకర్ రెడ్డి మధుసూదన్ రెడ్డి బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి జావీద్ ఖాన్ యూత్ అధ్యక్షులు ప్రభు తదితరులు పాల్గొని సంఘీభావం వ్యక్తం చేయడంతో పాటు ప్రజలకు ఆవసరమైన ఈ ప్రాజెక్టు ఆలస్యమవడం పట్ల నాయకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ ప్రభుత్వం వెంటనే పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐఎం జిల్లా కార్యదర్శి పి సత్యం కోమటి రవి చంద్రశేఖర్ విజయకుమార్ వెంకన్న ఎన్ సుజన కర్రే జంగయ్య వెంకటేశ్వర్లు సంపత్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## అమ్మానాన్నలకు నామ ఘన నివాళులు

**(తెలంగాణ పత్రిక అక్టోబర్ 6 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)**
బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు మాతృమూర్తి నామ వరలక్ష్మి ఐదవ వర్ధంతి సందర్భంగా, ఖమ్మం రూరల్ మండలం గొల్లగూడెం గ్రామంలోని నామ ముత్తయ్య – వరలక్ష్మి స్మృతివనంను సోమవారం నాడు నామ తన సోదరులు నామ సీతయ్య, నామ కృష్ణయ్య, సోదరి కమ్మ ధనమ్మ, కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా అమ్మానాన్న విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అంతకుముందు నెహ్రూనగర్ లో స్వగృహం వరలక్ష్మి నిలయంలో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి సాగర్ జలాల్లో పిండప్రదానం చేశారు. అనంతరం కుటుంబ సభ్యులతో స్మృతివనం లో తన తల్లిదండ్రుల చిత్రపటాలను వీక్షించారు. తనకు ఎల్లప్పుడూ తల్లిదండ్రుల స్ఫూర్తి మార్గదర్శకమని



నామ పేర్కొన్నారు. తన తల్లిదండ్రులు జీవితంలో ఎన్నో కష్టాలు అనుభవించి, విలువలతో జీవించారని గుర్తుచేశారు. అమ్మ త్యాగం, దాతృత్వం కుటుంబానికి ఆదర్శమని చెప్పారు. నామ తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం అనేక సంక్షేమ, సేవ కార్యక్రమాలు చేస్తున్న సంగతి మనందరికి తెలిసిందే.



ఈ కార్యక్రమంలో నామతో పాటు నామ తరుణ్, కనకమేడల సత్యనారాయణ, గోడ్డేటి మాధవరావు, మోరంపూడి ప్రసాదరావు, తన్నీరు రవి, వాకదాని కోటేశ్వరరావు, వనం నగేష్, రేగళ్ల కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొని నామ ముత్తయ్య-వరలక్ష్మి విగ్రహాలకు పూలు జల్లి శ్రద్ధాంజలి ఘటించారు.

## త్రైమాసిక రిపోర్టు ను వెల్లడించిన స్టూడెంట్ బ్యాంక్ ఆఫ్ గర్రెపల్లి!

**పెద్దపల్లి,నియోజకవర్గం అక్టోబర్ 06 (తెలంగాణ పత్రిక)**
ఒక్కో వాన చినుకు కలసి నదులై పారినట్టు ఒక్కో రూపాయి పోగేసి ఏకంగా 50 వేల రూపాయలు జమ చేశారు.సుల్తానాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గర్రెపల్లి విద్యార్థులు బ్యాంక్ ఆఫ్ గర్రెపల్లి పేరిట బ్యాంకు ఏర్పాటు చేసుకొని ఏకంగా 52,908/- రూపాయలు జమ చేశారు.ఇదంతా కేవలం మూడు నెలల్లోనే వివరాల్లోకి వెళితే జూలై 19వ తేదీన స్టూడెంట్ బ్యాంక్ ఆఫ్ గర్రెపల్లి పేరిట ఏర్పడిన బ్యాంకు కేవలం మూడు నెలల వ్యవధిలో సుమారు 140 మంది ఖాతాదారులతో పది మంది




బ్యాంకు సిబ్బందితో ఏర్పడిన ఈ స్టూడెంట్ బ్యాంకు ప్రతినెల ప్రతి మూడు నెలలకు తన రిపోర్టును బ్యాంకు బ్యాలెన్స్ షీటును పాఠశాల ప్రధానోపాధ్యాయులు కవితకు అందిస్తుంది.జులై నుండి సెప్టెంబర్ మొదటి త్రైమాసికముల భాగంగా తన రిపోర్టులో ఈ వివరాలను వెల్లడించింది.ఈ బ్యాంకు పూర్తిగా విద్యార్థులచే నడపబడుతుందని సేవింగ్ విత్ డావల్స్ అకౌంటింగ్ ఆడిటింగ్ అంతా విద్యార్థులే నిర్వహిస్తున్నారని కేవలం మూడు నెలల్లోనే సుమారు 50 వేల రూపాయలు జమ చేయడం చాలా సంతోషంగా ఉందని బ్యాంక్ వ్యవహారాల అవగాహన పొదుపు చర్యల పట్ల విద్యార్థులు అవగాహన కలిగిస్తున్నామని బ్యాంక్ గైడ్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశం సంతోషం వ్యక్తం చేశారు.

## చత్రపతి శివాజీ సంఘం అధ్యక్షులుగా వేశాల రాజేందర్

**గంగిరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 6**
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో సోమవారం రోజున చత్రపతి మున్నూరు కాపు సంఘం అధ్యక్ష ఎన్నికలలో వేషాల రాజేందర్ ను సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఉపాధ్యక్షులుగా, చల్లాపురం దేవయ్య, పొన్నాల అంజయ్య, అక్క పెల్లి బాలయ్య, నాయకము నరసింహులు, ప్రధాన కార్యదర్శిగా పల్లె శ్రీనివాస్, కోశాధికారిగా వేశాల రాజు, సంయుక్త కార్యదర్శులుగా పొన్నాల సంతోష్,ఆకుల ప్రశాంత్, కొట్టే బాలరాజు, సంఘ సలహాదారులుగా,రాష్ట్ర




ఆర్గనైజేషన్ సెక్రటరీ, కూర సురేష్ మాజీ అధ్యక్షుడు పరుశరాములు వేషాల రమేష్,సత్యనారాయణ వేషాల పెద్ద రామచంద్రం, చిన్న రామచంద్రంలు ఎన్నికయ్యారు అనంతరం నూతన అధ్యక్షులు రాజేందర్ మాట్లాడుతూ సంఘం అభివృద్ధి కోసం పాటుపడతానని ప్రతి ఒక్క సంఘ సభ్యుల సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని మున్నూరు కాపులు స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలని పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, దేశెట్టి శంకర్, దేవరాజు, నాయని శీను, కొట్టే వెంకటేశం, దండు కనకయ్య, రాములు, దేవయ్య, గంధ్యడపు దేవయ్య తోపాటు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకం

**-జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**ఏటూరునాగారం(ములుగు) అక్టోబర్6 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:**
ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు తో కలసి ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల నిర్వహణ కొరకు రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రిటర్నింగ్ అధికారులు ఎలాంటి నిర్లక్ష్యం జరగకుండా కార్యదీక్షతో విధులు నిర్వర్తించాలని తెలిపారు. ప్రతి విషయంలో అత్యంత జాగ్రత్త పాటించాలన్నారు.ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారులు నిర్వర్తించాల్సిన విధులు బాధ్యతలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించి రిటర్నింగ్ అధికారులు ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. ప్రతి మండలంలో మూడు లేదా నాలుగు ఎంపీటీసీ లకు ఒక రిటర్నింగ్ అధికారినీ, ప్రతి జెడ్పిటిసి కు రిటర్నింగ్ అధికారిని నియమించామని



తెలిపారు. రాష్ట్రఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకత్వా లు రిటర్నింగ్ అధికారులు హ్యాండ్ బుక్ లో సవివరంగా ఉన్నాయని, వాటిని క్షుణ్ణంగా అవగాహన చేసుకొని దానికనుగుణంగా విధులు నిర్వర్తించాలని అన్నారు. రిటర్నింగ్ అధికారులు ఎన్నికల నిర్వహణ నియమావళి ప్రకారం ఎన్నికల నోటీసు ఇవ్వాలని, నామినేషన్ల పేపర్ల స్వీకరణ, రిటర్నింగ్ అధికారి కార్యాలయం నోటీసు బోర్డు పై స్వీకరించిన అభ్యర్థుల నేషన్ పత్రాల జాబితా, స్వీయ ప్రకటన ప్రతులను ప్రచురించాలని, నామినేషన్ పత్రాల పరిశీలన, ఏదేని నామినేషన్ పత్రాన్ని తిరస్కరించినచో దానికి గల కారణం తెలపాలని, నామినేషన్ పత్రాల జాబితా ప్రచురించాలని,



అభ్యర్థుల ఉపసంహరణ నోటీసు స్వీకరించాలని, పోటీ చేయు జాబితా, గుర్తులు కేటాయింపు పోస్టల్ బ్యాలెట్ పేపర్ పోలింగ్ కేంద్రాలు ఉపయోగించే బ్యాలెట్ పేపర్ ముద్రణ, ప్రతిరోజు పర్యవేక్షించాలని, ఎన్నికల నోటిఫికేషన్ వెలుబడినప్పటి నుండి ఫలితాలు ప్రకటించేవరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందని అన్నారు. ఏరోజుకారోజు టీ పోల్ సాఫ్ట్వేర్ లో ఆర్.ఓ. లు నివేదికలను ఎలక్షన్ ప్రాసెస్ మాడల్ ను ఉంచాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం లో జిల్లా, రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు,మాస్టర్ ట్రైనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# శివ పార్వతి ఇసుక ర్యాంపు అక్రమాలను అధికారులు వెంటనే పరిష్కరించాలి

**-సొసైటీ సభ్యులకు న్యాయం జరగాలి మజ్జ వెంకటేష్**

వెంకటాపురం( తెలంగాణ పత్రిక ) అక్టోబర్ 6

ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో ఆలుబాకా పంచాయతీ పరిధిలో కన్నాయిగూడెం శివ పార్వతి ఇసుక క్వారీలో 65 లక్షల అవినీతి జరిగిందని సొసైటీ సభ్యులను మోసం చేసి రేసింగ్ కాంట్రాక్టర్లు రాజకీయ నాయకులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆదివాసీలకు అన్యాయం జరుగుతుందని ఐటీడీఏ పీవో దగ్గరికి వెళ్లిన పట్టించుకోవడం లేదని సొసైటీ సభ్యులు వారి ఆవేదన వ్యక్తం చేశారు ఇకనైనా జిల్లా కలెక్టర్ స్పందించి శివ పార్వతి ఇసుక ర్యాంపు సమస్యను ఐటీడీఏ పిఓ తో మాట్లాడి మా ఆదివాసి సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ ను వేడుకుంటున్నారు. మండలంలో ఇసుక లారీల వల్ల ప్రజలకు ప్రయాణం అంటేనే ప్రాణ సంకటంగా మారింది. ఇసుక కోసం క్వారీలకు వెళ్లే లారీల కోసమే రోడ్లు అన్నట్లుగా మారిపోతున్నాయి. లోడ్‌తో ఇసుక లారీలు వెళ్లడంతో రోడ్లపై భారీ గుంతలు ఏర్పడీ ప్రయాణం చేయడానికి





తీవ్ర అంతరాయం కలుగుతుంది. దీనికి తోడు మరో వైపు ఏక్కడ పడితే అక్కడ లారీ డ్రైవర్లు లారీలను రోడ్ల మధ్యలో నిబందనలకు విరుద్ధంగా నిలిపి వేసి ప్రయాణికుల ప్రాణలతో చెలగాటం అడుతున్న అధికారులు ట్టించుకోకపోవడం గమనార్హం.. ప్రయాణికులు భయపడుతున్నారు. నిత్యం ఇసుక లారీల రాకపోకలతో రోడ్లపై ప్రయాణం చేయాలి అంటేనే భయంగా ఉంటుదని ప్రయాణికులు అంటున్నారు. తెలంగాణం రోడ్డుపై వెలుతున్న ఒక ప్రయాణికుడిని ప్రశ్నించగా.. రోడ్లపై లారీలు ఏక్కడ పడితే నిలిపివేయడంతో ద్విచక్ర వాహనాలపై ప్రయాణం చేయాలన్న ఇబ్బందిగా భయంగా ఉంటుదని తెలిపాడు. ఒక పక్క ఇసుక లారీలతో రోడ్లపై ఏర్పడిన భారీ గుంతలతోనే ప్రయాణానికి తీవ్ర ఇబ్బంది కలుగుతుంటు మరో పక్క లారీలు రోడ్లపై నిలపడం అదీ కాక అధీక వేగంతో వస్తున్న ఇసుక లారీలను దాటి వెళ్లడం అంటేనే ప్రాణాలు అరచేతిలో పెట్టకోవాలసి వస్తుందని అవేదన వ్యక్తం చేశాడు. పదిటైర్లు, పన్నెండు టైర్ల ఇసుక లారీలు అధిక లోడుతో వెంకటాపురం మండలం నుండి వివిధ ప్రాంతాలకు యథేచ్ఛగా రాకపోకలు సాగిస్తున్నాయి. వీటి దెబ్బకు కోట్ల రూపాయలతో నిర్మించిన రోడ్లు, వంతెనలు ధ్వంసమైపోతున్నాయి. ఇసుక లారీలను చూసి ప్రజలు, ప్రయాణికులు భయపడిపోతున్నారాని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. ఈ యొక్క కార్యక్రమంలో మజ్జ వెంకటేష్, సొసైటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీ నామ ఆశీర్వాదాలు, పరామర్శలు

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 6 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సోమవారం ఖమ్మం నగరంలో పర్యటించారు. ఈ సందర్భంగా పలు కుటుంబాలను పరామర్శించారు. అలాగే కాబోయే వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియ జేశారు. ముందుగా ఖమ్మం పట్టణం, టీఎన్జీవో ఫంక్షన్ హాల్ లో రిటైర్డ్ టీచర్ నాగబత్తిన భాస్కర్ కుమారుడు వివాహ నిశ్చితార్థ వేడుకలో పాల్గొని కాబోయే వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రముఖ వ్యాపారవేత్త, మార్కెట్ దిగుమతి శాఖ సీనియర్ సభ్యులు గొడవర్తి రామారావు ఇటీవల మృతి చెందిన విషయం విదితమే. ఈ సందర్భంగా సోమవారం వీడియోస్ కాలనీలోని వారి కుమారుడు స్వగృహం కు వెళ్లి రామారావు చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి





కుమారులు గొడవర్తి శ్రీనివాసరావు, నాగేశ్వరరావు కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. తర్వాత ప్రముఖ ఛాతి వైద్యనిపుణులు డాక్టర్ కిషోర్ బాబు తండ్రి సాతంబేడు ముని రామయ్య ఇటీవల మృతి చెందగా నెహ్రూనగర్ లోని వారి స్వగృహానికి నామ వెళ్లి రామయ్య చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి, కిషోర్ బాబు కుటుంబ సభ్యులను పరామర్శించినారు. ఈ కార్యక్రమాల్లో నామతో పాటు కనకమేడల సత్యనారాయణ, బాణాల వెంకటేశ్వర్లు, గోడ్డేటి మాధవరావు, మోరంపూడి ప్రసాదరావు, చావా రాము, చిగురు ప్రభాకర్, తన్నీరు రవి, వాకదాని కోటేశ్వరరావు, రేగళ్ల కృష్ణప్రసాద్, పగడాల రవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 23వ వర్షవాస్ ముగింపు కార్యక్రమం

వాంకిడి/ఆసిఫాబాద్ అక్టోబర్ 6 (తెలంగాణ పత్రిక):-

కొమురం భీం జిల్లా వాంకిడి లుంబిని దీక్ష భూమిలో మూడు నెలలుగా సాగిన అంబేడ్కర్ రచించిన బుద్ధ మరియు అతని ధమ్మ గ్రంథం పఠనం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా నిర్వహించిన 23వ వర్షవాస్ ముగింపు కార్యక్రమానికి ప్రధాన అతిథిగా దుర్గం గణేష్ (జ్యుడీషియల్ మెజిస్ట్రేట్, సుల్తానాబాద్) పాల్గొన్నారు.గౌరవ అతిథులుగా డా. డి.వి.ఆర్. ప్రసాద్, విజయ్ ఉప్రే హాజరయ్యారు. సెంటర్ కమిటీ లుంబిని దీక్ష భూమి అధ్యక్షులు మండల కేంద్రానికి చెందిన దుర్గం యశ్వంత్ రావు, విజయ్ కుమార్ ఉప్రే లను శాలువాతో ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ.. బౌద్ధ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని, పిల్లలకు మన





సాంస్కృతిక మూలాలను తెలియజేయాలని పిలుపునిచ్చారు. బుద్ధుని జ్ఞానం, అంబేద్కర్ చూపిన మార్గంలో ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో దుర్గం హెుక్టు (సెంటర్ కమిటీ అధ్యక్షుడు), కృష్ణజి జాడే (లుంబిని దీక్ష భూమి అధ్యక్షుడు), దుర్గం తుకారం (రిటైర్డ్ ఎస్ఐ) పాల్గొన్నారు. లుంబిని దీక్ష భూమి మాజీ అధ్యక్షుడు పెంటయ్య చంద్రి, గ్రంథ పాఠకుడు దుర్గం మారుతి బౌద్ధ ఉపాసకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం శాంతియుతంగా, విజయవంతంగా ముగిసింది.

# ఉన్నత శిఖరాలను అవరోధించడమే స్వేరో లక్ష్యం

తెలంగాణ పత్రిక

నాగర్ కర్నూలు జిల్లా చారకొండ మండల కేంద్రం లో స్వేరోస్ మండల అధ్యక్షులు పసుల పాపయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండల స్థాయి మీటింగ్ కు ముఖ్య అతిధులు గా జిల్లా గిద్ద విజయ్ కుమార్ స్వేరో నాగర్ కర్నూల్ జిల్లా కో కన్వీనర్ మరియు జిల్లా అధ్యక్షులు బండామిది కృష్ణ స్వేరో మండల స్వేరో నాయకులు పాల్గొన్నారు. తదనంతరం గిద్ద విజయ్ కుమార్ స్వేరో మాట్లాడుతూ జ్ఞాన సమాజ నిర్మాణమే ఉన్నత శిఖరాలను అవరోధించడమే లక్ష్యంగా స్వేరో అక్షరం, ఆర్థికం, ఆరోగ్యం, ఆత్మ



గౌరవాలను బడుగు బలహీన పేద వర్గాల విద్యార్థులను అక్షరమే ఆయుధముగా మలుచుకొని కులమత వర్గ ప్రాంతాల తారతమ్యము లేకుండా అభివృద్ధి వైపు ప్రయాణం చేస్తూ స్వేరో గ్రామ కమిటీల నిర్మాణాన్ని చేపడుతూ గ్రామ గ్రామాన స్వేరో పదాన్ని విధివిధానాలను పరిచయం చేస్తూ ప్రాధాన్యం అక్షరానికి ఇవ్వాలని విజయ సంకేతానికి దిక్సూచిగా సమాజం మార్పు అంటేనే స్వేరో అనే విధముగా పనిచేయాలని నిరంతరం ప్రజల్లో ఉండాలని మండల స్థాయి నాయకులతో మాట్లాడారు గిద్ద విజయ్ కుమార్ స్వేరో నాగర్కర్నూల్ జిల్లా కోకన్వీనర్ మాట్లాడారు. మండల అధ్యక్షులు పసుల పాపయ్య, జనరల్ సెక్రటరీ రాజు, మరియు రమేష్, రాంబాబు,రవి పాల్గొన్నారు.

# ఏసీపి మృతి పట్ల సంతాపం పాటించిన బహుజన సంఘాలు

వాంకిడి, అక్టోబర్ 6 (తెలంగాణ పత్రిక):-

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఏసిపి సబ్బాని విష్ణుమూర్తి ఆకస్మిక మరణంపై బహుజన సంఘాలు సంతాపం తెలిపారు. హైదరాబాదులో గుండెపోటుతో ఆదివారం రాత్రి ఆయన మరణించగా, సోమవారం జేత్వాన్ బుద్ధ విహార్‌లో సంతాప సభ నిర్వహించారు. భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు అశోక్ మహుల్కర్ మాట్లాడుతూ, ఆయన అంబేద్కర్ స్ఫూర్తితో దళితుల కోసం సేవలందించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో బౌద్ధ గురు భరద్వాజ్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు దుర్గం దుర్గాజీ, ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే, జయరాం ఉప్రే సమాజ అధ్యక్షులు శ్యామ్ రావు లహుజీ దుర్గే, రాజేశ్వర్ ఉప్రే,దుర్గం సందీప్, తదితరులు పాల్గొన్నారు.



# తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



గంగాధర, అక్టోబర్ 6 (తెలంగాణ పత్రిక) :

కరీంనగర్ జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్, ఆర్డీవో మహేశ్వర్ తో కలిసి సోమవారం గంగాధర మండల తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ సదస్సులు, భూ భారతీ లో వచ్చిన దరఖాస్తుల పరిశీలన పురోగతి, పెండింగ్ దరఖాస్తుల స్థితిగతులు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. దరఖాస్తుల పరిశీలనను వేగవంతం చేసి, వీలైనంత త్వరగా పరిష్కరించాలని తహశీల్దార్ కార్యాలయ సిబ్బందికి ఆదేశించారు. ముఖ్యంగా సాదా బైనామా దరఖాస్తులు, ప్రభుత్వ భూములకు సంబంధించిన అంశాలపై విచారణ త్వరితగతిన పూర్తి చేసి నివేదికలు అందించాలని సూచించారు. రికార్డులు, నివేదికలను పరిశీలించిన అనంతరం, ప్రజలకు సేవలందించడంలో చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రజిత, నాయబ్ తహశీల్దార్ కళావతి, ఆర్ఐలు, జీపీఓలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవంలో పాల్గొన్న బోడుప్పల్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ అక్టోబర్ 6 ( తెలంగాణ పత్రిక )

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 18వ డివిజన్లో నిర్మితమైన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ పూజా కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ తో కలిసి పూజా కార్యక్రమంలో పాల్గొన్న బోడుప్పల్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శైలజ సీనియర్ నాయకులు రాపోలు రాములు మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ మాజీ కార్పొరేటర్లు బొమ్మకు కళ్యాణ్ చీరాల నరసింహ పోగుల వీర రెడ్డి హరినాథ్ రెడ్డి గుర్రాల వెంకటేష్ యాదవ్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ నూతన గృహాన్ని ప్రారంభించిన మట్టా దయానంద్



పెనుబల్లి, అక్టోబర్ 06 (తెలంగాణ పత్రిక)

పెనుబల్లి మండలం, బయ్యన్నగూడెం గ్రామానికి చెందిన గుంజా అప్పారావు ఇందిరమ్మ ఇల్లు నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ హాజరై నూతన గృహాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుల కుటుంబం మాట్లాడుతూ మా లాంటి ఇల్లు లేని కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్యంగా మా సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు అభివృద్ధి ప్రదాత, డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ లకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఎఎంసి వైస్ చైర్మన్ రాజబోయిన కోటేశ్వరరావు, సత్తుపల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుమర్తి విశ్వనాథ్, పెనుబల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దంసలపురం మున్నేరు వద్ద పేకాట ఆడుతున్న ఆరుగురు అరెస్ట్

తెలంగాణ పత్రిక ఖమ్మం జిల్లా క్రైమ్ రిపోర్టర్ అక్టోబర్ 6:

ఖమ్మం పట్టణ పరిధిలోని దంసలపురం మున్నేరు వద్ద పేకాట ఆడుతున్న ఆరుగురిని పోలీసులు పట్టుకున్నారు. ఆదివారం సాయంత్రం సుమారు 4.30 గంటల సమయంలో పేకాట ఆడుతున్నారని సమాచారం అందడంతో, పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సబ్ ఇన్స్పెక్టర్ డి. శ్రావణ్ కుమార్ సిబ్బందితో కలిసి దాడి చేశారు. దాడిలో అకుతోట వెంకటేశ్వర్లు (దంసలపురం), షేక్ అఫ్జల్ (వైఎస్ఆర్ కాలనీ), వరికోట మురళీకృష్ణ (బస్వాపురం), కొల్లి రమేష్ (మేధర్‌బజార్, ఖమ్మం), హెచ్చు మల్లేశ్ (అగ్రహారం కాలనీ, ఖమ్మం అర్బన్), బద్దల సైదులు (బస్వాపురం)లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి ఆరు మొబైల్ ఫోన్లు, ?6,030 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. పట్టుబడిన వారిపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు చెప్పారు. స్థానిక ప్రజలు పోలీసులు చేపట్టిన చర్యను అభినందించారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలు రహదారి పక్కన, గుట్టల వద్ద ఎక్కువగా జరుగుతున్న నేపథ్యంలో నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ప్రజలు కోరుతున్నారు.

## ఉపాధ్యాయ కుటుంబ సభ్యులను ఓదార్చిన సండ్ర



కల్లూరు, అక్టోబర్ 06 (తెలంగాణ పత్రిక)

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి, మృతి చెందిన కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోగల కప్పల బంధం గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు వేముల. శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య సోమవారం వారి స్వగృహమునకు వెళ్ళి కుటుంబాన్ని పరామర్శించి శ్రీనివాసరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చి, మనోధైర్యం కల్పించి, కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా తనకు శ్రీనివాసరావు తో సానిహిత్యం గురించి గుర్తు చేసుకున్నారు ,ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కట్ట అజయ్ కుమార్, మాజీ సర్పంచ్ నందిగాం ప్రసాద్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు జయ బాబు రెడ్డి, సదాశివరెడ్డి, చారి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలకు బిఆర్ఎస్ నాయకత్వం సంసిద్ధం కావాలి



పెనుబల్లి, అక్టోబర్ 06 (తెలంగాణ పత్రిక)

రానున్న స్థానిక ఎన్నికలకు బిఆర్ఎస్ పార్టీ నాయకత్వం సంసిద్ధం కావాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పిలుపునిచ్చారు. సోమవారం వియం. బంజర్ సప్తపది ఫంక్షన్ హాల్లో పెనుబల్లి మండల నాయకులతో సండ్ర సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎన్నికలకు బిఆర్ఎస్ నాయకత్వం సంసిద్ధం కావాలని, అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేయాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలంపై అవగాహన తెలుపుతూ ప్రచారం నిర్వహించాలని గ్రామస్థాయిలో నాయకత్వంతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసుకొని స్థానిక ఎన్నికల నిర్వహణపై సమగ్రంగా చర్చించుకోవాలని సూచించారు. స్థానిక ఎన్నిక నిర్వహణకు గ్రామస్థాయిలో ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆదివాసీలు సత్తా చాటాలి



ములకలపల్లి అక్టోబర్ 6 తెలంగాణ పత్రిక

ఏజెన్సీ ప్రాంతాల్లో స్థానిక సంస్థలు ఎన్నికలకు సంబంధించిన రిజర్వేషన్లు జనరల్,బీసీలుగా రిజర్వ్ చేయటాన్ని ఆదివాసి సంఘాల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ వాసం రామకృష్ణ దొర తీవ్రంగా ఆక్షేపించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో పీసా చట్టం ప్రకారం 100% సర్పంచులు వార్డు మెంబర్లు ఎంపీటీసీ జడ్పిటిసి లన్ని ఆదివాసులకు రిజర్వడ్ చేయబడ్డాయని, ఏజెన్సీ చట్టాలను ధిక్కరిస్తూ జనరల్, బీసీలుగా కొన్ని మండలాలను జడ్పీటీసీలను రిజర్వడ్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వం వెంటనే పూర్తి ఏజెన్సీ ప్రాంతాల జిల్లాలైన భద్రాద్రి కొత్తగూడెం, అదిలాబాద్,ఆసిఫాబాద్ నిర్మల్ జడ్పీ చైర్మన్లు ఆదివాసులకు రిజర్వ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ఎన్నికల్లో ఆదివాసి హక్కులు చట్టాలను ఉల్లంఘించే పార్టీలకు బుద్ధి చెప్పేందుకు ఆదివాసి యువకులు మహిళలు పెద్ద ఎత్తున బరిలో ఉండాలని పిలుపునిచ్చారు. ఈ యొక్క సమావేశంలో ఆదిమ ఆదివాసి హక్కుల పరిరక్షణ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సోయం సత్యనారాయణ,జి.ఎస్.ఎస్ రాష్ట్ర నాయకులు అరెం ప్ర శాంత్, ఆదివాసి జేఏసీ జిల్లా నాయకులు కోండ్రు సుందర్ కోర్స ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ పార్టీ అధిష్టానం ఆదేశిస్తే ఎంపీటీసీ బరిలో ఉంటా

-మొదలైన ఎన్నికల వేడి.. ఎంపీటీసీ టికెట్టు ఆశిస్తున్న ఇస్లావత్ సుమశ్రీ బావ్ సింగ్ ..

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 6 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



మండల పరిధిలోని మేడిద పల్లి ఎంపీటీసీ బరిలో నేనున్నానంటూ మేడిద పల్లి గ్రామపంచాయతీ శివారు కుక్కల తండాకు చెందిన ఇస్లావత్ సుమశ్రీ బావ్ సింగ్ మేడిద పల్లి ఎంపీటీ స్థానానికి టిఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఆదేశిస్తే బరిలో ఉంటానని ఆమె తెలిపారు ఆమె భర్త అయినా ఇస్లావత్ బావ్ సింగ్ గ్రామస్థాయిలో అందరితో కలిసి మెలిసి తిరుగుతూ అందరి ప్రజల మనోభావాలను తెలుసుకొని ప్రజలకు అనుకూలంగా సేవ చేసే సుగుణాలు ఉన్న నాయకుడిగా పేరు తెచ్చు గ్రామంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రజలు వ్యక్తిగతంగా ఆమెకు మద్దతు ఇచ్చే అవకాశాలు ఉంటాయని ఆమె భావిస్తున్నారు మేడిద పల్లి ఎంపీటీసీ స్థానానికి టిఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఆదేశిస్తే తాను మేడిద పల్లి ఎంపీటీసీ స్థానానికి పూరి చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు ఆమె తన మనసులో మాటను వెల్లబుచ్చారు.

# కోట్ల విలువైన ప్రభుత్వ భూములు దర్జాగా కబ్జాలు!

-ప్రభుత్వ భూములను కాపాడాలని సిపిఎం డిమాండ్

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 6 తెలంగాణ పత్రిక





అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలో కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములను రియల్ ఎస్టేటర్లు, రాజకీయ నాయకులు దర్జాగా కబ్జా చేస్తున్నా పట్టించుకునే వారు లేరని సిపిఎం సీనియర్ నాయకులు నరసింహారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బీరంగూడ-కిష్టారెడ్డిపేట ప్రధాన రహదారిపై గల సర్వే నంబర్ 999లో జరుగుతున్న కబ్జాలను పార్టీ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ సర్వే నంబర్ 999లో 13 ఎకరాలు 13 గుంటల ప్రభుత్వ భూమి రికార్డుల ప్రకారం ఉందని తెలిపారు. అయితే రెండు వైపులా ప్రైవేటు వ్యక్తులు చేసిన వెంచర్లలో ఆ భూమి ఇప్పటికే కబ్జాకు గురైందని, కొందరు ప్రభుత్వ భూమిలోకి చొరబడి ఇళ్ల నిర్మాణాలు చేస్తుండగా, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు కూడా బిగిస్తున్నారని ఆయన అన్నారు. కోట్ల విలువైన ప్రభుత్వ భూములు రియల్ ఎస్టేట్ మాఫియాల చేతుల్లోకి వెళ్లిపోతున్నా రెవెన్యూ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు. అనుమతులు లేకుండానే కొందరు వ్యక్తులు ప్రభుత్వ భూముల్లో రెస్టారెంట్లు, ప్లే క్లబ్బు, స్పోర్ట్స్ క్లబ్బులు మొదలైన వ్యాపారాలు నిర్వహిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. “పేదలకు గుంట భూమి ఇవ్వని ప్రభుత్వం, కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూములను రాజకీయ అండదండలతో ప్రైవేటు వ్యక్తులు ఆక్రమిస్తుంటే అధికారులు ఎందుకు కేసులు నమోదు చేయడం లేదు?” అని నరసింహారెడ్డి ప్రశ్నించారు. అనేకసార్లు రాతపూర్వకంగా ఫిర్యాదులు చేసినా అధికారులు స్పందించకపోవడం దురదృష్టకరమని ఆయన తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు జాగ్రత్తపడాలని, వెంటనే ప్రభుత్వ భూముల్లో ఏర్పాటు చేసిన బోర్డులను తొలగించి, చుట్టూ ఫెన్సింగ్ వేయాలని, హెచ్చరిక బోర్డులు పెట్టాలని, కబ్జాదారులపై కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. “లేదంటే ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం సిపిఎం పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతుంది,” అని నరసింహారెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాండురంగారెడ్డి, జార్జ్, శ్రీనివాస్ రెడ్డి, అంజిరెడ్డి, రమణయ్య, కిషోర్, రామచంద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణ రక్షణకు కుక్క నుండి కుక్కకి రక్తం ట్రాన్స్ ఫ్యూజన్

-జిల్లాలో తొలిసారి కోదాడ ప్రాంతీయ పశు వైద్యశాలలో నిర్వహణ -

-ప్రాణాపాయం నుండి గట్టెక్కిన కుక్క పిల్ల -

-కాపాడిన అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పి. పెంటయ్య

కోదాడ : అక్టోబర్ 06 (తెలంగాణ పత్రిక )





కోదాడ మండలం గుడిబండ గ్రామానికి చెందిన ఇర్ల నర్సిరెడ్డి ఒక రెండు మసాల కుక్క పిల్లను పెంచుకుంటున్నాడు. అవగాహన లేమితో 40 రోజులకు వేయించాల్సిన వ్యాధినిరోధక టీకా వేయించకపోవడంతో పార్వో వైరస్ అనే అంటువ్యాధి భారిన పడి వాంతులు రక్తవిరేచనాలతో బాధపడుతూ ఆహారం తీసుకోలేకపోవడం, శరీరం మొత్తం పీక్కుపోయి బొక్కలు బైటకు తేలి నీరసించడంతో వైద్యం కోసం కోదాడ పట్టణం ప్రాంతీయ పశు వైద్యశాలకి తీసుకు వచ్చారు. పరీక్షించిన అసిస్టెంట్ డైరెక్టర్ డా.పి పెంటయ్య వైద్యం మొదలెట్టగా వైరస్ బారిన పడి వాంతులు రక్తవిరేచనాల వలన రక్తహీనత మరియు డీహైడ్రేషన్ కి గురవ్వడంతో నిన్నటినుండి వైద్యం అందిస్తూ గ్లూకోజ్ లు అందిస్తున్నా రెస్పాన్స్ లేకపోగా రక్తహీనత బాగా పెరిగి కుక్కపిల్ల అడ్డంపడి లేవలేకపోవడం, శరీరం బిగదీసుకుపోయి ప్రాణాపాయ స్థితిలోకి వెళ్లడంతో అత్యవసరంగా రక్తం ఎక్కిస్తే తప్పితే ప్రాణాలు దక్కేఅవకాశం లేని పరిస్థితి వచ్చింది.కానీ ఇంతవరకు జిల్లాలో అలా రక్తం ఎక్కించిన దాఖలాలు కానీ అందుకు కావల్సిన పరికరాలు కానీ అందుబాటులో లేవు. కనీసం రక్తం సేకరించడానికి కావాల్సిన బ్యాగ్స్ కూడా స్థానిక మార్కెట్ లో అందుబాటులో లేకపోవడం స్థానిక బ్లడ్ బ్యాంక్ కి రక్తం సేకరించే ఖాళీ బ్యాగ్ కోసం లేఖరాసినా ఫలితం లేకపోవడంతో పట్టణంలోని ఒక రక్త పరీక్షకేంద్రంలో రక్తపరీక్షల కోసం వాడే చిన్న గొట్టాలను తెప్పించి ఆరోగ్యంగా ఉన్న రెండు కుక్కల ద్వారా రక్తం ముందుగా గడ్డకట్టకుండా యాంటికోఆగ్ లెంట్ ఉన్న గొట్టాల్లోకి తీసుకొని తదుపరి గొట్టాలనుండి ఖాళీచేసిన సెలైన్ సీసాలోకి లోడ్ చేసి సెలైన్ పైప్ ద్వారా కుక్క పిల్లకి రక్తం ఎక్కించి విజయవంతంగా కుక్క పిల్ల ప్రాణాల్ని కాపాడారు.చికిత్స అనంతరం కుక్క పిల్ల కొంచెం ఉత్సాహంగా లేచి తిరుగుతూ ఇంటికి వెళ్లాక ఆహారం తీసుకుంటూ అనారోగ్యం నుండి కుదుట పడుతుంది. కుక్కలు ప్రాణాంతక అంటు వ్యాధులకు గురికాకుండా చిన్నప్పటినుండి సకాలంలో వ్యాధినిరోధక టీకాలు నట్టల నివారణ మందులు ఇప్పించాలని అసిస్టెంట్ డైరెక్టర్ సూచించారు. చికిత్సా కార్యక్రమములో సిబ్బంది చంద్రకళ అఖిల్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# వర్ష వాస్ ముగింపు కార్యక్రమానికి మంత్రి రాక

వాంకిడి అక్టోబర్ 6 (తెలంగాణ పత్రిక):-



వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో అక్టోబర్ 7 మంగళవారం నిర్వహించనున్న 34వ వర్ష వాస్ ముగింపు కార్యక్రమానికి రాష్ట్ర బొగ్గుగనులు మరియు కార్మికశాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా హాజరవుతారని భారతీయ బౌద్ధ మహాసభ, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు దుర్గం దుర్గాజి, గౌరవ అధ్యక్షులు జయరాం ఉప్రే సోప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రేలు తెలిపారు. మూడు నెలలుగా బుద్ధ అండ్ హిస్ దమ్మ గ్రంథ పఠనం కార్యక్రమం బంతే భరద్వాజ్ నేతృత్వంలో సాగుతోంది. మండల ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఇక సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవాయ్ పై దాడిని బౌద్ధ, అంబేద్కర్ సంఘాలు ఖండించాయి. మత అసహనాన్ని ప్రోత్సహిస్తున్న శక్తులను నిలువరించాలని, న్యాయమూర్తిపై దాడికి పాల్పడిన న్యాయవాదిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, సమాజ అధ్యక్షులు శ్యామ్ రావు లహూజీ దుర్గే, రాజేశ్వర్ ఉప్రే, సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్,ఉప్రే, కార్యదర్శి రోషన్ ఉప్రే మండల అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

# మాదిగల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన పొన్నం ప్రభాకర్

-మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన పొన్నం పై ఎమ్మార్పీఎస్, మండిపాటు.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 6



జగిత్యాల జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్,ఆధ్వర్యంలో పాత్రికేయుల నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు దుమాల గంగారం హాజరై మాట్లాడుతూ నిన్న హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ లో జరిగిన పాత్రికేయుల సమావేశం లో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మాదిగల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా సహచర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ని కించపరిచే విధంగా మాట్లాడడాన్ని ఖండించారు. 24గంటల్లో బహిరంగ క్షమాపణ చెప్పకుంటే పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో పొన్నం దిష్టిబొమ్మను దహనం చేసి తన కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. మాదిగలకు, డబ్బులు, పదవుల కన్నా ఆత్మగౌరవమే ముఖ్యమని ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే పొన్నం ప్రభాకర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపల్లి లక్ష్మణ్, జిల్లా నాయకులు నక్క సతీష్ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లే అనిల్, నియోజకవర్గ ఇన్చార్జ్ బొల్లారం దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చోడ మండల కేంద్రంలోని టీచర్స్ కాలనీలో చోరీ...

-తాళం వేసిన ఇళ్లలో 17తులల బంగారం,

-రూ.2.20 లక్షల నగదు చోరీకి

-ఇచ్చోడ ప్రజలను ఉలిక్కిపడేలా చేసింది..

తెలంగాణ పత్రిక- బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-06:-



అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రం లోని టీచర్స్ కాలనీలో జరిగింది. దసరా సెలవులు రావడంతో అదే కాలనీకి చెందిన గేడం చంద్రకాంత్, దమ్మపల్ ఇళ్లకు తాళం వేసి తమ సొంత గ్రామానికి వెళ్లారు. దసరా సెలవులు ముగించుకొని తిరిగి ఇచ్చోడకు ప్రయాణమయ్యారు. కాగా సోమవారం ఉదయం ఇళ్లకు చేరుకొని చూడగా ఇంటి తాళం విరగొట్టి ఇంట్లో చొరబడి ఇల్లంతా చంద్రమందర చేసి ఇంట్లో ఉన్న బంగారం,వెండి నగదు అంతా చోరి జరిగినట్లు గుర్తించి స్థానిక పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించి... జరిగిందంతా పోలీసులకు వెల్లడించడంతో పోలీస్ వారు సమాచారం అందడంతో. ఘటనా స్థలానికి చేరుకున్న తనిఖీ చేసి స్పెషల్ టీం పోలీసులను రంగంలోకి దింపడం జరిగింది.. ఇక పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది..

# సమగ్ర కుటుంబ సర్వేను పక్కనబెట్టి రిజర్వేషన్ కేటాయించడం ప్రజాస్వామ్యానికి అవమానం

తెలంగాణ పత్రిక- బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-అక్టోబర్ 06:-

ఎన్ హెచ్ ఆర్ సి అదిలాబాద్ జిల్లా వైస్ చైర్మన్ రాథోడ్ సందీప్ హెచ్చరిక మేము బీసీ రిజర్వేషన్‌కి వ్యతిరేకం కాదు. కానీ, బీసీ జనాభా లేని గ్రామాల్లో బీసీ రిజర్వేషన్ కేటాయించడం ప్రభుత్వం చేసిన తీవ్రమైన పొరపాటు. ఈ తప్పును తక్షణమే సరిదిద్దుకోవాలని, లేకపోతే ప్రజల ఆగ్రహానికి గురవుతారని హెచ్చరిస్తున్నాము. ప్రభుత్వం పెద్ద ఎత్తున సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించింది. ప్రతి కుటుంబం వివరాలు సేకరించి, ఏ కులానికి చెందినవారు ఎంతమంది ఉన్నారు, ఎక్కడ ఎస్టీ, ఎస్సీ, బీసీ జనాభా ఎక్కువగా ఉంది అనే పూర్తి సమాచారం సేకరించింది. ఆ సర్వే లక్ష్యం ప్రజలకు న్యాయం చేసే రిజర్వేషన్ విధానం తీసుకురావడమే. కానీ ఇప్పుడు ఆ సర్వే ఫలితాలను పక్కనబెట్టి, 2011 జనాభా లెక్కల ఆధారంగా రిజర్వేషన్ కేటాయించడం ప్రజల నమ్మకాన్ని మోసం చేయడమే. పాత గణాంకాలు నేటి వాస్తవ పరిస్థితులకు సరిపోవు.



ఉదాహరణకు, చాలా గ్రామాల్లో ఎస్టీ జనాభా అధికంగా ఉన్నా, బీసీ రిజర్వేషన్ కేటాయించడం ప్రజల హక్కులను దోచుకోవడమే. ప్రభుత్వం నిజంగా సమగ్ర కుటుంబ సర్వేను గౌరవిస్తే, అదే సర్వే ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వాలి. లేకపోతే సర్వే నిర్వహణకు వెచ్చించిన కోట్ల రూపాయల ప్రజా డబ్బు వృథా అయిందని ప్రజలు భావిస్తారు. ఇది కేవలం రిజర్వేషన్ అంశం కాదు ు ఇది రాజ్యాంగం గౌరవం, ప్రజల న్యాయం, ప్రజాస్వామ్య నిబద్ధతకు సంబంధించిన విషయం. ప్రభుత్వం ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించి: . సమగ్ర కుటుంబ సర్వే ఆధారంగా మాత్రమే రిజర్వేషన్లు తిరిగి పునర్విమర్శించాలి. . బీసీ జనాభా లేని గ్రామాల్లో బీసీ రిజర్వేషన్ తక్షణమే రద్దు చేయాలి. . ఎస్టీ జనాభా అధికంగా ఉన్న గ్రామాలకు తగిన రిజర్వేషన్ ఇవ్వాలి. . మొత్తం రిజర్వేషన్ కేటాయింపు ప్రక్రియను పారదర్శకంగా ప్రజల ముందుంచాలి. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలంటే ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలి. లేకపోతే రానున్న రోజుల్లో ఈ తప్పు ప్రజా ఉద్యమానికి దారితీయడం ఖాయం. – రాథోడ్ సందీప్ వైస్ చైర్మన్, జాతీయ మానవ హక్కుల కమిటీ ( ఎన్ హెచ్ ఆర్ సి ) అదిలాబాద్ జిల్లా

# అమృత మంజరి - అంకురం 2 “తన ప్రేమగల చేతుల నైపుణ్యం” పుస్తక ఆవిష్కరణ

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 6 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం : అఖిల ప్రపంచ స్తుతి ధ్యాన నిలయం మనుజ్యోతి ఆశ్రమ ఆధ్వర్యంలో శ్రీమన్నారాయణ శ్రీలహరికృష్ణ దివ్య సముఖమున ఒకే దేవుడు , ఒకే దేశము ! అనే చైతన్యం తో రూపొందించిన అమృత మంజరి – అంకురం 2 “తన ప్రేమగల చేతుల నైపుణ్యం” పుస్తకమును సత్యసాయి సేవా సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షులు శ్రీ దమ్మల పాటి సుధాకర రావు , అచలగురు గీతా మందిర్ ఖమ్మం జిల్లా ప్రసిడెంట్ అచలానంద అహ్మద్ అబ్బాస్ , ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ , ఖమ్మం జిల్లా అధ్యక్షులు మరియు స్టేట్ సెక్రటరీ శ్రీ లతీఫ్ షేక్ , రిటైర్డ్ అసిస్టెంట్ ఇరిగేషన్ ఇంజనీర్ శ్రీ నిత్య నిర్మలానంద డా”శ్రీ సెలువోజు చంద్రమౌళి రాజయోగి , సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ట్రాఫిక్ పోలీస్ ఖమ్మం బెల్లం సత్యనారాయణ , సత్యసాయి సేవా




సమితి ఖమ్మం జిల్లా కన్వీనియర్ ఆలస్యం నరసింహారావు మరియు ఇతర సాహితీ వేత్తలు పాల్గొని ఆవిష్కరించడం జరిగింది . రాయప్రోలు సుబ్రమణ్య శర్మ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ గ్రంథం యొక్క ముఖ్య ఉద్దేశం జాతి , కుల , మత, వర్ణ అనే విభేదాలు లేకుండా మానవ మనగడ (అందరూ) అంతా ఏకమై సృష్టిని కాకుండా



సృష్టికర్తను పూజించాలి . మతము మార్చుకొనుట కాదు , మనస్సు మార్చుకొనుటయే ముఖ్యము అని అన్నారు . ఈ కార్యక్రమంలో మనుజ్యోతి ఆశ్రమ ఖమ్మం భక్త బృందం అయినటువంటి ఏం. శ్రీనివాస్ , ఎం నాగేశ్వరావు , జి రామకృష్ణ , కే శ్రీనివాస్ , కే అర్జున్ , కే హర్షిత్ , పి వెంకట్ తదితరులు పాల్గొన్నారు .

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేయాలి

-బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి

చిట్యాల, తెలంగాణ పత్రిక:

మండలంలో సోమవారంరోజు భారతీయ జనతా పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి,జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిషిధర్ రెడ్డి ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఉద్దేశించి చందుపట్ల కీర్తి రెడ్డి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామపంచాయతీలో బీజేపీ జెండా ఎగురవేయాలనే లక్ష్యంతో ప్రతి కార్యకర్త కట్టుబడి పని చేయాలనీ . జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచులు, వార్డు సభ్యుల స్థాయిలో అధిక సంఖ్యలో బీజేపీ అభ్యర్థులు గెలవడం ద్వారా గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు బీజేపీ బలమైన పునాది ఏర్పడుతుందని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు పేద మరియు మధ్యతరగతి ప్రజలకు ఆశాకిరణంగా నిలుస్తున్నాయని తెలిపారు. ఉజ్వల యోజన, ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన, జన ధన్, ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలు కోట్లాది కుటుంబాలకు లబ్ధి చేకూర్చాయని, ఈ కార్యక్రమాలను ప్రజలకు వివరించడం ప్రతి కార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజల్లో బీజేపీ ప్రభుత్వంపై నమ్మకం పెరగడానికి కార్యకర్తలే మూలం. గ్రామ



స్థాయి నుంచి బూత్ స్థాయివరకు బీజేపీ బలపాటును విస్తరించాలి. ప్రతి గ్రామంలో బీజేపీ పతాకం ఎగురుతూ ఉండేలా కృషి చేస్తే మాత్రమే తెలంగాణలో పార్టీ బలపడుతుందని ఆమె ఉత్సాహపరిచారు అనంతరం జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషిధర్ రెడ్డి మాట్లాడుతూ,భారతీయ జనతా పార్టీ ఈ రోజు దేశవ్యాప్తంగా ప్రజల మన్ననలు పొందుతోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి మార్గంలో దూసుకుపోతోంది. తెలంగాణలో కూడా బీజేపీ పట్ల ప్రజల్లో విశ్వాసం పెరుగుతోంది. ప్రతి కార్యకర్త ఈ విశ్వాసాన్ని మరింత బలపరచాలని అన్నారు.గ్రామ స్థాయిలో కార్యకర్తలే పార్టీకి మూలధనం. మీ కృషి వల్లే పార్టీ బలపడుతుంది. ప్రతి బూత్ స్థాయిలో బీజేపీ బలం పెరగాలని, స్థానిక ఎన్నికల్లో ప్రతి గ్రామంలో బీజేపీ గెలుపు పతాకం ఎగురవేయడం



మనందరి లక్ష్యంగా ఉండాలని అన్నారు.తెలంగాణలో బీజేపీ వేగంగా విస్తరిస్తోందని, ప్రతి మండలంలో పార్టీ శక్తిని పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నామని తెలిపారు. మోదీ గారి సంకల్పాలు గ్రామస్థాయికి చేరాలంటే మనం అందరం ఒక జట్టుగా పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ లింగంపల్లి ప్రసాద్ రావు , జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు తీగల జగ్గయ్య , బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సయ్యద్ గలీఫ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గొర్రె శశి జిల్లా కార్యదర్శి సుధా గాని శ్రీనివాస్ గౌడ్ మండల ప్రధాన కార్యదర్శిలు మైదాం శ్రీకాంత్ రావుల రాకేష్ జిల్లా నాయకులు మండల నాయకులు వివిధ మోర్చాల అధ్యక్షులు కార్యదర్శులు శక్తి కేంద్ర ఇన్చార్జిలు బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

-కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

ఉమ్మడి నిజామాబాద్ బ్యూరో, అక్టోబర్ 06, (తెలంగాణ పత్రిక)

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి కార్యక్రమం ద్వారా రైతులు సకాలంలో తమ భూ సంబంధిత సమస్యలను పరిష్కరించుకునేలా చొరవ చూపాలని, దరఖాస్తుల పరిశీలనలో జాప్యానికి తావు లేకుండా వెంటదివెంట అర్జీలను పరిష్కరించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. సోమవారం ఆయన వర్ని తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. తహసిల్దార్, ఇతర సిబ్బందితో భూభారతి అమలుపై సమీక్ష జరిపారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు, ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి, ఎంత మందికి నోటీసులు ఇచ్చారు, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా తదితర వివరాలను



అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయి పరిశీలనలో ఒకింత జాప్యం జరుగుతుండడాన్ని గమనించిన కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. రెండు నెలలుగా దరఖాస్తులు పెండింగ్ లో ఉండడానికి గల కారణాలు ఏమిటని ప్రశ్నించారు. నిర్ణీత గడువు లోపు అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. దరఖాస్తులు తిరస్కరణ అయితే,



అందుకు గల కారణాలు స్పష్టంగా పేర్కొనాలని సూచించారు. సాదా బైనామా, పీఓటీ లకు సంబంధించిన అప్లికేషన్ లను క్షుణ్ణంగా పరిశీలన జరపాలని, వెంట వెంటనే నోటీసులు జారీ చేస్తూ, క్షేత్రస్థాయిలో వెరిఫికేషన్ నిర్వహించాలని అన్నారు. భూభారతి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అర్జీల పరిష్కారంలో జాప్యం జరుగకుండా రోజువారీగా దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షిస్తూ, వేగవంతంగా వాటిని పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

# నామినేషన్ పత్రాల అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్




జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 6

స్థానిక ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో పోటీచేసే అభ్యర్థుల నామినేషన్ పత్రాలకు సంబంధించిన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జగిత్యాల కేంద్రంలోని ఎస్ కె ఎన్ ఆర్ డిగ్రీ కాలేజ్ లో పోటీ చేయు అభ్యర్థులకు నామినేషన్ పత్రాలకు సంబంధించి ఆర్వో,ఏఆర్వో లకు జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళికి లోబడి స్థానిక ఎన్నికల్లో ఎలాంటి లోటుపాట్లు జరుగకుండా నిబద్ధతతో,క్రమశిక్షణతో ఎన్నికలు నిర్వహించాలని అందుకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. రాజాగౌడ్, సంబంధిత అధికారులు, ఆర్వో,ఏఆర్వో లు పాల్గొన్నారు.

# దేశం కోసం ధర్మం కోసం,నర్సంపేట నియోజకవర్గ హిందూ బంధువుల కోసం మేము ఉన్నాం అంటూ కలిసి నడిచి వస్తున్న ఆర్ఎస్ఎస్ స్వయం సేవకులు



నర్సంపేట అక్టోబర్ 6 తెలంగాణ పత్రిక

దేశమే దైవంగా, సేవే శ్వాసగా, ధర్మమే మార్గంగా భరతమాత సేవ, భారతీయ సంస్కృతి పరిరక్షణకై సాగుతున్న ఆర్ఎస్ఎస్ శతాబ్దగాథ.. భవిష్యత్ తరాలకు స్ఫూర్తి, సమస్త మానవాళికి మార్గదర్శి ,రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) శాతాబ్ది ఉత్సవాలు” భాగంగా జరిగిన విజయదశమి పథ సంచలన్ (రూట్ మార్చ్) లో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి స్వయం సేవకులతో కలిసి పాల్గొనటం జరిగింది

# తెలంగాణ పత్రిక సీ.ఈ. ఓ ని కలిసిన పత్రిక ప్రముఖ విలేకరులు

సిరిసిల్ల ప్రతినిధి, అక్టోబర్ 06, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని సోమవారం తెలంగాణ పత్రిక సీఈఓ వెంకన్న మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం కండువా ప్రసాదంతో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ పత్రిక సీఈఓ మాట్లాడుతూ పత్రిక ని అన్ని విధాలుగా ముందుకు తీసుకెళ్లాలని కోరుతూ పత్రిక కూడా అందరికీ అన్ని విధాలుగా సహాయ సహకారాలు మరియు అండదండలు కూడా పత్రిక అందిస్తుందని విలేకరులందరికీ తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాపర్ శ్రీనాథ్ రావు, వేములవాడ టౌన్ రిపోర్టర్ సంజీవ్, ఆర్సి ఇంచార్జ్ రమేష్ రెడ్డి ఉన్నారు.

# పతాధికారుల సమావేశం

సత్తుపల్లి, అక్టోబర్ 06 (తెలంగాణ పత్రిక)



బి.జె.ఎం.ఎస్ జాతీయ అధ్యక్షులు శాంత్ ప్రకాష్ జాటవ్ ఆదేశాల మేరకు భారతీయ జనతా మజ్దూర్ సంఘ్ ప్రధాన కార్యాలయం నందు సోమవారం పతాధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం జాతీయ కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ ఇన్చార్జ్ మద్దిశెట్టి సామేలు , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు నాలి మధుసూధన్, తెలంగాణ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశం లో బి.జె.ఎం.ఎస్ భవిష్యత్తు కార్యాచరణ పై చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గాల నియామకాలు చేయటం జరిగింది. ఏలూరు జిల్లా అధ్యక్షులు గా రంగు మాధవాచారి, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులుగా సాయి మణికంఠ బాలాజీ ని నియమించి వారికి దిశా నిర్దేశం చేయటం జరిగింది.

## నవరాత్రులు పురస్కరించుకొని ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న

-కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఏడవల్లి కృష్ణ



కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 6 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని, పాల్వంచ మండల కేంద్రంలోని, సీతారాంపట్నం గ్రామంలో నవరాత్రులు పురస్కరించుకొని,ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నదాన కార్యక్రమము ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ,రాష్ట్ర నాయకులు ఏడవల్లి కృష్ణ, కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలు, అష్ట శ్వర్యాలతో, సుఖ సంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని, ఆ దేవాది దేవున్ని వేడుకొని పూజలు నిర్వహించారు, ఈ కార్యక్రమములో పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు,కట్ట సోమయ్య,చారి,రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ సీఐ జన్మదిన సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కు అవసరమైన వస్తువులు ఏర్పాటు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ అక్టోబర్ 6 ( తెలంగాణ పత్రిక )

ఉప్పల్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ భాస్కర్ జన్మదిన సందర్భంగా ఓనపాకల గ్రూప్‌కు చెందిన సాకేత్ ఓనపాకల విద్యార్థులు సిబ్బందికి మద్దతుగా హైదరాబాద్‌లోని ఉప్పల్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (ZPHS)కి అవసరమైన వస్తువులను ఉదారంగా విరాళంగా ఇచ్చారు అక్టోబర్ 6 2025న ఇచ్చిన విరాళంలో ఇవి ఉన్నాయి నోటీసుబోర్డు వైట్ బోర్డ్ మూడు సీట్ల కుర్చీ వేడి – చల్లటి నీటి డిస్పెన్సర్‌లతో కూడిన రిఫ్రిజిరేటర్ వాటర్ క్యాన్‌లు స్కూల్ అలారం / కాలింగ్ బెల్ సిస్టమ్ స్కూల్ స్టేషనరీ కాలిక్యులేటర్లు డస్ట్‌బిన్‌లువాలీబాల్‌లు వాలీబాల్ నెట్‌లు

## ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన లారీ..



పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ 6 ( తెలంగాణ పత్రిక )

ద్విచక్ర వాహనాన్ని ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన సోమవారంపెద్దపల్లి జిల్లా చీకురాయి రోడ్డు రహదారి పై చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పెద్దపల్లి సుభాష్ నగర్ చెందిన మహమ్మద్ సిరాజ్ కు లోడుతో వెళ్తున్న లారీ డికొట్టడంతో సిరాజ్ కు తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు 108 అంబులెన్స్ లో ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. ఈ సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ పరామర్శలు

సత్తుపల్లి, అక్టోబర్ 06 (తెలంగాణ పత్రిక)



సత్తుపల్లి పట్టణ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గంగిశెట్టి ప్రసాద్ ఇటీవల అనారోగ్య పాలు కాగా సోమవారం సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ వారి నివాసంలో పరామర్శించారు. అలాగే సత్తుపల్లి పట్టణానికి చెందిన గుండు ఉమామహేశ్వరరావు కి ఇటీవల హార్ట్ సర్జరీ జరగగా వారి నివాసంలో వారిని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు,సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ నాయుకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

# జూబ్లీహిల్స్ ఎన్నికల్లో జిల్లా కాంగ్రెస్ నేతలకు కీలక బాధ్యతలు

ఉమ్మడి నిజామాబాద్ బ్యూరో, అక్టోబర్ 06, (తెలంగాణ పత్రిక)

త్వరలో జరగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను అధికార కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా భావిస్తుంది. ఎలాగైనా ఈ సీటును గెలుచుకునేందుకు తీవ్ర స్థాయిలో కసరత్తు చేపట్టింది. హైదరాబాద్ లోని పలు ప్రాంతాలలో రాజకీయ పలుకుబడి ఉన్న నిజామాబాద్ జిల్లా నేతలకు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలకు కీలక బాధ్యతలు అప్పగించారు. నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి తో పాటు, అన్వేష్ రెడ్డి, నగర కాంగ్రెస్ అధ్యక్షులు, నుడా చైర్మన్ కేశ వేణు, మరో సీనియర్ కాంగ్రెస్ నేత తాహెర్ బిన్ హందాన్ లకు ఉప ఎన్నికల ప్రచార బాధ్యతలను అప్పగించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని సోమాజిగూడ, బోరబండ, రహత్ నగర్ తదితర ప్రాంతాలలో ఈ నలుగురు నాయకులను ఇంచార్జ్ లుగా పార్టీ ఐ కమాండ్ నియమించింది. దీంతో ఈ నలుగురు హైదరాబాద్ లో తమకు అప్పగించిన ప్రాంతాల్లో మకాం వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తరఫున ప్రచార బాధ్యతలను నిర్వర్తించనున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఖరారు



కాకపోవడంతో నియోజకవర్గం లోని ఓట్ల పరిశీలన, తదితర అంశాలపై జిల్లా నాయకులు కసరత్తు చేపట్టారు. ఇప్పటికే పూర్తిస్థాయిలో ఎన్నికలకు సంబంధించిన పూర్తిస్థాయి అవగాహనతో పాటు, ఎన్నికల ప్రచారానికి సంబంధించిన ముందస్తు ప్రణాళికను రూపొందించుకున్నారు. మరో రెండు, మూడు రోజులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ప్రకటించే అవకాశాలు ఉండడంతో ముందుగానే కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై నియోజకవర్గంలో విస్తృతంగా ప్రచారం చేయనున్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని తమకు అప్పగించిన ప్రాంతాలలో కాంగ్రెస్



పార్టీకి భారీ మెజార్టీ వచ్చే విధంగా కార్యచరణ రూపొందించనున్నారు. తమపై ఎంతో నమ్మకంతో పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించేలా పక్క ప్రణాళికతో ముందుకు వెళు తున్నారు. ఆయా ప్రాంతాలలో తమకున్న పరిచయాలతో ఓట్లను ఎక్కువ సంఖ్యలో తమ పార్టీకి వచ్చేలా కృషి చేస్తున్నారు.

# బిజెపి పార్టీ నిర్మల్ జిల్లా ఉపాధ్యక్షులుగా నియమితులైన

-కొంద్ర రాజారెడ్డి కి ఘన సన్మానం

మామడ మండల్ రిపోర్టర్ అక్టోబర్ 6 ( తెలంగాణ పత్రిక)

నిర్మల్ జిల్లా భారతీయ జనతా పార్టీ నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ శుభ సందర్భంలో మామడ మండల పొన్కల్ గ్రామానికి చెందిన కొంద్ర రాజారెడ్డి నిర్మల్ జిల్లా ఉపాధ్యక్షులుగా నియమితులు అయినా శుభ సందర్భంగా భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు సోమవారం రోజున మన కొంద్ర రాజారెడ్డి గారికి మామడ మండల భారతీయ జనతా పార్టీ శాఖ కార్యాలయంలో ఘన సన్మానం





చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నాయకులు బిజెపి మండల అధ్యక్షులు బత్తుల రంజిత్ కుమార్ మండల ఉపాధ్యక్షులు ఏలేటి చిన్నారెడ్డి,శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శులు రమణ రవి కోశాధికారి పందిరి సురేందర్ మార నర్సారెడ్డి నరేందర్ రెడ్డి రాజు



గోవర్ధన్ రెడ్డి అశ్విన్ రెడ్డి భీమ్ రెడ్డి సురేష్, గోవర్ధన్,రాజు,ఆశన్న, పవన్, నరేందర్ రెడ్డి పోతరాజు శ్రీనివాస్ సత్యపాల్ గోవర్ధన్ రాజు సురేష్ మల్లేష్ భాస్కర్ అశ్విన్రెడ్డి రాజేశ్వర్ సచిన్అన్ని గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆగమవుతున్న విద్యావ్యవస్థ

-బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత - నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ...

నర్సంపేట అక్టోబర్ 6 తెలంగాణ పత్రిక

విద్యాశాఖ మంత్రిగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో చదువులకు దూరం అవుతున్న పేద, మధ్యతరగతి పిల్లలు..బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులకు చదువు చెప్పలేమని చేతులెత్తేసినా గురుకులాలు,పాఠశాలలు,కళాశాలలు,యూనివర్సిటీలు,ప్రతిభ కలిగిన లక్షలాది మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనార్టీ పేద మధ్యతరగతి పిల్లలకు చదువును దూరం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పేద విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించకుండా బడా కాంట్రాక్టర్లకు నిధులు విడుదల చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం...కమిషన్ల కోసం బడా కాంట్రాక్టర్లకు బిల్లులను చెల్లిస్తూ పేద విద్యార్థుల ఫీజు బకాయిలను నిలిపివేస్తున్నారు...ప్రభుత్వ ,ప్రైవేటు విద్యాసంస్థలలో చదువుతున్న పేద, మధ్య తరగతి పిల్లల ఫీజు రియంబర్స్మెంట్ భాఖయిలు చెల్లించకపోవడంతో తెలంగాణలో నిత్యం పాంశాలలు, కళాశాలలు బందును పాటిస్తున్నారు, పేద



విద్యార్థుల విద్యా సంక్షేమాన్ని గాలికి వదిలేసినా ప్రభుత్వంఫీజు రియంబర్స్మెంట్ బెస్ట్ అవైలబుల్ స్కీమ్ ,జ్యోతిబా పూలే గురుకుల ,లాంటి పథకాలను నిలిపివేసే కుట్రచేస్తుంది, దీనితో విద్య సంవత్సరాన్ని కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. కోట్లాది రూపాయల ఫీజు రీయింబర్స్మెంట్ బాకీ ఉండడంతో కళాశాలలో పనిచేస్తున్న నిరుద్యోగ అధ్యాపకుల ,ఉద్యోగుల జీవితాలు రోడ్డున పడాల్సి వస్తుంది, గత రెండు సంవత్సరాలుగా ఒక్కరూ పాయ్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయి కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించ లేదు, ప్రైవేటు మేనేజ్మెంట్ అప్పులు తీసుకువచ్చి పాఠశాలలను, కళాశాలలను నడిపించ లేక పోవడంతో దాని ప్రభావం చదువుకునే విద్యార్థుల పైన పడుతుంది. సాఫీగా జరగవలసిన విద్యా సంవత్సరం కుంటు బడుతుంది సిలబస్ లు ఆగిపోతున్నవి, తల్లిదండ్రులు ఫీజు కట్టకపోవడంతో విద్యార్థులు మానసిక వేదనకు గురి అవుతున్నారు, దసరా సెలవులకు వచ్చిన పాఠశాల విద్యార్థులను తిరిగి మళ్లీ పాఠశాలకు రాకూడదని విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాల యాజమాన్యం లేఖలు రాస్తున్నారు.వేలాది మంది విద్యార్థులు పాఠశాలలకు వెళ్లలేక ఇంటికే పరిమితమవు తున్నారు.ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల యాజమాన్యం ఎన్నిసార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన ప్రభుత్వంలో ఎలాంటి చలణం కనబడుటలేదు ,తెలంగాణలో ఇంటర్, డిగ్రీ, పిజి, బీటెక్ మరియు ఇతర కోర్సులలో చదువుతున్న లక్షలాది మంది విద్యార్థులు భవిష్యత్తు అగమ్యగోచరంగా మారునుంది.ప్రభుత్వ గురుకులాలలో చదువుతున్న విద్యార్థుల కు సరియైన సదుపాయాలు కల్పించడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం ,ప్రైవేట్ విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ కూడా చెల్లించకుండా , ప్రభుత్వ ప్రైవేటు విద్యా వ్యవస్థను నాశనం చేస్తుంది.

# అబ్రాడ్ ఎడ్యుకేషన్ లోన్స్ కన్సల్టేషన్ ఆఫీస్ ను ప్రారంభించిన

-బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి

నర్సంపేట అక్టోబర్ 6 తెలంగాణ పత్రిక

డీకే పి ఈ డి యు సర్వీసెస్ అబ్రాడ్ ఎడ్యుకేషన్ లోన్స్ కన్సల్టెన్సీ ఆఫీస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి ,పొనకల్ గ్రామానికి చెందిన కలకోటి శివకుమార్ కలకోటి వీరాచారి కన్సల్టెన్స అబ్రాడ్ ఎడ్యుకేషనల్ లోన్స్ ఆఫీసు ప్రారంభించడం జరిగింది .ఈ కార్యక్రమంలో దుగ్గొండి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్లు చెన్నూరి కిరణ్ రెడ్డి ఒలిగే నర్సింగరావు ఇంగోలి రాజేశ్వరరావు డైరెక్టర్ ధంజా నాయక్ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి పొదిల నరేష్ బ్లాక్ యూత్



అధ్యక్షులు బొమ్మనేని భరత్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ డ్యాగం శివాజి మండల యూత్ అధ్యక్షులు కొత్తకొండ రవి వర్మ క్లస్టర్ ఇంచార్జ్ హెడేల్లి శ్రీనివాస్ రెడ్డి మండల నాయకులు పొగాకు వెంకటేశ్వర్లు



అజ్మీర తిరుపతి కొత్తపెల్లి తిరుపతి బండారి ప్రకాష్ మండల యూత్ నాయకులు కొలుగూరి సుమంత్ గాండ్ల ప్రతీష్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలి

-పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

దేవరుప్పుల, అక్టోబర్ 6 (తెలంగాణ పత్రిక):



స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తన సత్తా చాటాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని కాశవాడలో బి ఆర్ ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో పెద్ద ఎత్తున సుమారు 30 కుటుంబాలు చేరారు. ఈ సందర్భంగా చేరిన వారందరికీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల మద్దతుతో కాంగ్రెస్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అభివృద్ధి, సంక్షేమం, ప్రజల హక్కుల పరిరక్షణ కోసం కృషి చేసేది ఒక్క పార్టీ కాంగ్రెస్ మాత్రమే అని ఆమె అన్నారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పని చేసే నాయకత్వం కాంగ్రెస్‌దే అని పేర్కొన్నారు. ప్రతి గ్రామం, ప్రతి కుటుంబం కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలితాలు అందుకోవాలంటే కార్యకర్తలు గ్రామస్థాయిలో మరింత చురుకుగా ఉండాలన్నారు. కార్యక్రమంలో విజయ డైరీ జిల్లా అధ్యక్షుడు కాసారపు ధర్మారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు నల్ల శ్రీరాములు, మండల యూత్ అధ్యక్షులు పులిగిల్ల వెంకన్న, నాయకులు తోటకూరి పాండు కృష్ణ, బోనగిరి యాకస్వామి, రామచంద్రు నాయక్, గంగరాజు, దేవరుప్పుల మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామంలో కాంగ్రెస్‌లో చేరికతో పార్టీకి కొత్త ఊపు లభించిందని స్థానిక నాయకులు తెలిపారు.

# పకడ్బందీగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు చర్యలు

-వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

-వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై హనుమకొండ, వరంగల్, జనగామ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద, రిజ్వాన్ భాషా షేక్, జిల్లా అధికారులతో కలసి అధికారులతో పోలీస్ కమిషనర్ సమీక్షా సమావేశం

ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 6 తెలంగాణ పత్రిక





వరంగల్: స్థానిక సంస్థల ఎన్నికలను వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపడుతునట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అన్నారు.సోమవారం హనుమకొండ లోని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై వరంగల్, హనుమకొండ, జనగామ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, స్నేహ శబరీష్, రిజ్వాన్ బాషా షేక్, డిసిపిలు, ఏసీపిలు, జిల్లాల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు చేస్తున్న ఏర్పాట్లు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపు, చెక్ పోస్టుల ఏర్పాటు, బందోబస్తు, స్ట్రాంగ్ రూమ్ నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలు, ఎన్నికలకు సంబంధించిన వివిధ అంశాలపై పోలీస్ కమిషనర్, కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, డీసీపీలు, జిల్లా పంచాయతీ అధికారులు, జడ్పీ సీఈవోలు, ఆర్డీవోలు, ఏసీపిలతో సమీక్షించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ హనుమకొండ వరంగల్ జనగామ జిల్లాల్లో స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. పోలీస్ కమిషనరేట్ పరిధిలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించామని పేర్కొన్నారు. గత ఎన్నికల నిర్వహణలో అనుసరించిన విధానం, నమోదైన కేసులపై పరిశీలన చేయాలని అధికారులకు, ఏసీపిలకు కమిషనర్ సూచించారు. రూట్ లు, జోన్ల వారిగా మ్యాపులను సిద్ధం చేయాలన్నారు. జిల్లాల సరిహద్దుల్లో చెక్ పోస్టు లను, ఎస్ఎస్టీ బృందాలను ఏర్పాటు చేసి డబ్బు, మద్యం తరలకుండా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. సమీక్షా సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి చర్చించిన అంశాలలో పోలీస్ శాఖ తరపున చేయాల్సిన అన్ని చర్యలు చేపడతామన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. రూట్ మ్యాపులను ఎంపీడీవో లు, తహసీల్దార్లు, పోలీస్ అధికారులు సమన్వయంతో సిద్ధం చేయాలన్నారు. జిల్లాలో ఉన్న రెండు రెవెన్యూ డివిజన్ల వారీగా కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. చెక్ పోస్ట్, ఎస్ఎస్ టి బృందాలు తనిఖీలు చేపట్టే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఎంపిటిసి, సర్పంచ్ ఎన్నికల నిర్వహణకు నియమించు సిబ్బంది, పోలింగ్ కేంద్రాల, రూట్ ల ఏర్పాటు పక్కాగా జరగాలని అధికారులను ఆదేశించారు. జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అధికారులు సమస్యాత్మక, సున్నితమైన ప్రాంతాలలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించే విధంగా తీసుకోవాల్సిన చర్యలపై దృష్టి సారించాలన్నారు. మండల స్థాయిలో సజావుగా ఎన్నికల నిర్వహణపై సమీక్ష చేసుకోవాలన్నారు. ఎన్నికల నిర్వహణకు అంత సిద్ధంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో డిసిపిలు అంకిత్ కుమార్, రాజమహేంద్ర నాయక్, హనుమకొండ, వరంగల్ జిల్లాల అదనపు కలెక్టర్లు వెంకట్ రెడ్డి సంధ్యారాణి, జడ్పీ సీఈఓ లు రవి, రామ్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారులు కల్పన, లక్ష్మీ రమాకాంత్, సస్వరూప, ఆర్డిఓ ఉమారాణి, ఇతర అధికారులతో పాటు ఏసీపీలు పాల్గొన్నారు.

# జర్నలిస్టుని బెదిరించడం నాయకుడి లక్షణం కాదు

-విలేకరి ఆత్మహత్యాయత్నానికి కారణమైన సీపీఐ జిల్లా కార్యదర్శి పై కేసు నమోదు చేయాలి

-బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 6 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం పత్రిక విలేకరిగా పనిచేస్తున్న చదలవాడ సూరి ఆత్మహత్యయత్నంకు కారకులైన సిపిఐ జిల్లా కార్యదర్శిపై వెంటనే కేసు నమోదు చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు.సోమవారం ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న జర్నలిస్ట్ చదలవాడ సూరి ఆరోగ్య పరిస్థితిని ఆసుపత్రికి వెళ్లి అడిగి తెలుసుకున్నారు.ప్రజాస్వామ్యంలో పత్రిక జర్నలిస్టుల స్వేచ్ఛను,అనగతొక్కాలని చూస్తే సహించేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.సిపిఐ జిల్లా కార్యదర్శిపై పోలీసులకు ఫిర్యాదు చేసిన కేసు నమోదు చేయకపోవడం బాధాకరమన్నారు.ఇప్పటికైనా ఒక జర్నలిస్టు ఆత్మహత్యయత్నానికి కారకుడైన సిపిఐ జిల్లా నాయకుడిపై పోలీసులు వెంటనే చట్టపరంగా కేసులు నమోదు చేయాలని కోరారు.ఈవిషయంపై అధికారులు స్పందించి చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి,లక్ష్మీదేవిపల్లి మండలాల అధ్యక్షులు బలగం శ్రీధర్,మాలోత్ గాంధీ,గొడుగు శ్రీదర్ మాడ కృష్ణారెడ్డి టౌన్ జనరల్ సెక్రెటరీ ఆగుళ్ల వీరేశలింగం వెంకన్నతదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ కంఠమేశ్వరస్వామి బోనాల పండుగ

నర్సంపేట అక్టోబర్ 6 తెలంగాణ పత్రిక



నర్సంపేట పట్టణంలో శ్రీ శ్రీ శ్రీ కంఠమహేశ్వర స్వామి బోనాలు సోమవారం గౌడ కులస్తులు వైభవంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్ మాట్లాడుతూ కంఠ మేశ్వరుని ఉత్సవాలు మూడో రోజు గటం కుండ, సార కోళ్ల పెద్ద మనిషి బోనాలతో పాటు కౌండిన్యుల గోత్రం కలిగిన ప్రతి ఒక్కరూ ఇంటి నుండి బోనం లో పాలు, చక్కర వేసి తయారు చేసి కంఠమహేశ్వర స్వామి ఆలయానికి చప్పుల మధ్య ఇంటింటి నుంచి తరలివచ్చారు. ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. గౌడ్ లు తమ కుటుంబ సభ్యులను చల్లంగా చూడాలని ఆ దేవుడిని ప్రార్థించారు. అంతా ముందు పట్టణంలోని పలు వీధులలో పూజారులచే పలు విన్యాసాలు నిర్వహించారు. పట్టణంలోని గౌడులు ప్రతి ఇంటి నుంచి బోనాలతో కొత్త వస్త్రాలను ధరించి మంగళహారతులతో తరలివచ్చి పూజలను నిర్వహించారు. పట్టణంలోని గౌడ సంఘం అధ్యక్షుడు కోలా వెంకటేశ్వర్లు గౌడ్, కార్యదర్శి మద్దెల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ పూజలను నిర్వహించారు. ఆలయ కమిటీ భక్తుల సౌకర్యం కోసం పలు ఏర్పాట్లను చేసింది.ఈ కార్యక్రమం లో ఉపాధ్యక్షులు గాదగొని సాంబయ్య గౌడ్, ఆర్థిక కార్యదర్శులు నాతి సధానందం గౌడ్, గిరగాని కిరణ్ గౌడ్, డైరెక్టర్స్ తాళ్ళ పెల్లి శ్రీనివాస్ గౌడ్, మొగల గాని సురేష్ గౌడ్, వేముల కృష్ణ గౌడ్, గిరగాని రమేష్ గౌడ్, నాగేల్లి ప్రమోద్ గౌడ్, చుక్క రవి గౌడ్, బొట్టు పెద్దమనిషి కొయ్యడి కొమురయ్య గౌడ్, సారుకోల పెద్దమనిషి గిరగాని చంద్రమౌళి గౌడ్, మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్, డివిజన్ అధ్యక్షులు కందుల శ్రీనివాస్ గౌడ్, జిల్లా కార్యదర్శులు గంధసిరి సాంమ్రాజ్యం గౌడ్, గోపగాని శోభన్ గౌడ్,మాజీ మున్సిపల్ చైర్మన్ నాగేల్లి వెంకట నారాయణ గౌడ్, మాజీ కౌన్సిలర్ వేముల సాంబయ్య గౌడ్, గౌడ వెల్ఫేర్ అధ్యక్షులు గండి లింగయ్య గౌడ్, బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు సోల్తి సారయ్య గౌడ్ ,మాజీ అధ్యక్షులు ఐలు సమ్మయ్య గౌడ్, చుక్క కనుకయ్య గౌడ్, గిరగాని సాంబయ్య గౌడ్ గండి రాము గౌడ్, కక్కెర్ల అశోక్ గౌడ్, గంధం చంద్రమౌళి గౌడ్, తాళ్ళ పెళ్ళి చంద్రమౌళి గౌడ్, కొయ్యడి సంపత్ గౌడ్, రామగోని సుధాకర్ గౌడ్, ఊడుగుల శ్రీనివాస్ గౌడ్, పంజాల రాజు , వేముల రవి గౌడ్, సీనియర్ రిపోర్టర్స్ కారుపోతుల విజయ్ కుమార్ గౌడ్,బుర్ర వేణు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీ పథకాల బాకీ తీర్చమనాలే

- బాకీ తీర్చాకే ఓట్లు అడగమనండి

- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ 6 ( తెలంగాణ పత్రిక )





అధికారం కోసం ఆరు గ్యారెంటీలు, 420హామీల పేరుతో మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజలకు 22నెలల బాకీ పడిందని, గ్యారెంటీ పథకాల బాకీ తీర్చాలని కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు సోమవారం రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బాకీకార్డును గడపగడపకు అందిస్తూ అవగాహన కల్పించారు. వంద రోజుల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చుతామంటూ 22నెలలైనా ఒక్క హామీ నెరవేర్చకుండా మోసం చేశారన్నారు. వృద్దులకు వికలాంగులకు పించన్‌లు, మహిళలకు రూ.2500లతో పాటు తులం బంగారం ఇలా అనేకం బాకీ పడ్డారని గుర్తు చేశారు. ఆనాడు ఎన్నికల సమయంలో ఇంటింటికి గ్యారెంటీ కార్డులు ఇస్తూ ఇవి ఉంటేనే పథకాలు వర్తిస్తామని నాయకులు ప్రచారం చేశారని, మళ్లీ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను బాకీపై ప్రశ్నించాలని అన్నారు. గ్యారెంటీ కార్డులో ఉన్న పథకాలను అమలు చేయడంతో పాటు 22నెలల బాకీని తీర్చిన తర్వాతనే ఓట్ల కోసం రావాలని నిలదీయాలని ఆయన సూచించారు. కాంగ్రెస్ మాయమాటలు వింటే మరోసారి మోసం పోయి గోసపడుతామని ఆయన ఈ సందర్భంగా ప్రజలకు వివరించారు.

## ఘనంగా గుంతేటి వీరభద్రయ్య జన్మదిన వేడుక



అక్టోబర్ 6 (తెలంగాణ పత్రిక) ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో న్యూస్

ఖమ్మం జిల్లా దళిత ఉద్యమ నాయకులు మాల మహానాడు రాష్ట్ర నాయకులు గుంతేటి వీరభద్రయ్య జన్మదిన వేడుక వారి స్వగృహంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రముఖ పాత్రికేయులు అబ్దుల్ కలాం, మదర్ తెరిసా అవార్డు గ్రహీత డాక్టర్ మోటపోతుల బాబురావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో బాబురావు మాట్లాడుతూ దళితుల కోసం అహర్నిశలు తమ జీవితాన్ని త్యాగం చేసిన త్యాగశీలి అనేక పోరాటాలతో ఎస్సీలకు ఎక్కడ ఏ సమస్య ఉన్న వారి సమస్యలను పరిష్కరించడంలో ముందున్నా టువంటి వ్యక్తి అహర్నిశలు దళితుల సంక్షేమం కోసం పాటుపడేటటువంటి వ్యక్తి గుంతేటి వీరభద్రయ్య అని బాబురావు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు నిరుడు రాంబాబు, చింతల రవి, ఉమ్మడి ఖమ్మం జిల్లా మాల మహానాడు అధ్యక్షులు కరాటే వేణు, ఖమ్మం జిల్లా మాల మహానాడు ప్రచార కార్యదర్శి పాగ యోనా తదితరులు పాల్గొని గుంతేటి వీరభద్రయ్య కు శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా శ్రీమహాలక్ష్మి అమ్మవారి జీవర్వబి శిఖర ప్రతిష్ఠ మహొూత్సవం.

గుండాల, అక్టోబర్ 6 (తెలంగాణ పత్రిక)



గుండాల గ్రామ పంచాయతీ పరిధిలోని శ్రీమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో జీవర్వబి శిఖర ప్రతిష్ఠ మహొూత్సవం సోమవారం నాడు భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ఉదయం సుబ్రహ్మమహూర్తంలో వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ ప్రతిష్టించారు. వేదఘోషలతో ఆలయ ప్రాంగణం మార్మోగగా, అమ్మవారి అలంకరణతో భక్తులు ఆనందోత్సాహాలతో నిండిపోయారు. ప్రతిష్ఠ అనంతరం ప్రత్యేక పూజలు, హొూమాలు, అర్చనలు నిర్వహించగా, అమ్మవారికి మహామంగళహారతి సమర్పించారు. ఆలయ ప్రధాన అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. గ్రామ ప్రజలు, మహిళా భక్తులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి రసమయంగా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మధ్యాహ్నం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. వేలాది మంది భక్తులు పాల్గొని అమ్మవారి కృపను పొందారు.

## మహిళా రైతు సంఘాలు బలోపేతా నికి కృషి చేయాలి

-ఎమ్మెల్యే రామారావు పటేల్



ముధోల్,06అక్టోబర్(తెలంగాణ పత్రిక)



మహిళా రైతు సంఘాలు బలోపేతం కావాలని, ప్రకృతి, సేంద్రీయ వ్యవసాయంపై దృష్టిసారించాలని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన ముధోల్ లోని రైతు వేదికలో మహిళా రైతు ఉత్పత్తి దారుల సంస్థ ద్వితీయ సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు.సేంద్రీయ వ్యవసాయంపై సంఘాలు అవ గాహన పెంచుకోవాలన్నారు. దీంతో 2023-24 సంవత్సర ప్రణాళిక ను చదివి వినిపించారు.2025-26 సంవత్సర బడ్జెట్ ను ఆమోదం తీర్మానించారు. అనంతరం మహిళ రైతు సంఘాల సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహిళ రైతు ఉత్పత్తిదారుల చైర్పర్సన్ ధర్మపురి వినోద, బోర్డు డైరెక్టర్ లు మురళి, ప్రాజెక్టు మేనేజర్ రాజేశ్వర్, సీఈఓ సాయినాథ్, తోపాటు ఆయా మండలాల మహిళా రైతు సంఘ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక


# సైబర్ మోసాల పట్ల అవగాహన తప్పనిసరి

-సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930కి సంప్రదించండి
-సైబర్ మోసాలలో గోల్డెన్ హవర్ ముఖ్యమైనది
-మార్చ్ నుండి సెప్టెంబర్ వరకు 33 కేసులు నమోదు
-పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య

ఉమ్మడి నిజామాబాద్ బ్యూరో, అక్టోబర్ 06, (తెలంగాణ పత్రిక)

సైబర్ మోసాల పట్ల నిజామాబాద్ జిల్లా ప్రజలు అవగాహనతో అప్రమత్తలతో వ్యవహరించాలని నిజామాబాదు పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఒక ప్రకటనలోసూచించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నిజామాబాదు జిల్లా పోలీసు సైబర్ కార్యాలయానికి గత నెల రోజులలో 8 ఫిర్యాదులు అందాయని అందులో ముఖ్యంగా సోషల్ మీడియా ఫ్రాడ్, డిజిటల్ మార్కెటింగ్ ఫ్రాడ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, డిజిటల్ అరెస్ట్ ఫ్రాడ్ చలామణి మోసాలు జరుగుతున్నాయని తెలిపారు. వాటిపట్ల అప్రమత్తులతో వ్యవహరించాలని వాటిని నమ్మవద్దని సూచించారు. ఎవరైనా సైబర్ నేరాల ఉచ్చులో పడ్డట్లయితే వారు 1930 ద్వారా సైబర్ క్రైమ్ రిపోర్ట్ చేయవచ్చని లేదా డయల్ 100 కు ఫోన్ చేయాలని లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ సంప్రదించాలని లేదా www.cybercrime.gov.in లాగిన్ అయి రిపోర్ట్ చేయాలని సూచించారు. ఆర్థికపరమైన నష్టాలు జరిగిన వెంటనే గ్రహించి



గంటలోపు ఫిర్యాదు చేసిన యెడల జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ కు సంప్రదించిన వారి అకౌంట్లో డబ్బులను ఆపి ఉంచడం జరుగుతుందనితెలిపారు. ప్రతివారం నిజామాబాద్ జిల్లా సైబర్ క్రైమ్ బృందంచే గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రస్తుత సమాజంలో జరుగుతున్న నేరాల పై చైతన్య పరచడం జరుగుతుందని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ వారియర్స్ ఏర్పాటు చేసి సైబర్ క్రైమ్ పై విద్యార్థులకు ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా యువతను నిరుద్యోగ అవకాశాల పేరుతో సైబర్ క్రైమ్ బాధితులు తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని ఆశ చూపి వారి ద్వారా డబ్బులను లూటీ చేయడం జరుగుతుందని దీనిపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నిజామాబాదు సి.సి.పి.యస్ యందు మార్చ్ 2025 నుండి సెప్టెంబర్ 2025 వరకు మొత్తం నమోదు అయ్యిన సైబర్ కేసుల సంఖ్య 33, కోల్పోయిన డబ్బులు మొత్తం రూ : 4,92,54,875-00, వాటిల్లో రికవర్ చేయబడినవి రూ:87,29,839-00 వివిధ రకాలైన సైబర్ మోసాలు అనగా డిజిటల్ అరెస్ట్, బిజినెస్ ఇన్వెస్ట్ మెంట్ ఫ్రాడ్, సైబర్ స్లేవ్వరీ బాధితులు మోసగింపబడ్డారని తెలిపారు.

**నిజామాబాదు జిల్లాలో నమోదైన పలు కేసుల వివరాలు..**

నిజామాబాద్ లోని వినాయక్ నగర్ కి చెందిన వ్యక్తి బిజినెస్ ఇన్వెస్ట్ మెంట్ ఫ్రాడ్ లో రూ.10,51,533 డబ్బులు కోల్పోతే, రూ.7,89,979 సి.సి.పి.యస్ నిజామాబాదు వారు రికవరీ చేశారు. ఆర్మూర్ డివిజన్ కి చెందిన ఒక వ్యక్తి బిజినెస్ ఇన్వెస్ట్ మెంట్ ఫ్రాడ్ లో రూ.52,50,297 డబ్బులు కోల్పోతే, రూ.27,25,725 రికవరీ చేశారు. నిజామాబాదు కి చెందిన మరొక వ్యక్తి ని సైబర్ నెరగాళ్ల డిజిటల్ అరెస్ట్ ని బెదిరించి అతనియొక్క రూ : 30,81,000 (ఆర్.టి.జి.యస్ ట్రాన్సాక్షన్ ద్వారా లూటీ చేస్తే, రూ : 20,81,000/- సి.సి.పి.యస్ రికవరీ చేశారు. నిజామాబాద్ సైబర్ క్రైమ్ బృందంలో సభ్యులుగా ఏసిపి వై.వెంకటేశ్వరరావు, ఇన్స్పెక్టర్ మహమ్మద్ ముఖిత్ పాషా, ఎస్సై ఎం.ప్రవళిక, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, కానిస్టేబుల్స్ శ్రీరామ్, సురేష్, నాగభూషణం, నరేష్, ప్రవీణ్, రాఘవేంద్ర, సుమలత, శృతి, రమ్య ఉన్నారు.

## అండగా అఖిలరాజ్ ఫౌండేషన్



దుబ్బాక, అక్టోబర్06(తెలంగాణ పత్రిక):

ఆపదలో ఉన్న కుటుంబాలకు అఖిలా రాజ్ ఫౌండేషన్ అండగా నిలుస్తుందని ఫౌండేషన్ మండల అధ్యక్షుడు శేఖర్ పేర్కొన్నారు. సోమవారం ఫౌండేషన్ ఆధ్వర్యంలో దౌల్తాబాద్ మండల పరిధిలోని మహ్మద్ షా పూర్ గ్రామంలో బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యం పంపిణి చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి చేదోడువాదోడుగా నిలవడానికి, ఆర్థిక పరిస్థితి కారణంగా, విద్యా పరంగా ఇబ్బంది పడుతున్న వారికి ఫౌండేషన్ అండగాఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ మేడ్చల్ జిల్లా కార్యాలయంలో కాంగ్రెస్ బాకీ కార్డు ఉద్యమంపై కీలక సమావేశం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ అక్టోబర్ 6( తెలంగాణ పత్రిక)

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన నయవంచక హామీలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు "బాకీ కార్డు ఉద్యమం"ను మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా చేపట్టాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో మేడ్చల్ బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు ఆధ్వర్యంలో పార్టీ ప్రజా ప్రతినిధులు, ముఖ్యనాయకులు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి మల్లారెడ్డి ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణరావు వివేకానంద గౌడ్ బండారి లక్ష్మా రెడ్డిమర్రి రాజశేఖర్ రెడ్డి అలాగే మాల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి లతో పాటు జిల్లా ముఖ్యనాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 420 హామీలను పూర్తిగా మోసం చేసిందని, ప్రజలను మభ్యపెట్టిందని విమర్శించారు. ప్రజల పట్ల ఈ కాంగ్రెస్ మోసపూరిత వైఖరిని,వంచనను బయటపెట్టడానికి బీఆర్ఎస్ పార్టీ "బాకీ కార్డు" రూపంలో ప్రజల్లోకి వస్తోందని పేర్కొన్నారు.

## బోగస్ హామీలతో గద్దెనెక్కిన సీఎం రేవంత్ రెడ్డి కి గుణపాఠం చెప్పాలి

-మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి

తెలంగాణ పత్రిక అక్టోబర్ 6



బోగస్ హామీలతో గద్దెనెక్కిన సీఎం రేవంత్ రెడ్డికి గుణపాఠం చెప్పాలని బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చింత రవి పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని సీతారాంపురం గ్రామ ఎంపిటిసి క్లస్టర్ పరిధి గ్రామాల సన్నాహక సమావేశం గ్రామ కమిటీ అధ్యక్షుడు బసవ వెంకన్న అధ్యక్షతన జరుగగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం సమిష్టిగా కృషీ చేయాలని కోరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ సందర్భంగా పార్టీ బలపర్చిన అభ్యర్థుల గెలుపు కోసం పార్టీ నాయకులు కార్యకర్తలు సమిష్టిగా కష్టపడి పని చేసి గెలిపించుకోవాలన్నారు. బోగస్ హామీలతో గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి పనితీరును ప్రజలకు గుర్తు చేయాలన్నారు. బంగారు తెలంగాణ ను భ్రష్టు పట్టిస్తున్న రేవంత్ రెడ్డికి గుణపాఠం చెప్పే విధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా పార్టీ కోసం నిబద్ధత తో పనిచేసే అభ్యర్థులను గుర్తించి ఎంపీటీసీ ల గెలుపు దిశగా ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బస్వ మల్లేశం, మండల పార్టీ అధికార ప్రతినిధి సుడిగేల హనుమంతు, గ్రామ కమిటీ అధ్యక్షుడు బసవ వెంకన్న, భుక్య జనార్దన్ సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో ఆవుల. వీరన్న, బస్వ రమేష్, శ్రీను, యాకుబ్ పాషా, కొమురయ్య, పెండ్ల రవి, మంజ్య నాయక్, కురాకుల కుమార్, వీరాచారి, రాజు, మల్లయ్య, ఆంజనేయులు, భాషిపాక. కొండయ్య, సత్తయ్య, యువజన నాయకులు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని ఆరోగ్య కేంద్రాల ఆవరణలో ఔషధ మొక్కలు నాటాలి

-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 6:

జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆవరణలో ఔషధ గుణాలున్న మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. సోమవారం తిమ్మాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. వార్డు, ల్యాబ్, మెడికల్ స్టోర్స్, ప్రసూతి గది తదితర విభాగాలను పరిశీలించారు. ఇక్కడికి వచ్చిన రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైద్య పరీక్షల కోసం వచ్చిన గర్భిణీ మాతా శిశు సంరక్షణ కార్డును పరిశీలించి టీకాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను శుభ్రం చేయించాలని, ఎక్కడ చెత్తాచెదారం లేకుండా చూడాలని వైద్యాధికారులను ఆదేశించారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం



ఆవరణలో ఔషధ గుణాలున్న మొక్కలను నాటించాలని సూచించారు. సాధారణ ప్రసవాల ప్రాధాన్యతను గర్భిణీలకు వివరించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనూ ప్రసవాలను పెంచాలని ఆదేశించారు బుధవారం బోధన కచ్చితంగా అమలు చేయాలి అన్ని పాఠశాలల్లోనూ బుధవారం బోధన కచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. తిమ్మాపూర్ మండలం రామకృష్ణాపూర్ కాలనీలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించారు. ఐదవ తరగతి విద్యార్థులతో ఇంగ్లీష్ పాఠం చదివించారు. రెండవ తరగతి విద్యార్థుల కోసం అవసరమైన ఫర్నిచర్ ను వెంటనే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రాథమిక విద్య అభ్యసిస్తున్న ప్రాథమిక విద్య అభ్యసిస్తున్న చిన్నారులతో ముచ్చటించారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని పాఠశాలల్లో బుధవారం బోధన తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించారు. రామకృష్ణాపూర్ పాఠశాలలోని రీడింగ్ రూమ్ ఆకట్టుకుంటుందని, మరిన్ని పాఠశాలల్లో ఇదే మాదిరిగా గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సనా, తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో సురేందర్, ఎంఈఓ శ్రీనివాస్, మెడికల్ ఆఫీసర్ ప్రిసిల్లా పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ చెక్కులు లబ్ధిదారులకు చేరకుండా అక్రమాలకు

-సూర్యాపేట జిల్లా ఎస్పి కె. నరసింహ

సూర్యాపేట జిల్లా తెలంగాణ పత్రిక అక్టోబర్ 6

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గం లోని మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి వద్ద పనిచేస్తున్న ప్రైవేటు సిబ్బంది మొత్తం 51 చెక్కులకు గాను నిందితులు వాడుకున్న 7 చెక్కుల మొత్తం రూ/-.9,50,000/- లు. అందులో రూ/- 2,25,000/- లు బాధితునికి ఇవ్వగా మిగిలిన రూ/- 7,30,000/- లు నిందితుల నుండి స్వాధీనము చేయనైనది. ఇంకా 44 వాడని చెక్కులు నిందితుల వద్ద నుండి స్వాధీనము చేసుకోనైనది. ఇట్టి చెక్కుల మొత్తం విలువ రూ/-.34,58,400/- లు. CMRF చెక్కుల కేసును త్వరితగతంగా ఛేదించడం లో పర్యవేక్షణ చేసిన సూర్యాపేట్ DSP ప్రసన్నకుమార్, చాకచక్యత ప్రదర్శించన కోదాడ రూరల్ సి.ఐ కె.ప్రతాప్ లింగం, మేళ్ళచెర్వు యస్.ఐ పి.పరమేష్, హెడ్ కానిస్టేబుల్ జూకూరి నాగేశ్వర్ రావు, లింగరాజు, కానిస్టేబుల్స్ మాదాసు రామారావు, దిలీప్ కుమార్, పాలోజు రామక్రిష్ణాచారి, నర్సింహా రావు లను సూర్యాపేట జిల్లా SP K. నరసింహ IPS ఈ సందర్భంగా అభినందించడం జరిగినది, ఇట్టి కేసులను ఛేదించిన సిబ్బందికి SP రివార్డ్స్ అందించారు. అరెస్ట్ చేయబడిన కేసు వివరములు: Cr. No. 184/2025 U/s 61(2),318(4),338,340(2) BNS of Mellachervu PS, Suryapet Dist. నిందితుల వివరములు: 1.పెండెం వెంకటేశ్వర్లు, వయసు: 34 సం.లు, వృత్తి: కంప్యూటర్ ఆపరేటర్, నివాసం: సోమారం గ్రామం, నేరేడుచర్ల మండలం 2.బెల్లంకొండ వెంకటేశ్వర్లు వయస్సు 29 సం.లు, వృత్తి: వ్యాపారం, R/o పాలారం గ్రామం, అనంతగిరి మండలం 3.పులిదిండి ఓంకార్ వయస్సు: 37 సం.లు, వృత్తి: పర్సనల్ అసిస్టెంట్ ఆఫ్ హుజూర్ నగర్ యం.యల్.ఏ ఆఫీస్, R/o NGOs కాలనీ, హుజూర్



నగర్ 4.మాదాసు వెంకటేశ్వర్లు, వయస్సు 35 సం.లు,, వృత్తి: కులి, R/o పాలారం గ్రామం, అనంతగిరి మండలం 5.మట్టపల్లి సైదులు వయస్సు 34 సం.లు, వృత్తి: వ్యవసాయం, R/o పాలారం గ్రామం, అనంతగిరి మండలం 6.గోట్టెముక్కుల వెంకటేశ్వర్లు, వయస్సు 65 సం.లు, వృత్తి: వడ్రంగి, R/o కట్టకొమ్ముగూడెం గ్రామం, చిలుకూరు మండలం. 7.బెల్లంకొండ సైదులు వయస్సు 28 సం.లు, కులం వృత్తి: విద్యార్ధి, పాలారం గ్రామం, అనంతగిరి మండలం. 8.బెల్లంకొండ పద్మ, వయస్సు 45 సం.లు,, వృత్తి: కూలి, పాలారం గ్రామం, అనంతగిరి మండలం. స్వాధీనము చేసుకున్న ఆస్తి వివరములు: 1)44 చెక్కులు, 2)రూ 7, 30, 000/- రూపాయల నగదు స్వాధీనం, 3)6 సెల్ ఫోన్లు, 4) 6 బ్యాంక్ పాస్ బుక్కులు.సూర్యాపేట జిల్లా కోదాడ సబ్ డివిజన్ పరిధి మేళ్లచెరువు పోలీస్ స్టేషన్ నందు నమోదైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల స్కాం కేసులో ఎనిమిది మంది నిందితులు బాధితులకు వచ్చిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను నకిలీ బాధితుల అకౌంట్లో వేసి మోసపూరితంగా డబ్బులు డ్రా చేసి స్కాంకు పాల్పడిన వారిని సోమవారం అనంతగిరి మండలం పాలారం గ్రామంలో సమాచారంతో పోలీసు సిబ్బంది వెళ్లి 8 మంది నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగినది. మేళ్లచెరువు మండల కేంద్రానికి చెందిన



బాధితుడు పక్షవాతం వైద్యం చేయించుకున్న దాని సందర్భంగా హుజూర్ నగర్ మాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డి ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా అతనికి నగదు మంజూరి అయ్యింది, వచ్చిన నగదు చెక్కును అతనికి రాకుండా చేశారు అని ఫిర్యాదు అందడంతో లబ్ధిదారునికి చేరకుండా ఎమ్మెల్యే కార్యాలయంలో పనిచేస్తున్నటు వంటి ప్రైవేటు వ్యక్తులు మోసపూరితంగా వేరే నకలి లబ్ధిదారుల అకౌంట్లో వేసుకొని మోసం చేశారు దీనిపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి నిందితులు నేరానికి పాల్పడ్డారని గుర్తించడం జరిగినదని సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ తెలిపినారు. ఎవరైనా బాధితులు ఇలా మోసపోయినట్లయితే మేళ్లచెరువు ఎస్ఐ కి ఫిర్యాదు చేయవచ్చు అని ఎస్పీ తెలిపారు. వారి నుండి 7.30 లక్షల నగదు, లబ్ధిదారులకు ఇవ్వని 44 చెక్కులు, 6 బ్యాంక్ ఫాస్ బుక్కులు స్వాధీనం చేసుకోవడం జరిగినది. MLA క్యాంప్ కార్యాలయం నందు పని చేసే ప్రవేట్ వ్యక్తులు వారి స్వలాభం కోసం వ్యక్తుల పేర్లు మార్చి హుజూర్ నగర్ నియోజకవర్గ మాజీ MLA కి తెలియకుండా అక్రమంగా వేరే వ్యక్తుల పేర్లు మీద చెక్కులు డ్రా చేసి ఈ నేరానికి పాల్పడ్డారు,

# ఎంపిటిసి ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయం తథ్యం

**- పల్లా సుందర్ రామ్ రెడ్డి**

**దేవరుప్పుల అక్టోబర్ 6 (తెలంగాణ పత్రిక):**

ఎంపీటీసీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయం తథ్యమని బీఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు అల్లా సుందర్ రామ్ రెడ్డి జోస్యం చెప్పారు. సోమవారం మండలంలోని సింగరాజుపల్లిలో ఎంపీటీసీ క్లస్టర్ పరిధి గ్రామాలైన ముఖ్య కార్యకర్తలతో ఎంపీటీసీ అభ్యర్థి ఎంపికకోసం సన్నాహక సమావేశం జరగగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులకు ఎన్నికల వ్యూహాలపై ఆయన దిశా నిర్దేశం చేశారు. బీఆర్ఎస్ విజయం సాధించే దిశగా ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడు ఇలా



పనిచేయాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు లింగాల రమేష్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కత్తుల విజయ్ కుమార్ రెడ్డి, పృధ్వి రెడ్డి, కూతాటి నరసింహులు, కొత్త జలంధర్ రెడ్డి, మైధం జోగేశ్, జోగు సో నరసయ్య పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సింగరాజు పల్లి, దారావతండా, బంజర గ్రామాల పార్టీ అధ్యక్షులు మేకపోతుల నరసింహ గౌడ్, దేవా నాయక్ గడ్డం ఎల్లయ్య, గడ్డం రాజు, మాజీ సర్పంచ్ గోపాల దాస్ మల్లేష్, పార్టీ ప్రధాన కార్యదర్శి మేడరాజు, గేమా నాయక్, బానోతురాగ్య, కెలోత్ ప్రవీణ్, అన్నారపు స్వరూప, యాదగిరి, కత్తుల సోమిరెడ్డి, కొండ చిన్న బుచ్చిరెడ్డి, బంజర శేఖర్, మాజీ సర్పంచులు రచ్చ ఎల్లప్ప, కొమ్ముురాములు, వర్కింగ్ ప్రెసిడెంట్ రావుల కృష్ణ, సీనియర్ నాయకులు మేకపోతుల రవీందర్, నోముల వీరన్న, దాస గాని బిక్షపతి, వడ్లకొండ పద్మయ్య గౌడ్,జోగు మహేందర్, నోముల సతీష్, రాపాక రోషాలు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయమూర్తి పై దాడి అంటే అది న్యాయవ్యవస్థపై దాడి..

**-కారుకులైన వారిపై కఠిన చర్యలకు డిమాండ్..ప్రముఖ జర్నలిస్టు బాబురావు.**

**తెలంగాణ పత్రిక అక్టోబర్ 6 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో**

న్యాయమూర్తి పై దాడి అంటే అది న్యాయవ్యవస్థ పై దాడి జరిగినట్లేనని కారుకులైన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్,మానవ హక్కుల పరిరక్షణ సంస్థ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఎంపీ బాబురావు సోమవారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడిని తెలంగాణ వ్యాప్తంగా న్యాయమూర్తులు అన్ని వర్గాల ప్రజలు తీవ్రంగా ఖండించారని తక్షణమే దాడి చేసేందుకు ప్రయత్నించినటువంటి కారుకులైనటువంటి వ్యక్తిని కఠినమైన శిక్ష విధించి చర్యలు తీసుకోవాలని వారు కోరారు.రాజ్యాంగం పరిరక్షణకు ప్రజాస్వామ్య పునాదులకు మచ్చ తెచ్చే సంఘటనగా మేము



భావిస్తున్నామని అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో ఇలాంటి ఘటన చోటు చేసుకోవడం అత్యంత బాధాకరమని వారు అభివర్ణించారు.ఇలాంటి బెదిరింపులకు అవమానాలకు న్యాయమూర్తులు భయపడరని ఎలాంటి ఘటన వల్ల న్యాయమూర్తుల మనోధైర్యం కోల్పోరని ,న్యాయం రాజ్యాంగం చట్టం పరిపాలన కోసం కృషి చేసే ప్రధాన న్యాయమూర్తి పైనే ఇటువంటి ఘటనకు పాల్పడటం ప్రజాస్వామ్యానికే మంచిది కాదని చెప్పారు.భవిష్యత్తులో ఎలాంటి సంఘటనలు పునరావతం కాకుండా ఉండాలని తక్షణమే దాడికి పాల్పడిన న్యాయవాదిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఇటువంటి దాడులను ప్రజలు ప్రజాస్వామ్యవాదులు మేధావులు రాజకీయ నాయకులు అన్ని వర్గాల ప్రజలు కూడా తీవ్రంగా ఖండించి న్యాయాన్ని బ్రతికించుకోవాలని చట్టాన్ని కాపాడుకోవాలని చెప్పి విజ్ఞప్తి చేశారు.ఈ దేశంలో షెడ్యూల్ కులాలలో ముఖ్యంగా దళిత వర్గాలలో ఉన్నత స్థాయిలో ఉన్నటువంటి ఓ గొప్ప సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ పైన దాడికి పాల్పడే విధంగా కవ్వింపు చర్యలు జరగటం ఇది ప్రజాస్వామ్యవాదులు గమనించి భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని అందుకు ప్రతి ఒక్కరు కూడా నడుంబిగించి ముందుకు సాగాలని బాబురావు విజ్ఞాపన చేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు జనరంజకం

**-రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

**కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 6 (తెలంగాణ పత్రిక )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలంలో కొత్వాల విస్తృత పర్యటించి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలోని,కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు జనరంజక మైనవని,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, అన్నారు. పాల్వంచ మండలం పరిధిలోని పాండురంగాపురం ,సూరారం,లక్ష్మీదేవి పల్లి, బసవతారక కాలనీ, లలో సోమవారం,కొత్వాలతో, పాటు కాంగ్రెస్ నాయకులు విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో జరిగిన సమావేశాల్లో,కొత్వాల, మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తరువాత రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు చేపట్టిందన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్,సబ్సిడీపై గ్యాస్ పంపిణీ పథకం,రైతులకు 2



లక్షల రుణమాఫీ,రైతు భరోసా, సన్నధాన్యం క్వింటాకు 500 రూపాయల బోనస్,రైతు బీమా పౌరసరఫరాల శాఖ ద్వారా సన్న బియ్యం పంపిణీ,వంటి పథకాలు చేపట్టిందన్నారు.కాంగ్రెస్ కార్యకర్తలు అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని,కోత్వాల,అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, మాజీ జెడ్పిటిసి ఎర్రంశెట్టి



ముత్తయ్య,పెద్దమ్మ గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు,కాంగ్రెస్ నాయకులు అయిత గంగాధర్,చిన్నంశెట్టి లక్ష్మీనరసయ్య,దేవిలాల్, కలగట్ల నాగిరెడ్డి,గంగిరెడ్డి భువనసుందర్రెడ్డి, సామా వెంకటరెడ్డి, పిట్టల రాము, ధర్మసోత్ ఉపేందర్ నాయక్, ఆడెపు చిన్న, వెంకటరామయ్య,ఇమ్మడి వెంకన్న,అజ్మీర,జగదీష్,దేవి,రాజశేఖర్,అంకయ్య, భూక్య శంకర్,చాపా,ఎర్రయ్య,దేవా,హుస్సేన్,భూక్య కిషన్, భావ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లాలో జెడ్పీ సీట్లు క్లీన్ స్వీప్ - జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీజేపీదే గెలుపు

**-ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించిన ఎమ్మెల్సీ డా. చిన్న మైల్ అంజిరెడ్డి**

**పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 6 తెలంగాణ పత్రిక**

ఉమ్మడి జిల్లాలో జిల్లా పరిషత్ సీట్లతో పాటు అత్యధికంగా పంచాయతీ, జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలను కూడా భారతీయ జనతా పార్టీ కైవసం చేసుకోబోతుందని ఎమ్మెల్సీ డా. చిన్న మైల్ అంజిరెడ్డి అన్నారు. వచ్చే నెలలో జరగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీజేపీ విజయకేతనం ఎగురవేస్తుందనే ధీమాను ఆయన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో సోమవారం రామచంద్రపురంలో ఉమ్మడి జిల్లా బీజేపీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యర్థుల ఎంపిక, పార్టీ కార్యాచరణ, అనుసరించాల్సిన వ్యూహాలపై ఆయన నాయకులకు పలు సూచనలు చేశారు. ఉప ఎన్నికలు ఎప్పుడు జరిగినా బీజేపీ గెలుపు



సాధారణమైపోయిందని, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కూడా అదే ధోరణి కొనసాగుతుందని అన్నారు. ఆరు గ్యారెంటీల పేరిట ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి, పది సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధిచెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని వ్యాఖ్యానించారు. బీజేపీలో కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు, బాధ్యతలు తప్పనిసరిగా లభిస్తాయని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రూపు రాజకీయాలకు తావు ఇవ్వకుండా పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం ప్రతి కార్యకర్త బూత్ స్థాయిలో కృషి చేయాలని సూచించారు. మోదీ–బీజేపీ అనే ఒకే గ్రూపుగా ముందుకు సాగాలి. కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించాలి. జిల్లాలో ఎంపీ, ఎమ్మెల్సీ ఎన్నికల్లో సాధించిన విజయాలు స్థానిక ఎన్నికల్లో మళ్లీ రిపీట్ అవుతాయి అని అంజిరెడ్డి అన్నారు. అంతేగాక నాకోసం మీరు కష్టపడ్డారు ఇప్పుడు మీకోసం నేను కష్టపడతా. సిద్దిపేట, మెదక్, సంగారెడ్డి జడ్పీ పీఠాలపై కాషాయ జెండా ఎగరవేయడం మన లక్ష్యం. ఉమ్మడి జిల్లాలో అత్యధిక సీట్లు గెలిపించి మోదీకి కానుక ఇవ్వాలి అని ఎమ్మెల్సీ డా. చిన్న మైల్ అంజిరెడ్డి అన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**నేరేడుచర్ల అక్టోబర్ 06 తెలంగాణ పత్రిక**

నేరేడుచర్ల మండల పరిధిలోని పెంచికల్ దిన్నె గ్రామ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో 1995 – 1996 సంవత్సరంలో చదువుకున్న పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులంతా కలిసి ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుని 29 సంవత్సరాల తర్వాత వారి యొక్క మిత్రులతో తమ జ్ఞాపకాలను నెమర వేసుకున్నారు. తమకు చదువు చెప్పిన గురువులను ప్రేమానురాగాలతో పలకరిస్తూ నాటి తరగతి గది అనుభవాలను పంచుకున్నారు. విద్యార్థులు గురువులను ఘనంగా శాలువాతో సన్మానించి ఆనందమయంలో మునిగితేలారు. విద్యార్థులు ఈరోజు అంతా ఆటపాటలతో ఉత్సాహంగా గడిపారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులు విందు భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు.



ఇట్టి కార్యక్రమంలో సిరికొండ బిక్షం , సాయిని శ్రీకాంత్ , శాఖమూడి శ్రీకాంత్ , రాంబాబు , శేఖర్ , వెంకన్న , మరి శ్రీను , ఎస్ కే జానీ , సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఎన్యుమరేషన్ వెంటనే చెల్లించాలి



**పెద్ద గూడూరు/ కొత్తగూడ / గంగారం:– అక్టోబర్ 6. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):–**

మహబూబాబాద్ జిల్లా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో పాల్గొని విజయవంతం చేసిన, ఎన్యుమరేటర్లకు చెల్లించవలసినటువంటి రెమ్యూనరేషన్ను వెంటనే చెల్లించాలని, పి ఆర్ టి యు టి ఎస్. గూడూరు మండల శాఖ ఆధ్వర్యంలో, ఎంపీడీఓ కు వినతి పత్రం అందజేశారు. ఈ కుటుంబ సర్వే జరిగి సంవత్సర కాలం గడిచినప్పటికీ ఇంకా చెల్లింపకపోవడం బాధాకరమని తెలియజేశారు. ప్రభుత్వం వెంటనే ఈ విషయంపై దృష్టి సారించి, వెంటనే నిధులు విడుదల చేసి, ఎన్యుమరేటర్ల ఖాతాలో జమ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ గూడూరు మండల అధ్యక్షుడు సోనబోయిన రవిచంద్ర, ప్రధాన కార్యదర్శి మండల వెంకటేశ్వర్లు, జిల్లా బాధ్యులు తోగరు కమలాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ు

# ఎంపీటీసీ రేసులో యువకుడు రామకృష్ణ

**యాచారం అక్టోబర్ 06(తెలంగాణ పత్రిక):–**

యాచారం మండలం మాల్ గ్రామానికి చెందిన యువకుడు గుడుగుంట్ల రామకృష్ణ గత 18 సంవత్సరాలుగా బిజెపి పార్టీలో ఎంతో చురుకుగా తనదైన శైలిలో శ్రమిస్తూ ఒక సాధారణ కార్యకర్త నుండి యాచారం మండలం కోశాధికారి స్థాయికి చేరుకున్నాడు.తను కార్యకర్తగా ఉన్నప్పుడే అటు ప్రజలకు,పార్టీకి తన వంతు సహాయం చేస్తూ తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్నాడు.ప్రస్తుతం జరుగుతున్న ఎంపీటీసీ నియామకాలలో మాల్ గ్రామపంచాయతీకి ఎస్సీ రిజర్వేషన్ కేటాయించగా తాను కూడా బరిలో నిలుస్తున్నట్టుగా తెలిపాడు.ఈ సందర్భంగా మాల్ గ్రామస్తులు మాట్లాడుతూ మాకు ఎప్పుడు వెన్నంటే ఉంటూ తనదైన శైలిలో సలహాలు సూచనలు ఇస్తూ ఎప్పుడూ నేనున్నానన్న ధైర్యం ఇస్తూ సమస్యలను పరిష్కరించే వ్యక్తిగా మాకు రామకృష్ణ చాలా సుపరిచితుడే అని వారి మన్ననలను పొందాడు.ఈ సందర్భంగా గ్రామంలో ప్రజలు ఎంపీటీసీ సీటును రామకృష్ణ కీ కేటాయిస్తే తప్పకుండా మేము గెలిపిస్తామని నమ్మకంగా హామీ ఇస్తున్నారు.ు



# బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**దేవరుప్పుల, అక్టోబర్ 6 (తెలంగాణ పత్రిక):**

మండలంలోని పలు గ్రామాలలో పలు కారణాలతో మృతి చెందిన కుటుంబాలను పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా దేవరుప్పుల మండలం చిన్నమడూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పరిధుల యాదయ్య సతీమణి పరిదుల అంజమ్మ ఇటీవల మృతి చెందగా ఆమె చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి, వారు ఎదుర్కొంటున్న వేదన పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్త పరిచారు. అదేవిధంగా అదే గ్రామానికి చెందిన మడికొండ లచ్చమ్మ ఇటీవల మృతిచెందగా, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ బాధ సమయంలో తాను, పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు..కార్యక్రమంలో మండల పార్టీ సీనియర్ నాయకులు, గ్రామపార్టీ నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ను కలిసిన నూతన సిపి విజయ్ కుమార్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 06 (తెలంగాణ పత్రిక):

సిద్దిపేట జిల్లా నూతన కమిషనర్ ఆఫ్ పోలీస్ గా నియమకమైన యం. విజయ్ కుమార్ బాధ్యతలు స్వీకరించిన అనంతరం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కె. హైమావతిని సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. హైద్రాబాద్ వెస్ట్ జోన్ డిసిపిగా పనిచేసి బదిలీపైన జిల్లాకు విచ్చేశారు. ఇక్కడ పనిచేసిన బి.అనూరాధ ఎల్బీనగర్ డిసిపిగా బదిలీపై వెళ్ళారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లాలో శాంతి భద్రతలు మరియు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ గూర్చి కాసేపు చర్చించి స్థానిక సంస్థలు ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేలా ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని నూతన కమిషనర్ ఆఫ్ పోలీస్ విజయ్ కుమార్ కు సూచించారు.

## గెలిచే వారికే టికెట్లు పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు పని చేయాలి ప్రలోభాలకు లోను కాకండి బోధన్ ఎమ్మెల్యే. పి.సుదర్శన్ రెడ్డి



తెలంగాణ పత్రిక బోధన్. అక్టోబర్. 6

నిజాంబాద్ జిల్లా బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి బోధన్ సాలుర మండలాల ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు స్థానిక సంస్థల ఎన్నికలలో గెలిచే వారికే కాంగ్రెస్ పార్టీ టికెట్లు ఇస్తామని ఎమ్మెల్యే చెప్పడం జరిగింది జెడ్పిటిసి స్థానానికి మండలానికి ముగ్గురు పేర్లు అలాగే ఎంపిటిసి స్థానిక మండలానికి ముగ్గురు పేర్లు అందజేయాలని సూచించారు పార్టీ కార్యకర్తలు ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా సమన్వయంతో పనిచేయాలని సూచనలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు.రవి పీసీసీ గంగ శంకర్ బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ శీల శంకర్ వింఢోచైర్మన్ అల్లే జనార్ధన్జనార్ధన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగేశ్వరరావు సంజీవరెడ్డి ఇల్లు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి నాయకపోడు చిత్రకళలు



ములకలపల్లి అక్టోబర్ 6 తెలంగాణ పత్రిక



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాదారం గ్రామం ములకలపల్లి మండలం లో గల నాయకపోడు ట్రైబల్ ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ సొసైటీ నందు నాయకపోడు ఆదివాసి మాస్కులు మరియు చిత్రలేఖనాలు తయారు చేయడం మరియు శిక్షణ తరగతులు ఇవ్వడంతో పాటు నాయకుడు యొక్క సంస్కృతి మరియు ఆచార వ్యవహారాల సాంప్రదాయాలు వాటి యొక్క ప్రాముఖ్యతను భావితరాలకు అందజేయడానికి శ్రీకారం చుట్టారు ఈ కార్యక్రమాన్ని వీక్షించడానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ పి పటేల్ గారు, టెంటైవ్ విజిట్ ప్లాన్ అఫ్ సెంట్రల్ ప్రభారీ ఆఫీసర్, శ్రీ సొలొమోను ఆరోకిరాజ్ ఐఏఎస్ మరియు ఐటిడిఏ వర్కింగ్ ప్రెసిడెంట్ బి రాహుల్ గారు తదితరులు పాల్గొన్నారు నాయకపోడు ట్రైబల్ ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్ సొసైటీ ప్రెసిడెంట్ పసుల అంజన్ కుమార్ ని అభినందిస్తూ నాయపోడు గిరిజన సంస్కృతి యొక్క సాంప్రదాయాలను ఆచార వ్యవహారాలను విని వారు వారి భావితరాలకు అందించే శిక్షణ తరగతులను చూసి ఇలాంటి నాయక పోడు సంస్కృతి పరిరక్షణ కార్యక్రమాలు మరెన్నో చేపట్టాలని సూచనలు ఇచ్చారు

# 10 సంవత్సరాల ముందే శరీరంలో క్యాన్సర్ గుర్తింపు

-వైద్య చరిత్రలో సంచలన రికార్డు.

తెలంగాణ పత్రిక బ్యూరో,(తెలంగాణ పత్రిక)

మానవుని శరీరంలో ఏ మాత్రం లక్షణాలు కనిపించకుండా ప్రాణాలు హరించే మహమ్మారి క్యాన్సర్. అయితే దీనిని పదేళ్ల ముందే కనిపెట్టే కొత్తరకం బ్లడ్ టెస్ట్ను సైంటిస్టులు కనుగొన్నారు. ముఖ్యంగా తల,మెడ క్యాన్సర్లను గుర్తించడంలో ఈ కొత్త రక్త పరీక్ష ఉపయోగపడుతుందని చెబుతున్నారు.ఈ మేరకు హార్వర్డ్-అనుబంధ మాస్ జనరల్ బ్రిఘం పరిశోధకులు చేపట్టిన అధ్యయనాన్ని జర్నల్ ఆఫ్ ది నేషనల్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్లో తాజాగా ప్రచురించారు. క్యాన్సర్లను ముందుగానే కనిపెట్టడం ద్వారా త్వరితగతిన చికిత్స అందించి,ప్రాణాలను కాపాడవచ్చని పేర్కొన్నారు. అమెరికాలో వచ్చే తల,మెడ క్యాన్సర్లలో 70 శాతం హ్యూమన్ పాపిల్లోమావైరస్ (హెచ్ పి వి) కారణమని వెల్లడించారు.ఈ వైరస్ వల్ల కలిగే అత్యంత సాధారణ క్యాన్సర్ ఇదేనని వీరి అధ్యయనంలో తేలింది.అయితే ఇప్పటికే వరకు హెచ్ పి వి సంబంధిత తల,మెడ క్యాన్సర్లకు గుర్తించే స్క్రీనింగ్ పరీక్ష అందుబాటులో లేదు.ఈ సమస్యను పరిష్కరించడానికి హెచ్ పి వి-డీప్ సిక్ అనే కొత్త లిక్విడ్ బయాప్సీ టెస్ట్ను సైంటిస్ట్లు అభివృద్ధి చేశారు.ఇది ఒంట్లో క్యాన్సర్ లక్షణాలు అభివృద్ధి చెందకముందే హెచ్ పి వి-సంబంధిత తల,మెడ క్యాన్సర్లను ముందుగానే గుర్తిస్తుంది.క్యాన్సర్ నిర్ధారణకు పది సంవత్సరాల



ముందే ఏ మాత్రం లక్షణాలు కనిపించని వ్యక్తులలో హెచ్ పి వి- సంబంధిత క్యాన్సర్లను ఈ టెస్ట్ ఖచ్చితంగా గుర్తించగలదని వీరి అధ్యయనం మొదటిసారిగా వెల్లడించిందని హార్వర్డ్ మెడికల్ స్కూల్లో ఓటోలారిన్జాలజీ సర్జన్ డేనియల్ ఎల్ ఫాడెన్ తెలిపారు. క్యాన్సర్ లక్షణాలతో రోగులు తమ క్లినిక్లకు వచ్చే సమయానికి వారికి జీవితాంతం కొనసాగే ముఖ్యమైన దుష్ప్రభావాలను కలిగించే చికిత్సలు అవసరమవుతాయి. హెచ్ పి వి-డీప్ సిక్ వంటి సాధనాలు ఈ క్యాన్సర్లను వాటి ప్రారంభ దశల్లోనే గుర్తించగలవు. ఇది రోగి జీవన నాణ్యతను మెరుగుపరుస్తుందని తాము ఆశిస్తున్నట్లు ఆయన తెలిపారు. వీరి పరిశోధనకు సుమారు 56 నమూనాలను పరీక్షించారు.28 సంవత్సరాల తరువాత క్యాన్సర్ వచ్చిన వ్యక్తుల నుంచి,అలాగే 28 ఆరోగ్యకరమైన వ్యక్తుల నుంచి ఈ నమూనాలు సేకరించారు.క్యాన్సర్ వచ్చిన రోగుల నుంచి సేకరించిన 28 రక్త నమూనాలలో 22 మందిలో హెచ్ పి వి కణితి డిఎన్ఏను ఈ టెస్ట్ గుర్తించింది.అలాగే రోగికి నిర్ధారణ సమయానికి దగ్గరగా సేకరించిన నమూనాలకు రక్త నమూనాలలో హెచ్ పి వి డిఎన్ఏను గుర్తించే పరీక్ష సామర్థ్యం ఎక్కువగా ఉంది.రోగ నిర్ధారణకు 7 నుండి 8 సంవత్సరాల ముందు తీసుకున్న రక్త నమూనాలో తొలి సానుకూల ఫలితం వీరి పరిశోధనల్లో వెల్లడైంది.పరీక్ష సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి పరిశోధకులు మెషిన్ లెర్నింగ్ మోడన్ను ఉపయోగించారు.ఇది 28 క్యాన్సర్ కేసుల్లో 27 కేసులను ఖచ్చితంగా గుర్తించగలిగింది.వీటిలో రోగ నిర్ధారణకు పదేళ్లకు ముందు సేకరించిన నమూనాలు కూడా ఉన్నాయి.

## 52 లక్షల వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

-కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ అక్టోబర్ 6 ( తెలంగాణ పత్రిక )

మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ లోని పలు కాలనీలలో 52 లక్షల అంచనా వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో అవసరమైన సహకారం అందిస్తూ ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని, ఉప్పల్ నియోజకవర్గం యొక్క అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే గారు కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తామని డివిజన్ అభివృద్ధి విషయంలో



ఎల్లవేళలా సహకారం అందిస్తున్న ఎమ్మెల్యే కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ రూప, వర్క్ ఇన్స్పెక్టర్ చారి, నాయకులు వంజరి ప్రవీణ్ కరిపే, ఉల్లెం బాలరాజు మల్లారెడ్డి ఇక్బాల్, అరిఫుద్దీన్ వీరభద్రరావు మల్లేష్ గౌడ్, బోదాసు రవి, వెంకట్, మురళి, నరసింహ గౌడ్, కృష్ణ, చంద్రశేఖర్, రామకృష్ణ, చక్రవర్తి, దాసు, కిరణ్, శేఖర్ గౌడ్, శివ, దండెం నరేందర్, నిసార్ అహ్మద్ గోరి



కాలనీవాసులు పాల్గొన్నారు. పనుల వివరాలు డైమండ్ హిల్స్ చర్చ్ దగ్గర అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం, వెంకటేశ్వరనగర్ మదర్ తెరిసా స్కూల్ ప్లే గ్రౌండ్ పక్కన, తిరుమలనగర్ దేవీ అపార్ట్మెంట్ ఎదురు రోడ్డు మరియు నరసింహ నగర్ షణ్ముఖ రెసిడెన్సి (ఝాన్సీ స్కూల్ దగ్గర) కాలనీలలో సీసీ రోడ్డు నిర్మాణం.

# కాంగ్రెస్ బాకీ కార్డును ప్రతి ఓటర్కు అందజేస్తాం

-బిఆర్ఎస్ అభ్యర్థుల గెలిపే లక్ష్యంగా పనిచేస్తా జిల్లా అధ్యక్షులు రేగా

గుండాల, అక్టోబర్ 6 తెలంగాణ పత్రిక.

కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలో భాగంగా ఆరు గ్యారెంటీ లతోపాటు 420 హామీలను ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చాక హామీల అమలు పరచడంలో విఫలమైందని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు విమర్శించారు. సోమవారం మండల కేంద్రంలో పార్టీ నాయకులతో సమావేశాన్ని నిర్వహించి అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బాకీపడ్డ ఆరు గ్యారెంటీల గ్యారెంటీ కార్డును ప్రతి ఓటరుకు అందజేసి రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తామని అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మాయ మాటలు చెబుతూ కాలం వెళ్ళబుచుతుందని ఆయన అన్నారు గడిచిన 20 నెలలోనే రెండున్నర లక్షల కోట్ల రూపాయల అప్పుచేసి ఏ అభివృద్ధి చేశారు చూపాలని అన్నారు. గతంలో బిఆర్ఎస్ పార్టీ అమలు చేసిన ఏ సంక్షేమ పథకం ప్రస్తుతం రాష్ట్రంలో అమలు చేయలేని



పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యేలు గ్రామాల్లో తిరిగితే బాకీ పడ్డ సంక్షేమ పథకాలను ఇవ్వాలని ప్రతి ఓటరు అడగాలని అన్నారు. గతంలో బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు పినపాక నియోజకవర్గం కోట్ల రూపాయల నిధులను తీసుకువస్తే ప్రస్తుత ఎమ్మెల్యే వాటిని క్యాన్సిల్ చేయించారు కానీ కొత్త నిధులను రాబట్టడంలో విఫలమయ్యారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మాయ మాటలు చెప్పి మళ్ళీ ఓట్లు దండుకోవడానికి చూస్తున్నారని ప్రజలు వాళ్ళ మాయమాటల్లో పడి మళ్లీ ఇబ్బందులకు గురి కావద్దని ఆయన అన్నారు. మహిళలకు యూరియా బస్తా ఇవ్వలేని ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తానని అనడం ఎంతో ఆశయాస్పదమని ఆయన అన్నారు. రానున్న ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు తెల్లం భాస్కర్, పార్టీ ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, మాజీ రైతు సమన్య సమితి అధ్యక్షులు మోకాళ్ళ వీరస్వామి, పార్టీ అధికార ప్రతినిధి డాక్టర్ రాము, ఎస్సీ సెల్ అధ్యక్షులు నిట్ట రాములు, యువజన విభాగం అధ్యక్షులు సయ్యద్ అజ్జు, పార్టీ సీనియర్ నాయకులు మొత్తం రవి, గడ్డం వీరన్న, ఏదూర్ల బుచ్చి రాములు, కుంజ నాగేశ్వరరావు, తాటి కృష్ణ, మల్లయ్య, జాడి ప్రభాకర్, కుంజ సుధాకర్, పొంబోయిన సుధాకర్, రామటంకి అనిల్, గొగ్గల రాంబాబు, సాయం శ్రీను, సుతారి సత్యం, సిహెచ్ వీరన్న, గంగాధరి ప్రమోద్, మొక్క ప్రశాంత్, గుగులోత్ వీరు, ఈసం సుధాకర్,బుఖ్య శ్రీను, జనగం లక్ష్మయ్య, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# 7.700 కిలోల ఎండు గంజాయి పట్టివేత

-ముగ్గురిని అరెస్టు చేసిన ఎన్ ఫోర్స్ మెంట్

ఉమ్మడి నిజామాబాద్ బ్యూరో, అక్టోబర్ 06, (తెలంగాణ పత్రిక)



ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి ఆదేశాల మేరకు ఎన్ ఫోర్స్ మెంట్ టీం నగరంలో ఎండుగంజాయి విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులో తీసుకున్నట్లు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ విలాస్, ఎన్ ఫోర్స్ మెంట్ సిఐ వెంకటేశ్ తెలిపారు. సిఐ తెలిపిన వివరాల ప్రకారం ఒడిస్సా రాష్ట్రంకు చెందిన ఓ మైనర్ బాలుడితో కలిసి సిరికొండకు చెందిన వంశీ, తొర్రి తరుణ్ లు తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి నిజామాబాద్ నగరంలో ఎక్కువ ధరకు అమ్ముతుండగా పక్కా సమాచారం మేరకు ఎన్ ఫోర్స్ మెంట్ సిఐ ఎండుగంజాయి అమ్మడానికి వచ్చిన ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి 7కిలోల 700 గ్రాముల ఎండుగంజాయి, 2 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎన్ ఫోర్స్ మెంట్ ఎస్సై రాంకుమార్, హెడ్ కానిస్టేబుళ్లు నారాయణరెడ్డి, రాజన్న, భూమన్న, హెడ్ కానిస్టేబుల్ భోజన్న, విష్ణు, అవినాష్, శ్యాం, సాయి, ఉత్తమ్, రాంబచ్చన్, ఆశన్న, లక్ష్మణ్, గంగారాం, మంజుల, సుకన్యలు పాల్గొన్నారు. ఎవరికైనా గంజాయి గురించి సమాచారం తెలిస్తే 8712658971 కు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# బిఆర్ఎస్ పాలనలో కాంగ్రెస్ కార్యకర్తలపై దౌర్జన్యం జరిగింది

**-కార్యకర్తలకు మద్దతుగా విలేకరుల సమావేశంలో ప్రశ్నించిన మాజీమంత్రి.**

**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 6**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్లో సోమవారం మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2014 నుండి 2023 వరకు స్వేచ్ఛ సమానత్వం కరువై,నిర్బంధం తీవ్రతరం కావడం,బిఆర్ఎస్ నియంతృత్వ పోకడ తో ప్రజలు మార్పు కోరుకొని,కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడంతో రాష్ట్రంలో ప్రజాస్వామ్యయుత వాతావరణం నెలకొన్నప్పటికి జగిత్యాల లో మాత్రం బీఆర్ఎస్ పోకడ కొనసాగుతోంది.పోలీస్ యంత్రాంగం కాంగ్రెస్ కార్యకర్తల పై తప్పుడు కేసులు నమోదు చేసిన పోకడ ఇంకా కొనసాగుతోంది . బాలేపల్లి లో బిల్లు చెల్లింపు విషయంలో జాయింట్ పవర్ అంశంలో సర్పంచ్ భూపతిరెడ్డి పై దాడితో అతడి కాలు విరిగిన విషయం తెలిసిందే.బాలేపల్లి ఉప సర్పంచ్ బొక్కల గంగారెడ్డి, సర్పంచ్ భూపతి రెడ్డితో పాటు రేవంత్ రెడ్డి పై దాడి చేసిన మాట వాస్తవం అని మేజిస్ట్రేట్ ఎదుట అంగీకరించడంతో 10 వేల జరిమానా విధించారు.బీఆర్ఎస్ పాలనలో కాంగ్రెస్ కార్యకర్తల పై దౌర్జన్యం జరిగింది.ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెసు ప్రభుత్వం ఉన్నప్పటికీ అదే దౌర్జన్యం కొనసాగుతోంది.బాలేపల్లి లో రేవంత్ రెడ్డి



పై గంగారెడ్డి అనుచరులు బండలతో దాడి చేశారు. దీంతో కార్తీక్ అనే మధ్య వర్తికి తగిలింది.రేవంత్ రెడ్డి పై పారతో దాడి చేసే ప్రయత్నం జరిగింది.రేవంత్ రెడ్డి పై దాడి చేస్తున్నారని గ్రామంలో శాంతి నెలకొల్పాలని డయల్ 100కు గ్రామస్థుడు మల్లేశం అనే వ్యక్తి కాల్ చేశాడు.పోలీసులకు సమాచారం ఇచ్చిన మల్లేశంను,మధ్యవర్తిగా ఉన్న తిరుపతి రెడ్డి నీ నేరస్థుడిగా కేసు నమోదు చేశారు.పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు వెళ్లిన రేవంత్ రెడ్డిని అరెస్ట్ చేసి జ్యుడీషియల్ కస్టడీకి పంపించారు.గంగా రెడ్డి తనను బండ రాయితో కొట్టాడని కుట్రపూరితంగా ఫిర్యాదు చేస్తే ఎటువంటి విచారణ చేపట్టకుండా కేసు పెట్టడం తో 307 కింద కేసు నమోదు చేశారు.మెడికల్ ఎవిడెన్స్ లో సాధారణ గాయంగా పేర్కొన్నప్పటికీ హత్యాయత్నం కింద కేసు నమోదు చేశారు. బీఆర్ఎస్ పాలనలో 2023లో గ్రామ పంచాయతీ ఆవరణలో ఇద్దరు బండ రాళ్లతో కొట్టుకున్నారని కాంగ్రెస్ కార్యకర్త పై 307, బీఎన్ఎస్ 324 కేసు నమోదు చేశారు.రాష్ట్రంలో బీఆర్ఎస్ రాజ్యం నడుస్తుందా.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు రక్షణ లేకపోతే ఎవరికి రక్షణ కల్పిస్తుంది.2023 లో గంగా రెడ్డి పై కేసు నమోదు చేసిన ఎస్సై ప్రస్తుతం ఉండి కూడా పూర్వపు కేసుపై పూర్తి అవగాహన ఉన్నప్పటికీ రేవంత్ రెడ్డిపై కేసు నమోదు చేసి,జ్యుడీషియల్ కస్టడీకి పంపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లో ఉందా,బీఆర్ఎస్ అధికారంలో ఉందా.ఈ అంశంపై నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలని డీఎస్పీ,సీఐ,ఎస్సై దృష్టికి తీసుకెళ్ళడం జరిగింది. జగిత్యాల లో జరిగిన సంఘటనలను డీజిపి దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాను. జైలులో ఉన్న వ్యక్తి కుటుంబ సభ్యులను బెదిరిస్తున్నారు. రాయికల్ లో కాంగ్రెస్ కార్యకర్త పై దాడి చేసి, అతడి పైనే కేసు నమోదు చేశారు.అనాడు బీ ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల పై దౌర్జన్యం కొనసాగింది.రేవంత్ రెడ్డి ప్రాణ రక్షణ కోసం పోలీస్ స్టేషన్ కు వస్తె అరెస్ట్ చేస్తారా.ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి కూడా తీసుకెళ్తాను అని జీవన్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా ఎల్లమ్మతల్లి బోనాలు

**-బోనాలు, డప్పుచప్పులతో మారుమోగిన నర్సంపేట.**

**-ఎల్లమ్మ తల్లి,కంఠమహేశ్వర స్వామికి వందలాది బోనాల సమర్పణ**

**నర్సంపేట అక్టోబర్ 6 తెలంగాణ పత్రిక**

నర్సంపేట పట్టణంలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో కంఠమహేశ్వర స్వామి ఉత్సవాలలో భాగంగా మూడవరోజు రేణుక ఎల్లమ్మ తల్లికి బోనాలను కన్నుల పండుగగా నిర్వహించారు. పట్టణ గౌడ సంఘం అధ్యక్షుడు కోలా వెంకటేశ్వర్లు గౌడ్ కార్యదర్శి మద్దెల శ్రీనివాస్ గౌడ్, గౌడ సంఘం కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగిన కంఠమహేశ్వర స్వామి మహోత్సవాలు నర్సంపేటలో నిర్వహిస్తున్నారు.గౌడ కుల ఆరాధ్య దైవం శ్రీ కంఠమహేశ్వర స్వామి సురామాంబ, రేణుక ఎల్లమ్మ వనం మైసమ్మ, దేవతల ఉత్సవాలు నర్సంపేట పట్టణంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో కంఠమహేశ్వరస్వామి రేణుక ఎల్లమ్మ లకు బోనాలతో నర్సంపేట పట్టణంలోని గౌడ కులస్తులందరూ , ఘటంకుండ పెద్దమనిషి, సారకోళ్ల పెద్దమనిషి, జయలక్ష్మి సెంటర్ నుండి పట్టణంలోని భవాని ఎలక్ట్రానిక్స్, ఫిష్ మార్కెట్ ద్వారా మహాత్మా గాంధీ విగ్రహం నుండి రామకృష్ణ దుకాణం నుండి సర్వకాస్ జెండా గద్ద నుండి ద్వారక పేట బైపాస్ రోడ్డు కల్లుమండ్వా నుండి శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయం వరకు,పురవీధుల వెంట భాజా భజంత్రీలు నృత్యాలతో కదిలారు.పాకాల రోడ్డు కూడలిలో జెట్టి కళాకారులు చేసిన విన్యాసాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. జెట్టి కళాకారులు





పట్టుపోసి వివిధ కళారూపాలను ప్రదర్శించారు ఎల్లమ్మ తల్లి వేషాధారణ పలువురిని ఆకట్టుకున్నది.ఎల్లమ్మ నృత్యధారణ డప్పు కళాకారుల నృత్యాలతో నర్సంపేట పట్టణం మారుమోగింది. శ్రీకంఠమహేశ్వర స్వామి దేవాలయం చేరుకొని శ్రీ కంఠమహేశ్వర స్వామి, సురామాంబా, దేవతల కళ్యాణం పూజారులు నిర్వహించారు. అనంతరం రేణుక ఎల్లమ్మకు గావు పట్టడం కార్యక్రమాన్ని ఎల్లమ్మ తల్లి పూజారులు నిర్వహించారు. కన్నుల పండుగ బోనాల పర్వదినం ఘనంగా జరిగింది. ప్రతి ఇంటి నుంచి బోనాలు తరలివచ్చాయి. గౌడ కుటుంబాలు పట్టణంలో ఉన్న ప్రతి ఒక్క కుటుంబం బోనాలను చేసి ఎల్లమ్మతల్లికి వందలాది బోనాలు సమర్పించారు. కొబ్బరికాయలు కొట్టి పూజలు చేశారు. ధూప దీప నైవేద్యాలతో వారివారి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శ్రీ కోల వెంకటేశ్వర్లు గౌడ్, ప్రధాన కార్యదర్శి మద్దెల శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు గాదగొని సాంబయ్య గౌడ్, ఆర్థిక కార్యదర్శులు నాతి సధానందం గౌడ్, గిరగాని కిరణ్ గౌడ్, డైరెక్టర్స్ తాళ్ళ పెల్లి శ్రీనివాస్ గౌడ్, మొగల గాని సురేష్ గౌడ్, వేముల కృష్ణ గౌడ్, గిరగాని రమేష్ గౌడ్, నాగేల్లి ప్రమోద్ గౌడ్,చుక్క రవి గౌడ్, బొట్టు పెద్దమనిషి కొయ్యడి కొమురయ్య గౌడ్, సారుకోల పెద్దమనిషి గిరగాని చంద్రమౌళి గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ నాగలి వెంకటనారాయణ గౌడ్, బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు సోల్తి సారయ్య గౌడ్, మాజీ కౌన్సిలర్ వేముల సాంబయ్య గౌడ్, గౌడ వెల్ఫేర్ అధ్యక్షులు గండి లింగయ్య గౌడ్, కార్యదర్శి మాచర్ల అయిలు మల్లు, ఉడుగుల శ్రీనివాస్ గౌడ్, గౌడ్ మాజీ అధ్యక్షులు వరుసగా ఐలు సమ్మయ్య గౌడ్, చుక్క కనుకయ్య గౌడ్, పుల్లూరి చిన్న రవి గౌడ్, గిరగాని సాంబయ్య గౌడ్, గౌడ వెల్ఫేర్ సభ్యులు బూర వేణు గౌడ్, గండి రాము గౌడ్, కక్కెర్ల అశోక్ గౌడ్, గంధం చంద్రమౌళి గౌడ్, తాళ్ళపెల్లి చంద్రమౌళి గౌడ్, డాక్టర్ పుల్లూరు శ్రీనివాస్ గౌడ్,కొయ్యడి సంపత్ గౌడ్, రామగోని సుధాకర్ గౌడ్, గౌడ జన హక్కుల పోరాట రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్,జిల్లా అధ్యక్షుడు గోపగాని వెంకటేశ్వర్లు గౌడ్,డివిజన్ అధ్యక్షులు కందుల శ్రీనివాస్ గౌడ్, గౌడ సంఘం నేతలు సీనియర్ రిపోర్టర్స్ కారుపోతుల విజయ్ కుమార్ గౌడ్,వడ్లకొండ పవిత్రన్ గౌడ్, గొడిశాల సదానందం గౌడ్,బుర్ర వేణు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాల పట్ల అప్రమత్తత అవగాహన తప్పనిసరి

**-నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య**

**నిజామాబాద్ బ్యూరో, అక్టోబర్ 6, (తెలంగాణ పత్రిక)**

సైబర్ మోసాల పట్ల నిజామాబాద్ జిల్లా ప్రజలు అవగాహనతో అప్రమత్తలతో వ్యవహరించాలని నిజామాబాదు పోలీస్ కమిషనర్ సాయి చైతన్య సూచించారు. నిజామాబాదు జిల్లా పోలీసు సైబర్ కార్యాలయానికి గత నెల రోజులలో 8 ఫిర్యాదులు అందాయని తెలిపారు.. అందులో ముఖ్యంగా సోషల్ మీడియా ఫ్రాడ్, డిజిటల్ మార్కెటింగ్ ఫ్రాడ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, డిజిటల్ అరెస్ట్ ఫ్రాడ్ చలామణి మొదలగు మోసాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.. వాటిపట్ల అప్రమత్తతతో వ్యవహరించాలని వాటిని నమ్మవద్దని సూచించారు. ఎవరైనా సైబర్ నేరాల ఉచ్చులో పడ్డట్లయితే 1930 ద్వారా సైబర్ క్రైమ్ రిపోర్ట్ చేయవచ్చని లేదా డయల్ 100 కు ఫోన్ చేయాలని లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ సంప్రదించాలని లేదా ఆన్ లైన్ లో సైబర్ క్రైమ్ లాగిన్ అయి రిపోర్ట్ చేయగలరని సూచించారు.. ఆర్థికపరమైన నష్టాలు జరిగిన వెంటనే గ్రహించి గంటలోపు ఫిర్యాదు చేస్తే జాతీయ



సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ కు సంప్రదించిన వారి అకౌంట్లో డబ్బులను ఆపి ఉంచడం జరుగుతుందని తెలిపారు. ప్రతివారం నిజామాబాద్ జిల్లా సైబర్ క్రైమ్ బృందంతో గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రస్తుత సమాజంలో జరుగుతున్న నేరాల పై చైతన్య పరచడం జరుగుతుందని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ వారియర్ను ఏర్పాటు చేసి సైబర్ క్రైమ్ పై విద్యార్థులకు ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా యువతను నిరుద్యోగ అవకాశాల పేరుతో సైబర్ క్రైమ్ బాధితులు తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని ఆశ చూపి వారి ద్వారా డబ్బులను లూటీ చేయడం జరుగుతుందని దీనిపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నిజామాబాదు సి.సి.పి.యస్ లో మార్చ్ 2025 నుండి సెప్టెంబర్ 2025 వరకు మొత్తం నమోదు అయ్యిన సైబర్ కేసుల సంఖ్య 33 లో కోల్పోయిన డబ్బులు మొత్తం నాలుగు కోట్ల 82 లక్షలకు పైగా కోల్పోతే వాటిల్లో 87 లక్షల వరకూ రికవరీ అయ్యాయని తెలిపారు. వివద రకాలైన సైబర్ మోసాలలో డిజిటల్ అరెస్ట్, బిజినెస్ ఇన్వెస్ట్ మెంట్ ఫ్రాడ్, సైబర్ స్లేవ్వరీ లతో ప్రజలు బాదితులు అయ్యారన చెప్పారు.. ప్రస్తుత సమాజంలో చాలా రకాలైనటువంటి నేరాలు , సైబర్ క్రైమ్ ద్వారా జరుగుతున్నాయనీ వాటి వల్ల ప్రజలు మోసం పోతున్నారనే విషయాన్ని గ్రహించాలని, ప్రభుత్వం ద్వారా గుర్తించబడిన వాటిని మాత్రమే నమ్మే విధంగా ఉండాలని సూచించారు..

# సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించండి

**- మండల కార్యదర్శి సత్ర పల్లి సాంబశివరావు**



**పినపాక ఆర్ సి,, అక్టోబర్ 06(తెలంగాణ పత్రిక)**

సిపిఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం కామ్రేడ్ తాటి నరసింహారావు అధ్యక్షతన గ్రామంలో జరిగింది తి ర్లపురం గ్రామంలో జరిగింది ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి సత్ర పల్లి సాంబశివరావు మాట్లాడుతూ ప్రజా సమస్య పరిష్కారం వైపు పోరాటాలు చేస్తూ నిత్యం ప్రజల కోసం పోరాడే సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని మణుగూరు మండలంలో పేదలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఎస్సీ ఎస్టీలకు ప్రభుత్వం నుంచి రావలసిన రాయితీలు పథకాలను అందుబాటులోకి తీసుకురావాలని నిర్వాసిత ప్రజల కోసం పోరాటాలు చేస్తున్నటువంటి సిపిఎం అభ్యర్థులను వచ్చే స్థానిక సంస్థలు ఎన్నికలలో ప్రజలు గెలిపించాలని కోరారు ఈ సమావేశంలో సిపిఎం సీనియర్ నాయకులు కొ డిశాల రాములు. సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు దామల్ల వెంకన్న. మడి నరసింహారావు మడి శంకర్. నైనారపు నాగేశ్వరరావు. తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే మురళీ నాయక్ జన్మదినోత్సవ వేడుకలు



**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- అక్టోబర్ 6. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-**

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలం గుండెంగ గ్రామంలో, ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్ జన్మ దిన వేడుకలను, గుండెంగ గ్రామ అధ్యక్షుడు బోడ బోజి నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల నాయకులు చీకటి శ్రీనివాస్, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి అజ్మీర మాలు నాయక్, మాజీ సర్పంచ్ మంగీలాల్, డీలర్ భాస్కర్, బాధవత్ హనుమ, బోడ మహేష్, పంతు, బాలు, హుమ్లా, శ్రీను, నర్సింహా రెడ్డి, యాకుబ్, యాకయ్య, రాజేందర్, సతీష్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ నెలాఖరు వరకు యూరియా పంపిణీ పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-యూరియా పంపిణీ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ 06:-**

వ్యవసాయ అవసరాల కోసం రైతులకు యూరియా పంపిణీ అంశంలో అక్టోబర్ నెలాఖరు వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో యూరియా లభ్యత, పంపిణీ పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షవ్యవసాయ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,వ్యవసాయ అవసరాలకు యూరియా పంపిణీ సంబంధించి పిక్ డిమాండ్ సమయం ముగిసిందని, అధికారులు రిలాక్స్ కాకుండా అక్టోబర్ నెలాఖరు వరకు అప్రమత్తంగా ఉంటూ పెండింగ్ డిమాండ్ కు రైతులకు ఎటువంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు.మన జిల్లా నుంచి స్టాకు పక్క జిల్లాలకు అక్రమంగా తరలి పోకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు సజావుగా జరిగే దిశగా వ్యవసాయ శాఖ తరపు నుంచి పటిష్ట కార్యాచరణ వ్యవసాయ విస్తరణ అధికారుల వారీగా సిద్ధం చేసి పెట్టుకోవాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.ఈ సమావేశంలో వ్యవసాయ సహాయ సంచాలకులు అంజనీ , శ్రీనాథ్, మండల వ్యవసాయ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యను తీర్చిన ఎంపీఓ

**పినపాక ఆర్ సి,, అక్టోబర్ 06(తెలంగాణ పత్రిక)**



మిషన్ భగీరథ పైప్లైన్ సమస్యతో తాగునీటి కోసం ఇబ్బంది పడుతున్న బోటుగూడెం వాసుల సమస్యపై పినపాక ఎంపీఓ తక్షణమే స్పందించారు. సోమవారం పినపాక మండలం బోటుగూడెం గ్రామపంచాయతీ పరిధిలో తాగునీటి సమస్య ఉందని స్థానిక కాంగ్రెస్ నాయకులు కొండేరు సంపత్ తెలపగానే ఎంపీఓ వెంకటేశ్వరరావు తక్షణమే ఆ ప్రాంతాన్ని సందర్శించారు. రెండు మూడు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అప్పటిదాకా పంచాయతీ ట్రాక్టర్ల తో నీటిని అందిస్తామని ఆయన తెలియజేశారు. పంచాయతీ ట్రాక్టర్ ద్వారా తాగునీటిని సమస్య లేకుండా చూడాలని స్థానిక సెక్రటరీ జ్యోతిని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎంపిఒకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. సమస్య తెలిసిన వెంటనే స్పందించటం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## సంగారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి



సంగారెడ్డి ఆగస్టు06(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి..

సంగారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం జరిగింది. ఎస్పీ పరతోష్ పంకాజ్ ప్రజల నుంచి 16 వినోద్ పత్రాలను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పేదలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత ఎస్సైలకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని తెలిపారు. ప్రజల్లో ఉన్నటువంటి బేధాలు విభేదాలు తొలగిపోవడానికి ప్రజావాణి కార్యక్రమం నడుపుతున్నామని ఆయన తెలిపారు. ప్రతి గ్రామంలో ప్రజలందరూ ఒకటిగా ఉండాలని అన్నదమ్ముల్లా అక్క చెల్లెల ఉండి ప్రజలతో సహకారం తీసుకునేలా అలాంటప్పుడు పోలీసులు కూడా సహకారం అందిస్తారని ఆయన తెలియజేశారు. ప్రతివారం వచ్చే ప్రజావాణి పోలీస్ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చేవారు అధిక సమస్యలు ఉంటే నేరుగా తమను సంప్రదించవచ్చని ఆయన తెలిపారు.

## బాధిత కుటుంబాలకు ఎంఎల్ఏ పరామర్శ



కొడకండ్ల అక్టోబర్ 6( తెలంగాణ పత్రిక):

మండలకేంద్రంలో బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సోమవారం పరామర్శించారు.జనగాం జిల్లా పాలకుర్తి నియోజకవర్గంలోని కొడకండ్ల మండల కేంద్రానికి చెందిన మాజీ పాలకుర్తి దేవస్థానం చైర్మన్, మాజీ సర్పంచ్ ఉప్పల సోమయ్య , ఇటీవల మృతి చెందగా,రాపోలు సోమయ్య సతీమణి ఇటీవల అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి వారి ఇండ్లకు వెళ్లి బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. వారికి ధైర్యం నింపుతూ, తమ అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఆమె వెంట స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీ కృష్ణ.



చిట్యాల, తెలంగాణ పత్రిక:

మండల కేంద్రంలోని వెంకట్రావుపల్లి (సి) గ్రామానికి చెందిన జంగా శ్రీధర్(కరెటా) గారి తండ్రి జంగా భద్రయ్య ఇటీవలే అనారోగ్యంతో బాధ పడుతూ మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముఖిరాల మధు వంశీ కృష్ణ.వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చిలుకల రాయకోమురు,మాజీ ఎంపీటీసీ అనిల్,యూత్ నాయకులు అల్లం రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టికల్ 19 (1) (ఏ) ప్రకారం జర్నలిస్టుల హక్కులు రక్షించబడతాయి...సుప్రీం కోర్ట్

-విమర్శల వార్తలు రాసే జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు సరికాదు...

సికింద్రాబాద్/కంటోన్మెంట్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 06:



ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ వార్తలు రాసిన జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు పెట్టటం ఎంత మాత్రమూ సరికాదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. విమర్శనాత్మక వార్తలు రాసిన సదరు జర్నలిస్టును అరెస్టు చేయకుండా మధ్యంతర రక్షణను దేశ అత్యున్నత న్యాయస్థానం మంజూరు చేసింది. తనపై ప్రభుత్వం నమోదు చేసిన కేసును కొట్టివేయాలని కోరుతూ ఉత్తరప్రదేశ్‌కు చెందిన జర్నలిస్ట్ అభిషేక్ ఉపాధ్యాయ్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై సుప్రీంకోర్టు న్యాయ మూర్తులు జస్టిస్ హృషికేష్ రాయ్,జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టితో కూడిన ధర్మాసనం విచారించి,ప్రజాస్వామ్య దేశాల్లో అభిప్రాయాలు వ్యక్తపరిచే స్వేచ్ఛను గౌరవిస్తారు.రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 (1) (ఏ) ప్రకారం జర్నలిస్టుల హక్కులు రక్షించబడతాయి అని సుప్రీంకోర్టు పేర్కొన్నది....

# పినపాక కాంగ్రెస్ అడ్డా..

-కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం లో ఎమ్మెల్యే పాయం...

మణుగూరు అక్టోబర్ 6, తెలంగాణ పత్రిక.





మణుగూరు లోని హనుమాన్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో సోమవారం జరిగిన పెనుపాక నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, డిసిసి అధ్యక్షులు పొదెం వీరయ్య, డిసిసి బ్యాంక్ డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య, మాజీ ఎమ్మెల్యే చందా లింగయ్య దొర పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న నాయకులకు నియోజకవర్గ ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఎన్నికలు రాకపోవడానికి కారణం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కొన్ని డిక్లరేషన్లు ఇచ్చారని, అందులో భాగంగా బీసీలకు 42% డిక్లరేషన్ ఇచ్చిందని అన్నారు. ఈ నేపథ్యంలో బీసీ లకు రిజర్వేషన్ ఇచ్చిన తర్వాత ఎన్నికలకు వెళదామనే ఉద్దేశంతోనే ఈ ఎన్నికలు కాలయాపన జరిగిందే తప్ప మరే ఉద్దేశం లేదని పేర్కొన్నారు. అలాగే రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీ సెల్ ఏర్పాటు చేసి శాసనసభలో బిల్లు ప్రవేశపెడితే కేంద్రంలో బిజెపి ప్రభుత్వం బిల్లును అడ్డుకున్నదని అన్నారు.ఐనా కూడా కేంద్రం బీసీ బిల్లు అడ్డుకున్న తెలంగాణ ప్రభుత్వం ఎన్నికలకు సిద్ధమైందని తెలిపారు. ఈ సందర్భంగా బిల్లును అడ్డుకొనే ప్రయత్నంలో ప్రత్యేక జీవో తీసుకువచ్చి ఎలాగైనా బీసీ సోదరులకు 42% రిజర్వేషన్ ఇవ్వాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఎన్నికలకు ముందుకెళ్తే కోర్టులో పిటిషన్లు పడ్డ సందర్భాలు కోకొల్లలు, కోర్టులలో ఉన్నప్పటికీ ప్రభుత్వం ఎన్నికలు జరగాలని కృత నిశ్చయంతో ముందుకెళ్తూ స్థానిక ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికలు ప్రకటించిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు తమ సూచించిన అభ్యర్థుల దరఖాస్తులను పరిశీలించి తప్పకుండా అవకాశం కల్పిస్తామని అన్నారు, అయితే తమ నిర్ణయించిన అభ్యర్థుల విషయంలో గెలుపు గురించి వారే బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయాలు వేరు,అప్పటి పరిస్థితిలు వేరు నాటి రాజకీయ సమీకరణాలు వేరు, ఇప్పుడు ప్రభుత్వాలు,పదవులు మారాయి, కాంగ్రెస్ పార్టీలో గౌరవం దక్కాలన్న, గౌరవం రావాలన్నా గ్రామస్థాయిలో క్షేత్రస్థాయిలో కార్యకర్తలు, నాయకులు కష్టపడితేనే పార్టీకి ఆ గౌరవం దక్కుతుందని పిలుపునిచ్చారు.పినపాక అంటే కాంగ్రెస్ అడ్డ, జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ ను గెలిపించారు. ఈ ఎన్నికల్లో ఎంపీటీసీ ,జెడ్పిటిసి, సర్పంచ్ స్థానాల్ని, జిల్లాలో జడ్పీ చైర్మన్ కాంగ్రెస్ ను కార్యకర్తలు, నాయకులు గెలిపించుకోవలని ముఖ్య నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు,జిల్లా మహిళా అధ్యక్షురాలు దేవి ప్రసన్న , చందలింగయ్య దొర. అన్ని మండలాల సీనియర్ నాయకులు,మండల అధ్యక్షులు పాల్గొన్నారు. అనంతరం జడ్పీటీసీ, ఎంపిటిసి అభ్యర్థుల ఆశావాహులు దరఖాస్తులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ద్వారా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పొదెం వీరయ్య సేకరించారు.

# అమ్మ దయ ఉంటే అంతా శుభమే జరుగుతుంది

-రాష్ట్ర మార్క్ మాజీ డైరెక్టర్ కొత్వాల

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 6 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బొల్లేరు గూడెంలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కొత్వాల అమ్మ దయ ఉంటే అంతా శుభం జరుగుతుందని,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని,బోల్లేరుగూడెం భద్రకాళి యూత్‌లి ఆధ్వర్యంలోని నిర్వహించిన,శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల, ముగింపు సందర్భంగా,అన్నదానం కార్యక్రమం, నిర్వహించారు. అన్నదానం కార్యక్రమంలో,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, పాల్గొన్నారు.ఈ సందర్భంగా,కొత్వాల, మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు మనందరికీ కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవాల నిర్వాహకులు పత్యం సురేష్,సింగారపు రమేష్,సత్తెనపల్లి శ్రీనాథ్,ఇమ్మడి సాయికుమార్ బ్రదర్స్,బాడిషా శంకర్రావు,మాజీ జడ్పిటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, ధర్మసోత్ ఉపేందర్ నాయక్,శనగ రామచందర్,అశ్విన్,సమ్మిడి జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-ప్రభుత్వ వైద్య శిబిరంలో డాక్టర్ స్పందన

ఆత్మకూర్ అక్టోబర్ 06, (తెలంగాణ పత్రిక):




సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని ప్రాథమిక వైద్య అధికారి డాక్టర్ స్పందన అన్నారు. సోమవారం ఆత్మకూరు మండలంలోని హౌస్ బుజుర్గ్ డాంబర్ ప్లాంట్ లో మండల వైద్యాధికారి డాక్టర్ స్పందన నేతృత్వంలో వైద్య శిబిరము నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ శిబిరంలో 60 మందిని పరీక్షించి మందులు పంపిణీ చేయడం జరిగిందని. బీపీతో నలుగురు షుగర్ తో ఇద్దరు ఫీవర్ తో ఒకరు స్కిన్ డిసీస్ తో 15 మందిని పరీక్షించి మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. మాట్లాడుతూ ప్రాథమిక చికిత్స విధానాలు, సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. ఈ శిబిరంలో డాక్టర్ కె నర్సింగరావు పిడిఎమ్ఓ, ఏఎన్ఎంలు సజీనా, హేమలత ,ఆశాలు ప్లాంట్ ప్రాజెక్టు మేనేజర్ వై. నాంచారయ్య, దుర్గ ప్రసాద్, సిహెచ్ఓ జునేది ,హెచ్.ఎస్ సంపత్, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రా ప్రజావాణికి రహదారుల ఆక్రమణలపై ఫిర్యాదులు

-హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్..

సికింద్రాబాద్/కంటోన్మెంట్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 06:




అనుమతులు లేని లే ఔట్లలో రహదారులు,పార్కులు ఆక్రమణకు గురౌతున్నాయి.60 అడుగుల వెడల్పుతో ఉండాల్సిన రహదారులను ఇరువైపులా ఆక్రమణలు జరుగుతున్నాయి. దుకాణదారులు డబ్బాలు పెట్టి వ్యాపారాలు చేసుకుంటున్నారని,ఖాళీ చేయమంటే దాడి చేస్తున్నారంటూ పలువురు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. అనుమతి లేని లేఔట్లలో ప్లాట్లు కొని సరైన రహదారులు,పార్కులు లేక ఇబ్బందులు పడొద్దని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సూచించారు.హెచ్ ఎండీఏ, డీటీసీపీ అనుమతి పొందిన లే ఔట్లలో ప్లాట్లు కొంటే రహదారులు, పార్కులు నిర్దేశిత లెక్కల ప్రకారం ఉంటాయన్నారు.బొల్లారం మున్సిపాలిటీలోని ఎన్‌రిచ్ ప్రాంతంలో సర్వే నంబరు 83 లో వరకుంట చెరువు కబ్జాలను నివారించాలని,బాచుపల్లి మండలంలోని నిజాంపేట సర్వే నంబరు 233/15లో ప్రభుత్వ భూమి కబ్జా అవుతోందని స్థానికులు ఫిర్యాదు చేశారు.మేడ్చల్ జిల్లా కాప్రా మండలం జవహర్‌నగర్ విలేజ్‌లో తన తండ్రి ఆర్మీ ఉద్యోగి కావడంతో అప్పట్లో ఇచ్చిన భూమిని స్థానికంగా ఉన్నవారు కబ్జా చేసేశారని అతని కుమారుడు ఫిర్యాదు చేశారు.ఇలా సోమవారం హైడ్రా ప్రజావాణికి మొత్తం 41 ఫిర్యాదులు అందాయి..ఇందులో ఎక్కువగా రహదారులు,పార్కుల ఆక్రమణలే ఉన్నాయి. ఈ ఫిర్యాదులను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ పరిశీలించి వాటి పరిష్కార బాధ్యతలను సంబంధిత అధికారులకు అప్పగించారు..

# ఏడు కిలోల ఎండు గంజాయి స్వాధీనం

నిజామాబాద్ బ్యూరో, అక్టోబర్ 6, తెలంగాణ పత్రిక



నిజామాబాద్ ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ సోమిరెడ్డి ఆదేశానుసారం ఎన్ ఫోర్స్ మెంట్ టీం సభ్యులు సోమవారం ఎండు గంజాయిని పట్టుకున్నారు.. గంజాయి అమ్మడానికి వచ్చిన ముగ్గురిని అదుపులోకి తీసుకొన్నారు. వారివద్ద నుండి 7.700 కిలోల ఎండు గంజాయిని స్వాదీనం చేసుకున్నారు. వారి వద్ద నుంచి సెల్ ఫోన్ లను కూడా స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్టు ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ సీఐ వెంకటేష్ తెలిపారు.. ముగ్గురు నిందితులలో ఒకరు ఒడిస్సా రాష్ట్రానికి చెందిన మైనర్ బాలుడు మిగతా ఇద్దరు వలం వంశి తరుణ్ నిజామాబాద్ జిల్లాకు చెందిన వ్యక్తులను రిమాండ్ నిమిత్తం నిజామాబాద్ వారికి అప్పగించడం జరిగిందని వివరించారు. వీరు ముగ్గురు ఓడిన్నా రాష్ట్రం నుండి తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి, నిజామాబాద్ నగరంలో ఎక్కువ ధరకు అమ్ముతుండగా సమాచారం మేరకు ఏ ఈ ఎస్ విలాస్, సీఐ వెంకటేష్ ఆధ్వర్యంలో దాడిచేసి పట్టుకోవడం జరిగిందని తెలిపారు. ఈ దాడుల్లో ఎస్సై రాంకుమార్, హెడ్ కానిస్టేబుల్ లు నారాయణరెడ్డి, రాజన్న, భూమన్నలు, కానిస్టేబుల్ లు భీజన్న, విష్ణు, అవినాష్, శ్యామ్, సాయి, ఉత్తమ్, రాంబచ్చన్, ఆశన్న, లక్ష్మణ్, గంగారాం, మంజుల, సుకన్య పాల్గొన్నారు.. ఎవరికైనా గంజాయి గురించి సమాచారం తెలిస్తే 87126 58971 కు ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు..

# ఎన్నికల విధులు నిష్పక్షపాతంగా నిర్వహించాలి -పి ప్రావీణ్య, జిల్లా కలెక్టర్

సంగారెడ్డి అక్టోబర్ 06 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....

సంగారెడ్డి జిల్లాజడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు శిక్షణ మాస్టర్ ట్రైనర్ లతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ, ఎన్నికల నిర్వహణపై సమగ్ర అవగాహన ఎన్నికల విధుల పట్ల పరిపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. సోమవారం సంగారెడ్డి జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నోడల్ అధికారులు, జిల్లాలోని సబ్ కలెక్టర్ , ఆర్డీవోలు, జడ్పీ టీసీ ఆర్ ఓలు , ఎంపిటిసి ఆర్ ఓ లు , క్లస్టర్ అధికారులు ,డి ఎల్ పి ఓ లు ఎంపీడీవోలు ,తాసిల్దార్ లు, ఎంపీఓల కు ఎన్నికల నిర్వహణపై మాస్టర్ ట్రైనర్లతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య మాట్లాడారు ు ఎన్నికల విధుల పట్ల పరిపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, సమర్థవంతంగా నిర్వహించాలని రిటర్నింగ్ అధికారులు ఎన్నికల విధులు నిష్పక్షపాతంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఎం.పీ.టీ.సీ, జెడ్.పీ.టీ.సీ ఎన్నికల నిర్వహణ కోసం ముందస్తుగానే అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. నియమ, నిబంధనలపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకోవాలని, ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా నిబంధలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను ఎంతో జాగ్రత్తగా, పూర్తి పారదర్శకంగా నిర్వర్తించాలని హితవు పలికారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రకటనను అనుసరిస్తూ జిల్లాలో ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలు రెండో విడతల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎంపీటీసీ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ ఆయా మండలాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాలలో, జడ్పిటిసి సభ్యుల నామినేషన్ల స్వీకరణ జిల్లా పరిషత్ కార్యాలయంలో స్వీకరించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. నామినేషన్ల స్వీకరణ నుండి అభ్యర్థుల తుది జాబితా ప్రకటన వరకు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా పనిచేయాలన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణలో ఎన్నికల రిటర్నింగ్ అధికారుల పాత్ర ఎంతో ప్రాముఖ్యతతో కూడుకున్నదన్నారు. ఎన్నికల సంఘం ఏర్పాటు చేసిన ఎన్నికల నిబంధనల మేరకు అభ్యర్థుల నుండి నామినేషన్లు స్వీకరణ స్క్రూటీని,విత్ డ్రా, గుర్తుల కేటాయింపు ప్రక్రియ తో పాటు ఎన్నికల నిర్వహణ సజావుగా జరిగేలా చూడాలన్నారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించాలని, సమయ పాలనను




పక్కాగా పాటించాలన్నారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులతో పాటు వారి ప్రతిపాదకులు స్థానికులేనా అన్నది ఓటరు జాబితా ఆధారంగా నిర్ధారణ చేసుకోవాలని సూచించారు. అభ్యర్థి సహా ముగ్గురిని మాత్రమే లోనికి అనుమతించాలని అన్నారు. నామినేషన్ల ఉపసంహరణ కోసం అభ్యర్థులు కాకుండా, వారి తరపున ప్రతిపాదకులు వచ్చిన సమయంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతనే ఉపసంహరణకు అనుమతించాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికలలో పోటీలో నిలబడే అభ్యర్థులు ప్రత్యేక బ్యాంకు అకౌంట్ ఖాతా ఎన్నికల నామినేషన్ల సమయంలో ఇవ్వాలని ఎన్నికల ఖర్చులు మొత్తం ఈ ఖాతా నుండే నిర్వహించాలని అన్నారు. ఎన్నికల్లో పోటీల్లో ఉండే అభ్యర్థులపై వచ్చే పెయిడ్ ఆర్టికల్ వార్తలను ఎన్నికల సిబ్బంది సేకరించాలన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఎన్నికల నియమ నిబంధనలపై అధికారులు అవగాహన కల్పించాలని నిబంధనల ప్రకారం అభ్యర్థులు ఎన్నికల్లో పోటీ చేసేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారులకు నోడల్ అధికారులకు మండల స్థాయి అధికారులకు కలెక్టర్ సూచించారు. బ్యాలెట్ పేపర్ లో అభ్యర్థుల పేర్లను తెలుగు అక్షర క్రమం ఆధారంగా వరుసగా ముద్రించాల్సి ఉంటుందని అన్నారు. అభ్యర్థులు ఎన్ని సెట్ల నామినేషన్లు సమర్పిస్తే, అన్ని నామినేషన్ల దరఖాస్తులను తప్పనిసరిగా పరిశీలించాలని, వాటిలో ఎన్ని ఆమోదించబడ్డాయి, ఎన్ని తిరస్కరణకు గురయ్యాయి, అందుకు గల కారణాలు ఏమిటీ అనే అంశాలను వెల్లడించాల్సి ఉంటుందని తెలిపారు. నామినేషన్లను నిబంధనలకు అనుగుణంగా సరైన పద్ధతిలో సమర్పించేలా అభ్యర్థులకు సహకారం అందించేందుకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఆర్.ఓ, ఏ.ఆర్.ఓల సందేహాలను నివృత్తి చేసేందుకు వీలుగా జెడ్పీ సీ.ఈ.ఓ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నోటిఫికేషన్ జారీ చేయడానికి ముందే మాక్ నామినేషన్ ప్రక్రియను నిర్వహించుకోవాలని, దీనివల్ల ఎన్నికల నిర్వహణలో తప్పిదాలకు తావులేకుండా జాగ్రత్త పడవచ్చని హితవు పలికారు. నోటిఫికేషన్ జారీ చేసిన నాటి నుండి ప్రతి రోజు త్వరితగతిన డైలీ రిపోర్టును పంపించాలని,



సంబంధిత వెబ్ సైట్లో అభ్యర్థుల నామినేషన్ పత్రాలను స్కాన్ చేసి అప్లోడ్ చేయాలని సూచించారు. నామినేషన్ల స్వీకరణ చివరి సమయంలో, విత్ డ్రా సమయాల్లో వీడియో చిత్రీకరణ చేయిస్తే, అవి తగిన ఆధారాలుగా ఉపయోగపడతాయని తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ నిబంధనలకు అనుగుణంగా పక్కాగా జరిగితే, పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు సజావుగా జరిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నోటిఫికేషన్ జారీ, నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆర్.ఓలు, సహాయ ఆర్.ఓలకు కలెక్టర్ మార్గనిర్దేశం చేశారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా, ఏమాత్రం సంకోచించకుండా పై అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఏ దశలోనూ సొంత నిర్ణయాలు తీసుకోకుండా, రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా విధులు నిర్వర్తిస్తూ స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను సాఫీగా పూర్తి చేయాలని ,ఓటర్లను ప్రభావితం చేసే అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి ఎన్నిక ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా అమలు చేయాలని అన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి : పరితోష్ పంకజ్, జిల్లా ఎస్పీస్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటుతో పాటు బ్యాలెట్ బాక్సులు పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాల నుండి పోలింగ్ కేంద్రాల వరకు తరలింపు ఎన్నికల అనంతరం బ్యాలెట్ బాక్స్ లను స్ట్రాంగ్ రూములకు తరలింపు స్ట్రాంగ్ రూముల వద్ద భద్రత ఏర్పాట్లు కు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఎన్నికల నిర్వహణకు రూట్ల వారీగా సిబ్బంది ని నియమించి ప్రశాంత వాతావరణంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ,జడ్పీసీఈఓ జానకిరెడ్డి , నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి , డి పి ఓ సాయి బాబా , ఆర్ ఓ లు , ఎంపీడీవోలు ,తాసిల్దార్ లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కొనిజర్ల జడ్పీటీసీ బరిలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు

-బాధావత్ సైదులు నాయక్

-రాజ్యసభ సభ్యులు రేణుకా చౌదరి అనుచరుడుగా మండల వ్యాప్తంగా ప్రత్యేక పేరుగాంచిన సైదులు

-ఎస్టీ సామాజిక వర్గంలో బలమైన నేతగా మండలంలో ప్రత్యేక గుర్తింపు

అక్టోబర్ 6 కొనిజర్ల (తెలంగాణ పత్రిక)

కొనిజర్ల జడ్పీటీసీ ఎన్నికల బరిలో మండలంలోని ఉప్పల్ చెలక గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కొనిజర్ల మండల మాజీ అధ్యక్షులు కాంగ్రెస్ కిసాన్ కేత్ జిల్లా కార్యదర్శి, ఉప్పలచెలక మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాదావత్ సైదులు నాయక్ పోటీలో ఉన్నట్లు సమాచారం సమాచారం. ఈ మేరకు ఆయన పార్టీ పెద్దలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిసింది. రాజ్యసభ



సభ్యులు రేణుకాచౌదరికి ప్రధాన అనుచరుడుగా ఉండటంతో పాటు 25 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం కలిగిన నేతగా ప్రత్యేక గుర్తింపు ఆయన సొంతం. రేణుక చౌదరి తోపాటు ఖమ్మం జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులతో ఆయన అందుబాటులో ఉంటాడు. కొనిజర్ల మండల వ్యాప్తంగా సైదులు అంటే తెలియని వారు ఉండరు. అదేవిధంగా లంబాడి సేవా సమితి జిల్లా అధ్యక్షులుగా తమ సామాజిక వర్గంలో ప్రత్యేక గుర్తింపు కలిగిన నాయకుడు ఈ సారి స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పిటిసి ఎస్టీకి రిజర్వుడు కావడంతో ఆయన బరిలోకి దిగే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. కొనిజర్ల మండలంలోని ఉప్పల్ చెలక గ్రామానికి చెందిన ఆయన గతంలో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించారు. పాలనపరంగా ఆయనకు ప్రజల్లో మంచి పట్టు ఉండటంతో పాటు అన్ని విషయాలపై మంచి అవగాహన కలిగిన నాయకుడిగా మృదు స్వభావిగా పేరుపొందారు. కొనిజర్ల మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ప్రజలకు ఆయన సుపరిచితులు. అదేవిధంగా కాంగ్రెస్ తో పాటు ఇతర పార్టీల నాయకులతో కూడా ఆయనకు మంచి సంబంధాలు ఉండటంతో ఆయన బరిలో ఉంటే ప్రత

# విమర్శల వార్తలు రాసే జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు సరికాదు

-ఆర్టికల్ 19 (1) (ఏ) ప్రకారం జర్నలిస్టుల హక్కులు రక్షించబడతాయి...సుప్రీం కోర్ట్

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 6 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, హైదరాబాద్:- సుప్రీం కోర్ట్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ వార్తలు రాసిన జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు పెట్టటం ఎంత మాత్రమూ సరికాదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. విమర్శనాత్మక వార్తలు రాసిన సదరు జర్నలిస్టును అరెస్టు చేయకుండా మధ్యంతర రక్షణను దేశ అత్యున్నత న్యాయస్థానం మంజూరు చేసింది. తనపై ప్రభుత్వం నమోదు చేసిన కేసును కొట్టివేయాలని కోరుతూ ఉత్తరప్రదేశ్‌కు చెందిన జర్నలిస్ట్



అభిషేక్ ఉపాధ్యాయ్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ హృషికేష్ రాయ్, జస్టిస్ ఎస్వీఎన్ భట్టితో కూడిన ధర్మాసనం విచారించి.. 'ప్రజాస్వామ్య దేశాల్లో అభిప్రాయాలు వ్యక్తపరిచే స్వేచ్ఛను గౌరవిస్తారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 (1) (ఏ) ప్రకారం జర్నలిస్టుల హక్కులు రక్షించబడతాయి' అని సుప్రీంకోర్టు పేర్కొన్నది.. సీనియర్ జర్నలిస్టు, తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్,ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు, కొప్పుల రమేష్



# మానవత్వం చాటుకున్న ట్రాఫిక్ ఎస్సై గడ్డం ప్రవీణ్

కొత్తగూడెం ఆర్సి అక్టోబర్ 6 (తెలంగాణ పత్రిక)




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,కొత్తగూడెం:-సోమవారం సాయంత్రం బోడగుట్టకు చెందిన ఖలీల్ పాషా బస్టాండ్ ప్రాంతంలోని ఆర్టీసీ బంక్ వద్ద జరిగిన ద్విచక్రవాహన ప్రమాదంలో తీవ్ర గాయాల పాలయ్యాడు. అదే సమయంలో అటుగా వెళ్తున్న ట్రాఫిక్ ఎస్సై గడ్డం ప్రవీణ్ కుమార్ తక్షణమే స్పందించి ఖలీల్ పాషాను తన వాహనంలో ఆస్పత్రికి తీసుకుని వెళ్లి అక్కడ ప్రథమ చికిత్స చేయించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రమాదం గురించి సమాచారం అందించారు. మానవత్వంతో స్పందించి దగ్గరుండి ఆసుపత్రికి తరలించిన ఎస్సై ప్రవీణ్ కుమార్ కు క్షతగాత్రుడు ఖలీల్ కుటుంబ సభ్యులతో పాటుగా ఘటన స్థలంలో ఉన్న ప్రజలు కృతజ్ఞతలు తెలిపి అభినందించారు.

# మరో నలుగురు అభాగ్యులకు ఆశ్రమం కల్పించిన నర్సగౌడ్




గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 6

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కేంద్రంలోని మా అనాథ అబాగ్యుల వృద్ధాశ్రమంలో మరో నలుగురు అనాథ అబాగ్యులకు ఆశ్రమ నిర్వాహకులు, నంది అవార్డు గ్రహీత మల్లుగారి నర్సయ్య గౌడ్ ఆశ్రయం కల్పించారు కొలనూరి గ్రామానికి చెందిన అంగవైకల్యం గల జక్కని సత్యనారాయణ జగిత్యాల కు చెందిన వేముల లక్ష్మిపతి తోపాటు వృద్ధ దంపతులైన గాజుల లింబాద్రి రేణుక లకు ఆశ్రయం కల్పించారు అనంతరం నర్సాగౌడ్ మాట్లాడుతూ అభాగ్యులకు వృద్ధులకు వికలాంగులకు జీవిత చరమాంకంలో సేవ చేసుకునే అదృష్టం కలిగినందుకు నాకు ఆనందంగా ఉందని తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణకు శాపం

-ప్రతి కార్యకర్త ఒక సైనికునీల పనిచేయాలి

-స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి ఖాయం

-బి ఆర్ ఎస్ మండల నాయకులు కొప్పుల ఉపేందర్ రెడ్డి

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 6 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



పాలేరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి ఆదేశానుసారం బీఆర్ఎస్ పార్టీ కొప్పుల ఉపేందర్ రెడ్డి నాయకత్వం లో బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించిన అభ్యర్థుల గెలుపుకు ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల శక్తి మంచం లేకుండా పనిచేసే పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండలంలో ఎంపీటీసీ సర్పంచుల ఎన్నికలు ఎప్పుడైనా రావచ్చని , ప్రతి ఒక్క కార్యకర్త యుద్ధానికి సిద్ధమై ఉండాలని స్థానిక ఎన్నికల్లో గెలుపు కాదు ముఖ్యం మెజారిటీ ముఖ్యం అన్నారు.

# లీగల్ ఎయిడ్ డి అడిక్షన్ సెంటర్ ప్రారంభం




అక్టోబర్ 6 ఖమ్మం టౌన్ (తెలంగాణ పత్రిక)

ఖమ్మం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వారి ఆధ్వర్యంలో ఖమ్మం గవర్నమెంట్ హాస్పిటల్ నందు లీగల్ ఎయిడ్ క్లినిక్ డి అడిక్షన్ సెంటర్ ను ఖమ్మం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ జడ్జి కె.వి. చంద్రశేఖరరావుప్రారంభించారు ఈ యొక్క కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ క్లినిక్ ను డి అడిక్షన్ సెంటర్ ను ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని అదేవిధంగా ఉచిత న్యాయ సేవలు న్యాయ సలహాలు కూడా వినియోగించుకోవాలని అలాగే ఈ క్లినిక్ ప్రతి శనివారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు అందుబాటులో ఉంటాయని ఈ క్లినికల్ నందు పారా లీగల్ వాలంటీర్స్ ఉంటారని కనుక ప్రతి ఒక్కరు ఉచిత న్యాయ సేవలు న్యాయ సలహాలు లీగల్ ఎయిడ్ క్లినిక్ డి అడిక్షన్ సెంటర్లను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఖమ్మం జిల్లా న్యాయ సేవ సంస్థ జడ్జి కే.వీ. చంద్రశేఖరరావు ప్రజలకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో హాస్పిటల్స్ సెక్రటరీ, డాక్టర్స్ పారా లీగల్ వాలంటీర్స్ కోయిన్ని శంకర్ రావు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను మర్యాదపూర్వకంగా కలసిన కాంగ్రెస్ నాయకులు



బోయినిపల్లి, అక్టోబర్ 06, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం అనంతపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ రోజు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ను మర్యాపూర్వకంగా కలిసి ఎంపీటీసీ అభ్యర్థి కోసం మాట్లాడడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించరాని అన్నారు, ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ వంగపల్లి సత్యనారాయణరెడ్డి, కాంగ్రెస్ మండల కార్యదర్శి అల్వాల ధర్మయ్య,కాంగ్రెస్ మండల్ సోషల్ మీడియా వెంకటేష్, లక్ష్మారెడ్డి, గంగాధర్, లక్ష్మణ్,జాగిరి వీరయ్య, జాగి రమేష్,గంగినేని కర్ణాకర్, నేరెళ్ల మునిందర్,పాల్గొన్నారు.

## చందుర్తి గడ్డ కాంగ్రెస్ పార్టీ అడ్డా అని మరోసారి నిరూపించాలి

-రాష్ట్ర ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్



సిరిసిల్ల ప్రతినిధి, అక్టోబర్ 06, తెలంగాణ పత్రిక

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేసి చందుర్తి గడ్డ కాంగ్రెస్ పార్టీ అడ్డ అని మరోమారు నిరూపించాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.సోమవారం చందుర్తి మండల కేంద్రంలో పెరిక కమ్యూనిటి హాల్ లో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించగా రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కార్యకర్తలకు స్థానిక ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, పలు సూచనలను దిశా నిర్దేశం చేశారు..

## సిజెఐపై దాడి మత విద్వేషాలను ప్రతిబింబిస్తోంది: పినరయి విజయన్



తెలంగాణ పత్రిక ప్రతినిధి:

భారత ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్.గవాయ్‌పై ఓ న్యాయవాది దాడికి యత్నించిన ఘటనను కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఖండించారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. సిజెఐపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఈ ఆందోళనకరమైన ఘటన సంఘ్ పరివార్ వ్యాప్తి చేస్తున్న మత విద్వేషాలను ప్రతిబింబిస్తోందని అన్నారు. ఈ ఘటనను వ్యక్తిగత చర్యగా తోసిపుచ్చడమంటే, పెరుగుతున్న అసహన వాతావరణాన్ని విస్మరించడమేనని అన్నారు. మతతత్వ మూఢత్వం సిజెఐని కూడా లక్ష్యంగా చేసుకోవడానికి ధైర్యం చేసిందంటే.. ఇది విభజన మరియు విషపూరిత రాజకీయాల తీవ్రమైన ప్రమాదాన్ని బహిర్గతం చేస్తోందని, వాటిని నిస్సందేహంగా ఎదుర్కోవాలని స్పష్టం చేశారు. దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టులో సోమవారం ఉదయం సిజెఐపై ఒక న్యాయవాది షూ విసిరేందుకు యత్నించిన సంగతి తెలిసిందే.

# రైస్ మిల్లర్లు నిబంధనలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలి

-జిల్లా కలెక్టర్ ఎం. హరిత
-ఖరీఫ్ సీజన్ నేపథ్యంలో రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశం

రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ పత్రిక అక్టోబర్ 06

రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా రైస్ మిల్లర్లు ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ ఎం. హరిత ఆదేశించారు. ఖరీఫ్ సీజన్ నేపథ్యంలో జిల్లాలో వరి ధాన్యం సేకరణ, బ్యాంక్ గ్యారెంటీ, సీఎంఆర్ సరఫరా తదితర అంశాలపై జిల్లాలోని రా, బాయిల్డ్ రైస్ మిల్లర్లతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని రైస్ మిల్లర్లు సీఎంఆర్ సరఫరా చేయాలని ఆదేశించారు. గత ఖరీఫ్ సీజన్లో జిల్లాలో 2.15 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు



చేశామని వెల్లడించారు. ఈ నెల మూడో వారంలో జిల్లాలో వరి కోతలు మొదలు కానున్నాయని తెలిపారు. ఈ సీజన్లో జిల్లాలో దాదాపు 2.70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి రానున్నదని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని రైస్ మిల్లర్లు బ్యాంక్ గ్యారెంటీ ఇవ్వాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మిల్లులకు ధాన్యం కేటాయిస్తామని స్పష్టం చేశారు.పలువురు రైస్ మిల్లర్ల అసోసియేషన్ నుంచి సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఎఫ్సీఐకి బియ్యం ఇచ్చేందుకు బెడ్స్ ఇప్పించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ కు విన్నవించగా, ప్రభుత్వ నిబంధవల ప్రకారం మిల్లర్లకు సహకరిస్తామని తెలిపారు.ఇట్టి సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా పౌర సరఫరాల అధికారి చంద్రప్రకాష్, డీఎం రజిత తదితరులు పాల్గొన్నారు.

## చుంచుపల్లి మండల జడ్పిటిసి,ఎంపిటిసి,సర్పంచ్ దరఖాస్తు స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్న

-ఐ ఎన్ టి యు సి, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్,ఎండి రజాక్

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ ఆరు (తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చుంచుపల్లి మండల కేంద్రంలోని, ప్రశాంతి నగర్ గ్రామపంచాయతీలో చుంచుపల్లి మండల నాయకులు బోదాసు కనకరాజు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ జడ్పీ చైర్పర్సన్ కంచర్ల చంద్రశేఖర రావు గారు, ఐ ఎన్ టి సి కొత్తగూడం ఏరియా వైస్ ప్రెసిడెంట్ వైస్ ప్రెసిడెంట్ రజాక్, పాల్గొని మండలంలోని



గ్రామపంచాయతీలో పోటీ చేసే అభ్యర్థుల నుండి దరఖాస్తులు తీసుకోవడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో చుంచుపల్లి మండల నాయకులు రాయల శాంతయ్య,కూన్సత్ కిషన్,పల్లెపు వెంకన్న,మొగిలి శెట్టి నాగేశ్వరావు, కృష్ణారావు మాజీ ఉపసర్పంచ్, తాటి వెంకటేశ్వర్లు,హలవత్ రుక్మిణి,కుంచెం వెంకటేష్, పల్లి ప్రణయ్,గాంధీ, గణేష్, బానోత్ బుచ్చ, సోప్పరి సుధాకర్,గన్నేర్ల రాకేష్,మడికంటి మణికంఠ మరియు ప్రశాంతి నగర్,3 ఇంక్లైన్, 4ఇంక్లైన్,పెనుబల్లి, గ్రామపంచాయతీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 18 ఫిర్యాదులు స్వీకరణ

-జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపీఎస్

సిరిసిల్ల ప్రతినిధి, అక్టోబర్ 06, తెలంగాణ పత్రిక

ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్. బి.గితే ఐపీఎస్ తెలిపారు.సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 18 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ



మాట్లాడుతూ.. ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

## జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల సజావుగా నిర్వహణకు నోడల్ అధికారుల నియామకం

-జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 06 అక్టోబర్( తెలంగాణ పత్రిక)

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్, హైదరాబాద్ ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరగబోయే జెడ్పీటీసీ మరియు ఎంపీటీసీ ఎన్నికలను నిష్పాక్షికంగా, పారదర్శకంగా, సజావుగా నిర్వహించేందుకు వివిధ విభాగాల నోడల్ అధికారులను నియమించామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటన లో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో ప్రతీ దశలో సమన్వయంతో పనిచేసి, విధి నిర్వహణలో ఏ లోపం చోటు చేసుకోకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా స్థాయిలో వివిధ కార్యకలాపాలకు క్రింది అధికారులు నోడల్ అధికారులుగా నియమితులయ్యారు: 1. మానవ వనరుల నిర్వహణకు (మ్యాన్ పవర్ మానేజ్మెంట్) – బి. నాగలక్ష్మి, జిల్లా విద్యా అధికారి. 2. బ్యాలెట్ బాక్స్‌ల నిర్వహణకు (భ్యా లట్ బాక్స్ మానేజ్మెంట్) – జె. నరేందర్, జిల్లా మార్కెటింగ్ అధికారి. 3. రవాణా నిర్వహణకు (ట్రాన్స్పోర్ట్ మానేజ్మెంట్) – వెంకట రమణ, జిల్లా రవాణా అధికారి. 4. శిక్షణ కార్యక్రమాల నిర్వహణకు (ట్రైనింగ్ మానేజ్మెంట్)– కె. శ్రీరామ్, జిల్లా ఉపాధి అధికారి మరియు సాయి కృష్ణ, సబ్జెక్ట్ అసిస్టెంట్, విద్యా శాఖ. 5. సామగ్రి నిర్వహణకు (మెటీరియల్ మానేజ్మెంట్) – జి. దినేశ్ కుమార్, సహాయ సంచాలకుడు




(మైన్స్ – జియాలజీ) మరియు వై.టి.టి.వి. రమణ రావు, అకౌంట్స్ ఆఫీసర్, జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం. 6. ఎంసీసీ (మోడల్ కోడ్ అఫ్ కండక్ట్) మరియు ఎన్నికల వ్యయ పర్యవేక్షణకు (ఎక్సపెన్డిచర్ అకౌంట్స్ మానిటరింగ్) – ఎం. విద్యా చందన, (ఎల్.బీ.) – జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి (డీఆర్‌డిఏ). వ్యయ గణాంకాల సేకరణకు – కె. సంజీవరావు, జిల్లా ప్రణాళిక అధికారి. అభ్యర్థుల ఖర్చు లెక్కల పర్యవేక్షణకు – జి. శ్రీనివాస్, జిల్లా ఆడిట్ అధికారి. ఫ్లయింగ్ స్క్వాడ్‌లు మరియు డేటా పర్యవేక్షణకు – మధుసూదన్ రెడ్డి, పరిశ్రమల జనరల్ మేనేజర్. మోడల్ కోడ్ ఉల్లంఘన కేసుల పరిశీలనకు – ఎం. శ్రీనివాస్ చౌదరి, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్, స్పెషల్ బ్రాంచ్. చట్టపరమైన కేసుల నమోదు మరియు చర్యలకు – శ్రీ చి. శ్రీనివాస్, ఇన్‌స్పెక్టర్, స్పెషల్ బ్రాంచ్. 7. ఎన్నికల వ్యయ పర్యవేక్షణ నోడల్ అధికారి (ఎక్సపెన్డిచర్ మానిటరింగ్) – ఎ. శ్రీనివాస్, జిల్లా సహకార అధికారి. 8. ఆబ్జర్వర్ల సమన్వయానికి (అబ్సర్వర్ కోఆర్డినేషన్) – ఎస్. త్రినాథ్ బాబు, జిల్లా మేనేజర్, సివిల్ సప్లైస్. 9. బ్యాలెట్ పేపర్ ముద్రణ మరియు పోస్టల్ బ్యాలెట్ పంపిణీకి (భ్యాలట్ పేపర్ – పోస్టల్ బాలట్ ప్రింటింగ్ – డిస్ట్రిబ్యూషన్) – వి. బాబు రావు, జిల్లా వ్యవసాయ అధికారి. 10. మీడియా కమ్యూనికేషన్ మరియు సమాచార ప్రసారానికి (మీడియా కమ్యూనికేషన్) – మొహమ్మద్ అజ్గర్ హుస్సేన్, జిల్లా పౌర సంబంధాల అధికారి. 11. హెల్ప్‌లైన్ మరియు ఫిర్యాదుల పరిష్కారానికి (హెల్ప్లైన్ – కంప్లైంట్ రెడ్రెస్సల్) – శ్రీరామ్ సుశీల్ కుమార్, జిల్లా ఇన్ఫర్మాటిక్స్ అధికారి. 12. రిపోర్టులు మరియు నివేదికల సమర్పణకు (రిపోర్ట్స్ – రిటర్న్స్) – బి. నాగలక్ష్మి, సీఈఓ, జిల్లా పరిషత్‌బీ కె. చంద్రశేఖర్, ఉప సీఈఓ, జిల్లా పరిషత్. 13. వెబ్‌కాస్టింగ్ పర్యవేక్షణకు (వెబ్ క్యాస్టింగ్) – జె. సైదేశ్వర రావు , ఈ–డీఎం, భద్రాద్రి కొత్తగూడెం.హెచ్. వెంకటేశ్వరరావు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యా అధికారి. నోడల్ అధికారులు అందరు ఎన్నికల నిర్వహణలో క్రమశిక్షణతో, సమయపాలనతో పనిచేసి, రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ప్రజాస్వామ్య ప్రక్రియను శాంతియుతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు తమ బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించాలని కలెక్టర్ ఆదేశించారు.

## పక్కాగా అసైన్డ్, భూదాన్, ప్రభుత్వ భూముల సర్వే

-కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

ఉమ్మడి నిజామాబాద్ బ్యూరో, అక్టోబర్ 06, (తెలంగాణ పత్రిక)

జిల్లాలోని ఆయా మండలాలో గల అసైన్డ్ భూములు, భూదాన్, ప్రభుత్వ భూముల సర్వేను పక్కాగా జరిపించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. సోమవారం ఆయన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి సబ్ కలెక్టర్లు, ఆర్డీఓ, అన్ని మండలాల తహసిల్దార్లతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా రెవెన్యూ అంశాలపై సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ రికార్డుల ఆధారంగా అసైన్డ్, భూదాన్ భూములను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, సర్వేయర్లచే పక్కాగా సర్వే జరిపించి, విస్తీర్ణం, హద్దులు, సర్వే నెంబర్ తదితర సమగ్ర వివరాలను సేకరించాలని, జియో ట్యాగింగ్ చేయాలని సూచించారు. భూభారతి దరఖాస్తుల సత్వర పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. గ్రామాల వారీగా నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో సేకరించిన దరఖాస్తుల కంటే ముందు ఆన్లైన్ లో వచ్చిన పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటికే ఆర్జీలను ఆయా మాడ్యుల్స్ లో విభజించిన నేపథ్యంలో, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరపాలని అన్నారు. సాదా బైనామా దరఖాస్తులను జాగ్రత్తగా పరిశీలిస్తూ, రెవెన్యూ రికార్డులతో సరిపోల్చుకుని పక్కాగా ఫీల్డ్ వెరిఫికేషన్ చేయించాలని ఆదేశించారు. ఫీల్డ్ వెరిఫికేషన్ కోసం గ్రామ పాలన అధికారుల సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని కలెక్టర్



సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, ఆర్డీఓ రాజేంద్రకుమార్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏ.డీ అశోక్, అన్ని మండలాల తహసిల్దార్లు, సర్వేయర్లు, గ్రామ పాలన అధికారులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు బిఆర్ఎస్ పార్టీని గెలిపించడానికి సిద్ధం కావాలి - ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

**- కాంగ్రెస్ హామీలు నెరవేర్చని బాకీ కార్డును గ్రామాల్లోనూ ప్రచారం చేయాలి**

కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి ( అక్టోబర్ 6 )

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హుజురాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని టిఆర్ఎస్ పార్టీని అధిక మెజార్టీతో సర్పంచ్, ఎంపీటీసీ, ఎంపీపీ, జడ్పిటిసి, పదవులను కైవసం చేసుకోవాలని అన్నారు. గడిచిన రెండు సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో విఫలమైందని విమర్శించారు. స్థానిక ఎన్నికల కోసం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తమ తమ గ్రామాల్లో ప్రజలకు సేవ చేసే అభ్యర్థిని ఖరారు చేసి అతని గెలుపు కోసం కార్యకర్తలు శ్రమించాలని కోరారు. బిఆర్ఎస్ పార్టీలో ఇద్దరు ముగ్గురు ఒకే పదవికి నిలపడకూడదని అలా






చేసినట్లయితే వారిని పార్టీ నుండి సస్పెండ్ చేయడం జరుగుతుందని అన్నారు . ఎన్నికల గ్యారెంటీ కార్డు ఇవ్వవలసిన కాంగ్రెస్ బాకీ కార్డును టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు పంచి రేపు జరగబోయే ఎన్నికల్లో గ్రామాల్లో ఇంటింటికి ఈ కార్డును ప్రచారం చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మహిళలకు నెలకి 2500 రూపాయలు చొప్పున 55000 బాకీ పడ్డారని బీడీ కార్మిక కార్మికులకు పెన్షన్ నెలకి 4000 చొప్పున 22 నెలలకి ఈ 88000 రూపాయలు చొప్పున దివ్యాంగులకు పెన్షన్ నెలకు 6000 చొప్పున 22 నెలలకి 1,22000 ఇలా చెప్పుకుంటూ పోతే తెలంగాణ ప్రజలను మోసం చేసి ఎన్నికల్లో గెలిచారని ఎద్దేవ చేశారు. తెలంగాణలో రైతులకు యూరియా కష్టాలను తెచ్చింది బిజెపి మరియు కాంగ్రెస్ పార్టీ లేనని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏ ఒక్క రోజు కూడా రైతులను ఇబ్బంది పెట్టలేదని తెలిపారు. ఈ రెండు సంవత్సరాల కాలంలోనే ప్రజలు కాంగ్రెస్ పార్టీ పాలన మాకు వద్దు టిఆర్ఎస్ పార్టీ కెసిఆర్ పాలనే మళ్ళీ కావాలని అంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తక్కలపల్లి సత్యనారాయణ రావు,పేరాల సంపత్ రావు మండలంలోని వివిధ గ్రామాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంకండి

**-పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

కొడకండ్ల అక్టోబర్ 6 (తెలంగాణ పత్రిక):

స్థానిక ఎన్నికలకు సిద్ధంకావాలని మండల కాంగ్రెస్ శ్రేణులకు పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పిలుపునిచ్చారు. మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొడకండ్ల మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలు, ఎంపీటీసీ , జెడ్పీటీసీ, సర్పంచ్ స్థానాలను గెలుచుకునేందుకు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ప్రజల మద్దతుతో పాలకుర్తి నియోజకవర్గం నుంచి అధికస్థానాలలో విజయాన్ని సాధించి రాష్ట్ర ముఖ్యమంత్రికి ఒక బహుమతిగా అందించినప్పుడే




మన నియోజకవర్గానికి మరిన్ని నిధులు మంజూరు చేయించుకోవచ్చని ఆమె వివరించారు.పార్టీ శ్రేణులు పూర్తి సన్నద్ధతతో ఉండాలని ఎంపిటిసి స్థానాల కోఆర్డినేటర్లకు సూచించారు. బూత్ స్థాయిలో సమన్వయాన్ని పెంపొందించి, ప్రజలతో నేరుగా చర్చలు జరిపి అభివృద్ధి, పారదర్శకత, ప్రజాస్వామ్యంపై కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నిబద్ధతను వివరిస్తూ ముందుకు సాగాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తమ అభిప్రాయాలను తెలియజేస్తూ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సురేష్ , నాయకులు ధర్మారపు బిక్షపతి, ధరావత్ రాజేష్ నాయక్, మస్రం రవీందర్, పసునూరి మధుసూదన్,అందే యాకయ్య, ఏఎంసీ డైరెక్టర్లు దేశ గాని నాగరాజు, బత్తుల వెంకన్న, నారెడ్డి వెంకట్ రెడ్డి,నామల ఈదయ్య, మసురం మనోహర్ వివిధ గ్రామాల అధ్యక్షులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు తీర్పుతో సంతోషంగా ఉంది: భట్టి విక్రమార్క

తెలంగాణ పత్రిక ప్రతినిధి:

తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో పెద్ద ఊరట లభించింది. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జారీ చేసిన జీవోను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఈ అంశంపై ఇప్పటికే తెలంగాణ హైకోర్టులో విచారణ జరుగుతున్నందున, అక్కడే తేల్చుకోవాలని పిటిషనర్‌కు స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు తీర్పు అనంతరం ఢిల్లీలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి



విక్రమార్క మీడియాతో మాట్లాడారు. ఈ తీర్పుపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే నిర్ణయానికి రాష్ట్ర శాసనసభ ఆమోదం ఉందని ఆయన గుర్తుచేశారు. కొందరు కావాలనే బీసీ రిజర్వేషన్ల అమలును అడ్డుకోవడానికి కోర్టులను ఆశ్రయిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేయడం హర్షణీయమని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను అమలు చేసి తీరుతామని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

# సుప్రీం కోర్టు తీర్పు శుభ పరిణామం: మహేష్ కుమార్ గౌడ్

తెలంగాణ పత్రిక ప్రతినిధి:

42 శాతం బీసీ రిజర్వేషన్లు ఆపాలని సుప్రీంకోర్టులో వేసిన కేసును కోర్టు కొట్టి వేయడాన్ని స్వాగతిస్తున్నామని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, అందుకు తమ ప్రభుత్వం ఏ ఎలాంటి పోరాటానికైనా సిద్ధంగా ఉందని ఆయన దీమా వ్యక్తం చేశారు. ఇప్పటికే ప్రభుత్వం 3 చట్టాలు,




ఒక ఆర్డినెన్స్ తో ఒక జీవో జారీ చేసి బీసీ రిజర్వేషన్లు అమలు చేసేందుకు కృషి చేసిందని ఆయన గుర్తు చేశారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ లు బిసి రిజర్వేషన్లు అమలు కోసం నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. 8న హైకోర్టులో కూడా ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వస్తుందని ఆశిస్తున్నామని,బీసీలకు రాజకీయంగా 42 శాతం రిజర్వేషన్లు అమలు కోసం అన్ని వర్గాలు ప్రభుత్వానికి సహకరించాలని ఆయన కోరారు.

# మెట్రో స్టేషన్లకు పోటెత్తిన జనాలు

తెలంగాణ పత్రిక ప్రతినిధి:

దసరా పండుగ సెలవులు ముగియడంతో ప్రజలు భాగ్యనగరానికి తిరుగు ప్రయాణమైయ్యారు. దీంతో ఎల్బీనగర్ పరిసర ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ఎంతకూ వాహనాలు కదలక పోవడంతో జనం మెట్రో రైలును ఆశ్రయించారు. దీంతో ఎల్బీనగర్ మెట్రో స్టేషన్ వద్ద ప్రయాణికులు కిక్కిరిసిపోయారు. ఈ నేపథ్యంలో మెట్రో సిబ్బంది ప్రయాణికులను క్యూ పద్ధతిలో పంపిస్తున్నారు. జిల్లాల నుంచి వచ్చినవారితోపాటు ఆఫీసులు, వివిధ పనుల




నిమిత్తం వెళ్లేవారు పెద్ద సంఖ్యలో ఉండటంతో కిలోమీటర్ మేర క్యూలైన్‌లో నిల్చున్నారు. దీంతో ప్రయాణికులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. క్యూలైన్ నుంచి ఫ్లాట్‌ఫారం వద్దకు చేరేందుకు సుమారు రెండు గంటల సమయం పడుతున్నది. మరోవైపు చౌటుప్పల్ హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. నల్లగొండ జిల్లా చిట్యాల నుంచి పెద్దకాపర్తి వరకు వాహనాలు నిలిచిపోయాయి. దసరా చెలవులు ముగియడంతో జనం హైదరాబాద్ బాట పట్టారు. దీంతో వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. పంతంగి టోల్‌ప్లాజా వద్ద వాహనాల రద్దీ నెకలొకన్నది. ట్రాఫిక్ సమస్య నెలకొనకుండా పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు.



# మరణ "సిరప్"

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తాతకు దగ్గులు నేర్పాననుకునే 'విశ్వగురు' పాలనలో భారత ప్రతిష్టన ం 'దగ్గు మందులు' దిగజారుస్తున్నాయి. వినడానికి విడ్డూరంగా ఉన్నా ఇది వాస్తవం. తాజాగా దగ్గు సిరప్ కాటుకు మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో పద్నాలుగుమంది చిన్నారులు కడతేరిపోవడం దేశవ్యాప్తంగా కలవరం సృష్టిస్తోంది. అంతకుముందు జమ్మూలో పన్నెండు మంది పిల్లలను పొట్టనపెట్టుకున్న దగ్గు టానిక్ దేశీయంగా నాసి, నకిలీ మందుల ఉత్పాతాన్ని కండ్లకు కట్టింది. వాస్తవానికి వ్యాధులను నయంచేసి రోగులకు త్వరగా సాంత్వన కల్పించాల్సిన మందుల్లో కల్తీలపై కథనాలెన్నో వస్తునే ఉన్నాయి. కానీ, సత్తాచూపలేని ఔషధ నియంత్రణ విభాగాల పుణ్యమా అని విచ్చలవిడిగా సాగుతున్న ఈ దందాలు ప్రజారోగ్యాన్ని బలి తీసుకుంటూనే ఉన్నాయి. ఆరోగ్య రంగంలో భారత్ గ్లోబల్ లీడర్‌గా అవతరించిందంటూ ఒక వైపు కేంద్ర ప్రభుత్వ పెద్దలు బాకా బజాయిస్తుంటే మరోవైపు "భారత్ ఫార్మా కంపెనీలో తయారైన దగ్గు మందులతో ప్రాణాలు పోతున్నాయి.. జాగ్రత్త" అంటూ గాంబియా, ఉజ్బెకిస్థాన్‌లలో 66 మంది చిన్నారులు మృత్యువాత పడ్డప్పుడే డబ్ల్యూహెచ్ఓ హెచ్చరికలు జారీచేసింది. అయినా మనం పాఠాలు నేర్చింది లేదు. ఎడతెరిపి లేని దగ్గు ప్రాణాలు తీస్తుందేమో అని తాగించిన మందే విషమై తన పిల్లల ప్రాణాలు తీస్తుంట్టే ఆ తల్లిదండ్రులు చేష్టలుడిగి చూస్తూ ఉండటం ఎంత నరకయాతన! ఈ ఘటన పిల్లలకు దగ్గుమందు వాడాలంటేనే తల్లిదండ్రుల్లో వణుకు పుట్టిస్తుంది. మధ్యప్రదేశ్ ఛింద్వారా జిల్లాలో పదకొండుమంది చిన్నారులు 'కోల్డ్రిఫ్' అనే దగ్గు టానిక్ తీసుకున్న కారణంగా చనిపోయారు. ఇటు రాజస్థాన్‌లోనూ మూడు మరణాలు సంభవించాయి. తీవ్రజ్వరం, పొట్ట ఉబ్బిపోయి.. మూత్రపిండాలు(కిడ్నీ) ఫెయిలై మరణించారు. ఈ తరహా లక్షణాలతో మరో ఎనిమిది మంది చిన్నారులు నాగ్‌పూర్, భోపాల్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. చిన్న చిన్న ఫార్మా కంపెనీలుఎన్నో మందులు తయారు చేసి అమ్ముతున్నాయి. పెద్ద కంపెనీలతో పోటీపడలేక అడ్డదారులు తొక్కుతున్నాయి. మందులపై ఎక్కువ ఎమ్మార్పీ ముద్రించి అతి తక్కువ ధరకే మందుల షాపులకు హెూల్‌సేల్‌గా సరఫరా చేస్తున్నాయి. వైద్యులకు అడ్డగోలు కమీషన్లు ఆశచూపి.. పేషెంట్లకు తమ మందులే రాసేలా ప్రలోభపెడుతున్నాయి. ఇటు వైద్యులకు, అటు మందుల షాపులకు బోలెడు లాభం.. ఇంతదాకా బాగానే ఉంది. కానీ అతి తక్కువ ధరకు మందులు, ఆపై కమీషన్లు ఇస్తూ, తాను కూడా లాభం పొం దాలంటే..ఆ ఫార్మా కంపెనీ మందుల తయారీలో నాణ్యతను ఆశించడం అత్యాశే అవుతుంది. ఆయా రాష్ట్రాల్లో జరిగిన ఘటనలే అందుకు రుజువు. మధ్యప్రదేశ్‌లో చిన్నారుల ఉసురుతీసిన సిరప్‌లో విషపూరిత రసాయనం పరిమితికి మించి ఉంది. రాజస్థాన్‌లో పసికందులకు వాడకూడని దగ్గు మందును ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో అందించినట్టు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. దానికితోడు లోగడ నిర్వహించిన నాణ్యతా పరీక్షల్లో సంబంధిత ఔషధ నమూనాలు విఫలమయ్యాయి. సర్కారీ యంత్రాంగం తన విధి నిర్వహణలో ఏమాత్రం అప్రమత్తంగా ఉన్నా ఇప్పుడు ఈ అనర్థం జరిగిఉండేది కాదు. ఇప్పటికైనా కేంద్రం సరైన రీతిలో స్పందించకుంటే మన దేశంలో కోట్లమంది చిన్నారుల ప్రాణాలకు ఎవరు బాధ్యత వహిస్తారు మన దేశంలో లభించే ఔషధాల్లో 25 శాతం నకిలీవేనని అనేక ఘటనలు రుజువుచేస్తునే ఉన్నాయి. విస్తృత స్థాయిలో ఔషధ నాణ్యతా పరీక్షలకు తగినంత మౌలిక వసతులు ఇక్కడ లేవు. తనిఖీ చేయాల్సిన డ్రగ్ ఇన్‌స్పెక్టర్లూ లేరు. దాంతో శాంపిళ్ల సేకరణ అరకొరగానే ఉంటోంది. మరోవైపు ఔషధశాలల నిర్వాహకు లతో అధికారగణాల అవినీతి అనుబంధాలు బహిరంగ రహస్యాలే! ఇవన్నీ నేరగాళ్లకు అయాచిత వరాలుగా మారుతున్నాయి. నిత్యం అంతుచిక్కని వ్యాధులు, కొత్తకొత్త రోగాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. వాటికి పోటీగా నకిలీ పార్మా కంపెనీలు వెలుస్తున్నాయి. ఈ సమయంలో కల్తీ మందుల కట్టడిలో ఉదాసీనంగా వ్యవహరిస్తే దేశ పురోగతే ప్రమాదంలో పడుతుంది. ఈ విషయాన్ని గుర్తించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తూ నకి'లీల'లకు అడ్డు కట్టవేయాలి. ఫార్మా సామ్రాజ్యాన్ని ప్రభుత్వాలు కదిలించలేనంత బలంగా తయారైంది. ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రయివేటు ప్రోత్సహించిన ఫలితం ఇప్పుడందరూ అనుభవించాల్సి వస్తోంది. బ్రిక్స్ దేశాల్లో ప్రజారోగ్యానికి అతి తక్కువ ఖర్చు పెడుతున్నది మన దేశమేన న్నది జగమెరిగిన సత్యం. ప్రజారోగ్య సంరక్షణ విషయంలో భారత్‌కు లభించిన 147వ స్థానం "భారత్ గ్లోబల్ లీడర్‌గా అవతరించడం" అన్న విశ్వగురు వ్యాఖ్యలు ఒట్టి మాటలేనని తేటతెల్లం చేస్తుంది.